ఈ పేపర్ కోసం
www.visionandhra.in
చూడండి




# విజన్ ఆంధ్ర
తెలుగు దినపత్రిక
VISION ANDHRA TELUGU DAILY







గురువారం 12 మార్చి 2026 | సంపుటి: 27 సంచిక: 306
Thursday 12 march 2026 | Vol.No 27 Issue No .306
హైదరాబాద్ | Hyderabad
పేజీలు: 12+12
వెల: రూ.1.00
PUBLISHED FROM: HYDERABAD,NALGONDA, VIJAYAWADA
www.visionandhra.in


## తెలంగాణ గవర్నర్‌గా శివప్రతాప్ శుక్లా

- రాజ్‌భవన్‌లో తెలుగులో ప్రమాణం
- సిఎం రేవంత్ తదితరుల హాజరు



హైదరాబాద్,మార్చి11 : తెలంగాణ నూతన గవర్నర్‌గా శివప్రతాప్ శుక్లా ప్రమాణ స్వీకారం చేశారు.. తెలుగులో ప్రమాణం మిగతా2లో..

## పశ్చిమాసియా యుద్ధంపై రాజకీయాలా

- కాంగ్రెస్, కమ్యూనిస్టుల తీరుపై మండిపడ్డ ప్రధాని
- గల్ఫ్‌లో చిక్కున్న వారిని ఇండియాకు తీసుకుని వస్తున్నాం
- అక్కడి ప్రభుత్వాలు భారత్‌కు అండగా నిలిచాయి
- రాహుల్‌కు అభివృద్ధి గురించి తెలియదు
- విమర్శించడమే రాహుల్‌కు తెలిసిన పని
- కేరళం పర్యటనలో మోడీ గాటు విమర్శలు



తిరువనంతపురం,మార్చి11 : ప్రతిపక్ష కాంగ్రెస్ పార్టీతోపాటు ఆ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీపై ప్రధాని నరేంద్ర మోదీ విమర్శలు సంధించారు. లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ బాధ్యతా రహితంగా మాట్లాడుతున్నారని ప్రధాని మోదీ మండిపడ్డారు. దేశ యువతపై ఆయనకు అవగాహన లేదంటూ రాహుల్ తీరును ఎండగట్టారు. కాంగ్రెస్ యువరాజుకి ఏమీ తెలీదంటూ ఆయనపై పరోక్ష విమర్శలు చేశారు. దేశ అభివృద్ధిని కాంగ్రెస్ యువరాజు చూడలేక పోతున్నారంటూ రాహుల్ తీరుపై మండిపడ్డారు. బుధవారం కేరళంలోని ఎర్నాకులంలో ప్రధాని మోదీ పర్యటించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ప్రధాని మోదీ మాట్లాడుతూ.. యుద్ధం పేరుతో తనను కాంగ్రెస్ పార్టీ దూషిస్తోందని తెలిపారు. ఇరాన్, ఇజ్రాయెల్ యుద్ధంపై కాంగ్రెస్, వామపక్షాలు తప్పుడు ప్రచారం చేస్తున్నాయని పేర్కొన్నారు. గల్ఫ్‌లో భారతీయులు చిక్కుకోవాలని కాంగ్రెస్ పార్టీ కోరుకుంటుందన్నారు. ఆయా దేశాల్లోని భారతీయులను కాపాడేందుకు కేంద్రం అన్ని ఏర్పాట్లు చేస్తుందని ప్రధాని మోదీ స్పష్టం చేశారు. ఇక ఈ పర్యటనలో పలు ప్రాజెక్టులకు ప్రధాని మోదీ శంకుస్థాపనలు చేశారు. అలాగే వివిధ పథకాలను ఆయన ప్రారంభించారు. ప్రస్తుత సంక్షోభ సమయంలో విదేశాల్లో చిక్కుకున్న భారతీయుల్ని ఇండియాకు తీసుకొస్తామని, ఏ ఒక్కరినీ వదిలిపెట్టేది లేదని ప్రధాని మోదీ అన్నారు. ఒకవైపు మిగతా2లో..




## వెలుగుమట్లలో మోడల్ కాలనీ నిర్మిస్తాం

- డిసెంబర్ 9లో కాలనీ నిర్మాణం పూర్తి
- సీఎం రేవంత్ రెడ్డి చేతుల మీదుగా ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశం
- రాష్ట్రంలో ప్రతి పేదవానికి ఇల్లు మా ప్రభుత్వ లక్ష్యం
- నాలుగున్నర లక్షల ఇళ్ల నిర్మాణానికి 22,500 కోట్లు
- వెలుగుమట్ బాధితులకు ఇళ్ల పట్టాలు పంపిణీ చేసిన భట్టి



ఖమ్మం,మార్చి11 : కాంగ్రెస్ సర్కారు పేదల గురించి ఆలోచించే ప్రభుత్వమని తెలంగాణ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. ఈ రాష్ట్రంలో ఏ ఒక్క పేద కూడా గూడు ఉండకూడదని నిర్ణయించి ఇందిరమ్మ ఇల్ల పథకం అమలు చేస్తున్నామని అన్నారు. ఖమ్మం జిల్లా వెలుగుమట్ల భూదాన్ భూమిలో అర్హులకు ఇళ్ల స్థలాలు, ఇందిరమ్మ ఇళ్ల పట్టాలను భట్టి బుధవారం పంపిణీ చేశారు. మంత్రులు పొంగులేటి, తుమ్మలత కలసి ఆయన స్థల పట్టాలు అందచేశారు. ఈ సందర్భంగా భట్టి మాట్లాడుతూ.. పేదలందరికీ ఇల్లు ఉండాలనేది తమ ఆశయం అన్నారు. తొలి ఏడాదే 4.50 లక్షల ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం చేపట్టినట్లు గుర్తుచేశారు. ఇళ్లు మంజూరు చేయడంతో పాటు.. నిర్మాణాన్ని పర్యవేక్షిస్తూ ఎప్పటికప్పుడు బిల్లులు మంజూరు చేస్తున్నట్లు వివరించారు. పేదల నిస్సహాయతను అడ్డుగా పెట్టుకుని కొందరు రాజకీయాలు చేశారు. అమాయకులను మోసం చేసి రూ.లక్షల్లో వసూలు చేశారు. పదేళ్లు అధికారంలో ఉన్న పార్టీ వెలుగుమట్ల పేదలకు నీరు, విద్యుత్ సౌకర్యం ఎందుకు కల్పించలేదని భట్టి ప్రశ్నించారు. ఇక్కడి పేదలను కొందరు మోసం చేస్తున్నారని కోర్టు చెప్పింది. మేం మానవీయ కోణంలో వెలుగుమట్ల పేదలకు మిగతా2లో..

## ఆ ఇద్దరూ బిఆర్ఎస్ ఎమ్మెల్యేలే

- కడియం, దానంలకు క్లీన్‌చిట్,
- వారు పార్టీ మారినట్లు ఆధారాల్లేవు
- తుది తీర్పు వెలువరించిన స్పీకర్ ప్రసాదరావు,
- తీర్పును స్వాగతించిన దానం, కడియం ,
- నేడు సుప్రీంలో కేసు తుది విచారణ



హైదరాబాద్,మార్చి11 : పార్టీ మారాన్ని పదిమంది ఎమ్మెల్యేల ఫిరాయింపుల కేసును స్పీకర్ మొత్తంగా కొట్టివేశారు. తాజాగా ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్, స్టేషన్ ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరిలపై దాఖలైన అనర్హత పిటిషన్లపై తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ సంచలన తీర్పు ఇచ్చారు. ఈ ఇద్దరు ఎమ్మెల్యేలపై వేసిన అనర్హత పిటిషన్లను స్పీకర్ డిస్మిస్ మిగతా2లో..

## తాను పార్టీ మారలేదు.. కాంగ్రెస్‌లో చేరలేదు

- బిఆర్ఎస్ ఏనాడూ అలా నోటీసులు ఇవ్వలేదు
- కెసిఆర్ అంటే ఇప్పటికీ గౌరవం ఉంది
- తనపై ఫిర్యాదు చేసే అధికారం కౌశిక్ రెడ్డికి ఎక్కడిది
- స్పీకర్ తీర్పును స్వాగతించిన దానం నాగేందర్



హైదరాబాద్,మార్చి11 : తాను బిఆర్ఎస్ ప ఆర్టీ మారలేదని, అలాగే తాను పార్టీ మారానని ఏనాడు పార్టీ నుంచి నోటీసులు రాలేదని ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ స్పష్టం చేశారు. స్పీకర్ అనర్హత విషయంలో సరైన నిర్ణయం తీసుకున్నారని దానం నాగేందర్ హర్షం వ్యక్తం చేశారు. ఎంపీగా పోటీ చేయడం తన వ్యక్తిగత విషయమని మిగతా2లో..

## ప్రజాస్వామ్యంపై బహిరంగ దాడి

- కడియం, దానంలకు క్లీన్‌చిట్‌పై కెటిఆర్



హైదరాబాద్,మార్చి11 : పార్టీ ఫిరాయింపుల వ్యవహారంలో ఎమ్మెల్యేలు దానం నాగేందర్, కడియం శ్రీహరికి శాసనసభాపతి ప్రసాద్ కుమార్ క్లీన్ చిట్ ఇవ్వడం ప్రజాస్వామ్యంపై బహిరంగ దాడి అని బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ మండిపడ్డారు. పార్టీ ఫిరాయింపులను ప్రోత్సహిస్తూ స్పీకర్ తీసుకున్న ఈ నిర్ణయం ప్రజాస్వామ్య చరిత్రలో చీకటి రోజుగా అభివర్ణించారు. ఇది కేవలం ఒక తీర్పు కాదు.. అధికారంలో ఉన్నవారికి అనుకూలంగా రాజ్యాంగ వ్యవస్థలను ఉపయోగించే ఉదాహరణ అని పేర్కొన్నారు. ఇలాంటి నిర్ణయాలు ప్రజల విశ్వాసాన్ని దెబ్బతీస్తాయన్నారు. తెలంగాణ ప్రజలు మిగతా2లో..

## నైతిక విలువలు నా ఒక్కడికేనా

- కెసిఆర్ కూడా నైతికత పాటించారా.
- ఫిరాయింపు ఎమ్మెల్యేలకు మంత్రి పదవులు ఎలా ఇచ్చారు
- స్పీకర్ తీర్పును స్వాగతించిన కడియం శ్రీహరి



హైదరాబాద్,మార్చి11: అనర్హత పిటిషన్‌పై తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ ఇచ్చిన తీర్పును ఎమ్మెల్యే కడియం శ్రీహరి స్వాగతించారు. ప్రస్తుతం తాను బీఆర్ఎస్‌లోనే ఉన్నానని, నియోజకవర్గం అభివృద్ధి కోసం కాంగ్రెస్‌తో కలిసి పనిచేస్తున్నానని స్పష్టం చేశారు. కేసీఆర్‌తో తనకు సిద్ధాంతపరంగా విభేదాలు ఉన్నాయని చెప్పారు. మిగతా2లో..

## స్పీకర్ తీర్పు ప్రజాస్వామ్యానికి గొడ్డలిపెట్టు

- ఎమ్మెల్యేలకు క్లీన్‌చిట్‌పై బండి సంజయ్



హైదరాబాద్,మార్చి11 : కడియం శ్రీహరి, దానం నాగేందర్ లపై అనర్హత పిటిషన్‌ను స్పీకర్ గడ్డం ప్రసాద్ డిస్మిస్ చేయడం దారుణమని కేంద్రమంత్రి, బీజేపీ నేత బండి సంజయ్ అన్నారు. కాంగ్రెస్ పాలనలో శాసన వ్యవస్థే ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తోందని విమర్శించారు. కన్నతల్లే బిడ్డను చంపడం ఎంత పాపమో.. శాసన వ్యవస్థే ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేయడం అంత కంటే పాపమని బండి సంజయ్ వ్యాఖ్యానించారు. శాసన వ్యవస్థే ఫిరాయింపులను ప్రోత్సహించేలా స్పీకర్ తీర్పు ఇచ్చారని మండిపడ్డారు. బీఆర్ఎస్ నుంచి ఎమ్మెల్యేగా గెలిచి, కాంగ్రెస్ టికెట్‌పై ఎంపీగా పోటీ చేసినప్పటికీ అనర్హత వేటు వర్తించకపోవడం సిగ్గుచేటు అని విమర్శించారు. కాంగ్రెస్ కండువా కప్పుకుని ప్రచారం చేసినా మిగతా2లో..

## సంక్షేమం, అభివృద్ధిని ప్రజల్లోకి తీసుకెళ్లండి

- క్షేత్రస్థాయిలో పర్యటిస్తేనే సమస్యల ఆకళింపు
- 2047 స్వర్ణాంధ్ర విజన్‌లో భాగంగా 10 సూత్రాల అమలు
- ఉగాదికి 2.50 లక్షల లబ్దిదారులకు సామూహిక గృహప్రవేశాలు
- రానున్న కాలంలో విద్యుత్ ఛార్జీలు మరింత తగ్గించేలా చర్యలు
- సౌర వినియోగంపై ప్రజల్లో అవగాహన పెంచాలి
- కలెక్టర్లకు సిఎం చంద్రబాబు దిశానిర్దేశం



అమరావతి,మార్చి11 : సంక్షేమం, అభివృద్ధిపై ప్రజల్లో విస్తృత ప్రచారం కల్పించాలని సీఎం చంద్రబాబు సూచించారు. ప్రభుత్వ పథకాల పట్ల ప్రజల్లో అవగాహన పెంచాలన్నారు. తరచూ క్షేత్రస్థాయిలో పర్యటించి సమస్యలు తెలుసుకోవాలన్నారు. సచివాలయంలో సీఎం చంద్రబాబు అధ్యక్షతన కలెక్టర్ల సదస్సు ప్రారంభమైంది. కలెక్టర్లకు వివిధ అంశాలపై లక్ష్యాలను సీఎం నిర్దేశించారు. అధికారులు– ప్రజాప్రతినిధుల కార్యక్రమాలపై సీఎం కార్యాచరణ ప్రకటించారు. గడిచిన 20 నెలల్లో కీలకమైన పాలనా మార్పులు తీసుకొచ్చాం. ప్రభుత్వం తీసుకొచ్చే విధానాలు దీర్ఘకాలంలో ప్రభావం చూపిస్తాయి. 2047 స్వర్ణాంధ్ర విజన్‌లో భాగంగా 10 సూత్రాల అమలు తీసుకొచ్చాం. నిర్దేశిత లక్ష్యాలను క్షేత్రస్థాయిలో ప్రభావవంతంగా అమలు చేయాలి. సూపర్ సిక్స్ సహా వివిధ సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు చేరువ చేయాలి. ఎక్కడా చిన్న పొరపాట్లు జరగకుండా పారదర్శకంగా మిగతా2లో..

## ఆంధ్రాను అప్పులకుప్ప చేసారు

- ఆదాయం తగ్గింది...అప్పులు పెరిగాయి
- పెట్టుబడుల పేరుతో మభ్య పెడుతున్నారు
- అప్పులు రూ.81,071 కోట్లని తేల్చిచెప్పిన కాగ్
- మీడియా సమావేశంలో బాబు పాలనపై జగన్ విమర్శలు



అమరావతి,మార్చి11 :చంద్రబాబు హయాంలో రాష్ట్రానికి రాబడులు తగ్గాయని వైసిపి అధినేత, మాజీ సిఎం వైఎస్.జగన్ అన్నారు. బుధవారం తాడేపల్లిలోని మిగతా2లో..



## ఎల్‌బీ స్టేడియంలో 15న రంజాన్ ఇఫ్తార్ విందు

- దావత్-ఎ-ఇఫ్తార్ ఏర్పాట్లపై సమన్వయ సమావేశం
- రాష్ట్ర మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి మహమ్మద్ అజారుద్దీన్

హైదరాబాద్,మార్చి11 : రంజాన్ ఇఫ్తార్ ఏర్పాట్లను వేగవంతంగా చేపట్టి నిర్దేశించిన సమయానికి అందించాలని రాష్ట్ర మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి మహమ్మద్ అజారుద్దీన్ అధికారులను ఆదేశించారు రంజాన్ పండుగను మిగతా2లో..

## తెలంగాణ గవర్నర్‌గా శివప్రతాప్ శుక్లా



చేయడం ఆసక్తిగా మారింది. లోక్‌భవన్‌లో హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి ప్రమాణస్వీకారం చేయించారు. ఈ కార్యక్రమానికి స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, మండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి, మంత్రులు హాజరయ్యారు. ముందుగా పూర్తి వందేమాతరం గేయంతో కార్యక్రమం ప్రారంభమైంది. అనంతరం మంత్రులతో కలసి గవర్నర్ గ్రూప్ ఫోటో దిగారు. ఇక శివ్ ప్రతాప్ శుక్లా విషయానికి వస్తే.. ఆయన 73 ఏళ్ల సుదీర్ఘ రాజకీయ నేపథ్యం కలిగిన నేత. ఉత్తరప్రదేశ్‌కు చెందిన ఆయన, ఏబీవీపీ ద్వారా రాజకీయాల్లోకి ఎంట్రీ ఇచ్చారు. ఎమర్జెన్సీ సమయంలో జైలుకు సైతం వెళ్లారు. యూపీలో నాలుగుసార్లు ఎమ్మెల్యేగా, కేబినెట్ మంత్రిగా, కేంద్ర ఆర్థిక శాఖ సహాయ మంత్రిగా పనిచేశారు. 2023-2026 మధ్య హిమాచల్ ప్రదేశ్ గవర్నర్‌గా బాధ్యతలు నిర్వర్తించారు. తాజాగా తెలంగాణకు విచ్చేశారు.

## నైతిక విలువలు నా ఒక్కడికేనా

బీఆర్‌ఎస్ సుప్రీం కోర్టుకు వెళ్లినా ఎదుర్కొంటానని.. ప్రజాక్షేత్రంలో తేల్చుకోవడానికి కూడా సిద్ధంగా ఉన్నానని ఎమ్మెల్యే కడియం శ్రీహరి ధీమా వ్యక్తం చేశారు. బుధవారం ఎమ్మెల్యే కడియం మాట్లాడుతూ.. కేసీఆర్ హయాంలో జరిగిన ఫిరాయింపులపై తీవ్ర వ్యాఖ్యలు చేశారు. నైతిక విలువలు తనకు మాత్రమే వర్తింస్తాయా? కేసీఆర్‌కు వర్తించవా? అని ప్రశ్నించారు. కేసీఆర్ తన హయాంలో జరిగిన ఫిరాయింపులకు ప్రజలకు క్షమాపణ చెప్పాలని కడియం శ్రీహరి డిమాండ్ చేశారు. 'కేసీఆర్ క్షమాపణ చెప్పితే నేను రాజీనామాకు సిద్ధం' అని స్పష్టం చేశారు. ఫిరాయింపు ఎమ్మెల్యేలను కేసీఆర్ మంత్రులుగా చేయలేదా? అని ప్రశ్నించారు. టీడీపీ శాసనసభా పక్షం బీఆర్‌ఎస్‌లో విలీనం కాకముందే తలసాని శ్రీనివాస్ యాదవ్‌ను మంత్రిని చేశారని, ఇది నైతికమా? అని సవాల్ విసిరారు. రాజకీయంగా తమను ఎదగకుండా చేయడానికే కేసీఆర్ జిల్లాల విభజన చేశారని కడియం శ్రీహరి ఆరోపించారు. ఎంతో చరిత్ర ఉన్న వరంగల్‌ను ఆరు జిల్లాలుగా చేయడాన్ని తాను తీవ్రంగా వ్యతిరేకించి నట్లు తెలిపారు. కేసీఆర్ నాయకత్వాన్ని సిద్ధాంతపరంగా విభేదించానని ఎమ్మెల్యే అన్నారు. మల్లారెడ్డి, పల్లా రాజేశ్వర్ రెడ్డికి ప్రైవేట్ యూనివర్సిటీలు ఇవ్వడానికే తన స్థానంలో సబితను విద్యాశాఖ మంత్రిని చేశారని ఆయన ఆరోపించారు. ప్రైవేట్ యూనివర్సిటీలకు తాను వ్యతిరేకమని.. అన్ని విషయాలు త్వరలోనే బయటపెడతానని హెచ్చరించారు.

## స్పీకర్ తీర్పు ప్రజాస్వామ్యానికి గొడ్డలిపెట్టు

పార్టీ ఫిరాయించలేదని చెప్పడం హాస్యాస్పదమని అన్నారు. గాంధీభవన్‌లో సంసారం చేస్తూ.. కాంగ్రెస్ తరపున ప్రచారం చేస్తున్నా ఫిరాయింపులు వర్తించకపోవడం ప్రజాస్వామ్యానికే చేటు అని బండి సంజయ్ విమర్శించారు. సీఎం రేవంత్ రెడ్డి స్వయంగా కాంగ్రెస్ కండువాలు కప్పి ఆహ్వానించింది నిజం కాదా అని ప్రశ్నించారు. సీఎం రేవంత్ రెడ్డి దీనిపై వెంటనే స్పందించాలని డిమాండ్ చేశారు. శాసన వ్యవస్థపై ప్రజలకు పూర్తిగా నమ్మకం కోల్పోయేలా స్పీకర్ తీర్పు ఇచ్చారని బండి సంజయ్ అన్నారు. రాజ్యాంగ వ్యవస్థలను కాంగ్రెస్ ఆఫీసులో బంధించాలని చూస్తున్నారని ఆరోపించారు. శాసనసభ స్పీకర్? స్వతంత్ర్యంగా వ్యవహరించాలే తప్ప డూప్లికేట్ గాంధీ కుటుంబానికి తాబేదారులా వ్యవహరించకూడనది సూచించారు. ప్రజాస్వామ్యవాదులారా నోరు విప్పండి అని పిలుపునిచ్చారు. పూర్తిగా గాడి తప్పిన శాసన వ్యవస్థను దారిలో పెట్టాల్సిన బాధ్యత ప్రజలదే అని ఆయన స్పష్టం చేశారు. కాంగ్రెస్‌ను బంగాళాఖాతంలో విసిరేస్తే తప్ప తెలంగాణలో ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించలేమని బండి సంజయ్ స్పష్టం చేశారు. స్పీకర్ తీర్పుపై హైకోర్టుకు వెళ్తామని తెలిపారు. న్యాయ వ్యవస్థపై తమకు సంపూర్ణ నమ్మకం ఉందని తెలిపారు. బెంగాల్‌లో అనర్హత పిటిషన్ పై స్పీకర్ ఇదే తరహా తీర్పు ఇస్తే హైకోర్టు తీవ్ర వ్యాఖ్యలతో కొట్టేసిందని గుర్తుచేశారు. తెలంగాణలోనూ ఫిరాయింపులపై చెంప చెళ్లుమనేలా న్యాయ వ్యవస్థ తీర్పు ఇస్తుందనే నమ్మకం ఉందని వ్యాఖ్యానించారు.

## ఆ ఇద్దరూ బీఆర్‌ఎస్ ఎమ్మెల్యేలే

చేశారు. వీరు పార్టీ మారినట్లు ఆధారాల్లేవని.. ఎమ్మెల్యేలు దానం నాగేందర్, కడియం శ్రీహరి ఇచ్చిన వాంగ్మూలం ఆధారంగా వారిద్దరూ బీఆర్‌ఎస్ పార్టీలో ఉన్నట్లు స్పీకర్ ప్రకటించారు. దానం నాగేందర్, కడియం శ్రీహరి 2023 అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్‌ఎస్ తరఫున ఎమ్మెల్యేలుగా గెలిచిన విషయం తెలిసిందే. ఆ తరువాత వారు కాంగ్రెస్ పార్టీలో చేరినట్లు ఆరోపణలు వచ్చాయి. పార్టీ ఫిరాయింపుల చట్టానికి వ్యతిరేకంగా వీరు పని చేస్తున్నారని.. వీరి శాసనసభ సభ్యత్వంపై అనర్హత వేటు వేయాలంటూ బీఆర్‌ఎస్, బీజేపీ నుంచి పిటిషన్లు దాఖలయ్యాయి. ఈ పిటిషన్లపై స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ బుధవారం తుది తీర్పును ప్రకటించారు. తాజా విచారణలో తాము ఇప్పటికీ బీఆర్‌ఎస్‌లోనే ఉన్నామని, పార్టీ మారలేదని దానం నాగేందర్, కడియం శ్రీహరి స్పష్టం చేశారు. దానం, కడియం వాంగ్మూలాలను పరిగణనలోకి తీసుకున్న స్పీకర్.. వీరిద్దరినీ బీఆర్‌ఎస్ ఎమ్మెల్యేలుగానే గుర్తిస్తున్నట్లు ప్రకటించారు. అనర్హత వేటు పిటిషన్లను కొట్టేశారు. దీంతో ఎమ్మెల్యేలు దానం నాగేందర్, కడియం శ్రీహరిలకు ఊరట లభించినట్లయ్యింది. ఇదిలాఉంటే.. గురువారం సుప్రీంకోర్టులో పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేల అంశంపై విచారణ జరగనుంది. ఇప్పటికే పలుమార్లు విచారించిన అత్యున్నత న్యాయస్థానం.. కేసు మళ్లీ విచారణకు వచ్చేలోగా స్పీకర్ తన నిర్ణయం ప్రకటించాలని సూచించింది. ఈ మేరకు తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ బుధవారం తీర్పు వెలువరించారు. ఇప్పటికే 8మంది ఎమ్మెల్యేలకు స్పీకర్ క్లీన్ చిట్ ఇచ్చారు. ఇప్పుడు మరో ఇద్దరికి క్లీన్ చిట్ ఇవ్వండతో మొత్తం పదిమంది ఎమ్మెల్యేలు పార్టీ మారలేదని స్పష్టం చేశారు. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే ఈ పదిమంది కాంగ్రెస్‌లో చేరారు. అయితే టెక్నికల్‌గా ఇది రుజువు కాకపోవడంతో దీనిని స్పీకర్ తిరస్కరించారు. ఈ క్రమంలో నేటి సుప్రీం విచారణలో ఏం జరుగుతుందో అన్న ఉత్కంఠ నెలకొంది.

## తాను పార్టీ మారలేదు.. కాంగ్రెస్‌లో చేరలేదు

చెప్పుకొచ్చారు. హైదరాబాద్ అభివృద్ధి కోసం సీఎం రేవంత్‌రెడ్డితో కలిసి పనిచేస్తున్నానని తెలిపారు. బీఆర్‌ఎస్‌కు వ్యతిరేకంగా ఏరోజు పనిచేయలేదని స్పష్టం చేశారు. బీఆర్‌ఎస్ తనకు ఎప్పుడూ విప్ ఇవ్వలేదని చెప్పుకొచ్చారు. స్పీకర్ పరిధిలో తాను ఎక్కడా పొరపాటు చేయలేదని ఎమ్మెల్యే దానం నాగేందర్ పేర్కొన్నారు. ఎమ్మెల్యేలు దానం నాగేందర్, కడియం శ్రీహరి అనర్హత పిటిషన్లపై స్పీకర్ గడ్డం ప్రసాద్ సంచలన తీర్పు వెలువరించారు. రెండు పిటిషన్లను స్పీకర్ డిస్మిస్ చేస్తూ నిర్ణయం తీసుకున్నారు. ఇద్దరు సభ్యులు బీఆర్‌ఎస్‌లోనే కొనసాగుతున్నారని స్పష్టం చేశారు. దీంతో దానం నాగేందర్, కడియం శ్రీహరిలకు బిగ్ రిలీఫ్ లభించింది. ఈ అంశంపై మీడియాతో మాట్లాడారు ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్.. 'నేను కేసీఆర్‌కు జవాబుదారీగా ఉంటాను.. ఇన్ని రోజులు నాపై ఫిర్యాదు చేసిన వాళ్ల గురించి మాట్లాడలేదు. నాపై ఏ అధికారంతో ఫిర్యాదు చేశారని ఇప్పుడు అడుగుతున్నాను. నాపై కొందరు వ్యక్తిగతంగా ఫిర్యాదు చేశారు. స్పీకర్ పరిధిలో నేను ఏ తప్పూ చేయలేదు. తీర్పు ఎలా ఉన్నా నాకు ఒకే. ఉప ఎన్నికలకు వెళ్లాల్సి వస్తే సిద్ధమే. పాదయాత్ర చేసి మళ్ళీ గెలుస్తాను. స్పీకర్ నిర్ణయానికి కట్టుబడి ఉంటాను. ఉపఎన్నిక వస్తె భయపడేది లేదు. పోటీ చెయ్యడానికి జీనా బితిప। స।జీటా. నేను కాంగ్రెస్ పార్టీ సభ్యత్వం తీసుకోలేదు.. బీఆర్‌ఎస్ పార్టీకి రాజీనామా చెయ్యలేదు. హైదరాబాద్ వాసిగా నాకు ఎప్పటికైనా ఎంపీ అవ్వాలని నా కోరిక.. అందుకే నేను ఎంపీగా పోటీ చేశానని తీర్పు తరవాత మీడియాతో వెల్లడించారు. తనకు క్రమశిక్షణ పరంగా ఏవైనా చర్యలు తీసుకోవాల్సి ఉంటే కెసిఆర్‌కు అధికారం ఉందన్నారు. తనపై కేసు వేయడానికి కౌశిక్ రెడ్డి ఎవరని అన్నారు. తనకు కెసిఆర్ అంటే గౌరవం ఉందన్నారు.

## ప్రజాస్వామ్యంపై బహిరంగ దాడి



అన్నీ గమనిస్తున్నారని.. సరైన సమయంలో సమాధానం చెబుతారని వ్యాఖ్యానించారు. కాంగ్రెస్ పార్టీ బీఫామ్ మీద ఎంపీగా పోటీ చేసిన వ్యక్తికే క్లీన్‌చిట్ ఇవ్వడం అంటే ప్రజల తీర్పును అవమానించడమేనని వ్యాఖ్యానించారు. పార్టీ ఫిరాయింపులను ప్రోత్సహిస్తూ స్పీకర్ తీసుకున్న నిర్ణయం ప్రజాస్వామ్య చరిత్రలో చీకటి రోజు అని కేటీఆర్ అభివర్ణించారు. ఇది కేవలం తీర్పు కాదు.. అధికారంలో ఉన్న వారికి అనుకూలంగా రాజ్యాంగ వ్యవస్థను ఉపయోగించే ఉదాహరణ అన్నారు. ప్రజల ఓట్లతో గెలిచిన పదవులను లాభాల కోసం మార్చుకుంటే.. స్పీకర్ దానికి ఆమోద ముద్ర వేస్తే.. ప్రజాస్వామ్య విలువలు ఎక్కడ నిలుస్తాయని ప్రశ్నించారు. ఇలాంటి నిర్ణయాలు ప్రజల విశ్వాసానికి దెబ్బ అని అన్నారు.

## వెలుగుమట్లలో మోడల్ కాలనీ నిర్మిస్తాం

న్యాయం చేస్తున్నాం. అర్హులకు స్థలంతో పాటు.. ఇంటి నిర్మాణం చేసి ఇస్తున్నాం. 412 మందిని అధికారికంగా గుర్తించి, పట్టాలు ఇచ్చి న్యాయం చేస్తున్నాం అన్నారు. ఇన్నాళ్లు వెలుగుమట్ల పేదలను ఎందరో వచ్చి బెదిరించారు. ఇకపై వీరిని ఎవరూ బెదిరించలేరు.. డబ్బు వసూలు చేయలేరు. ఇకపై వారు నిర్భయంగా బతకవచ్చు. పట్టాలు పొందిన వారు రేపటి నుంచే తమ ఇళ్ల నిర్మాణం ప్రారంభించాలని భట్టి విక్రమార్క చెప్పారు. వెలుగుమట్లలో పేదల కోసం మోడల్ కాలనీ నిర్మిస్తాం, దేశంలోని ఇతర రాష్ట్రాల వారు వచ్చి చూసే విధంగా మోడల్ కాలనీ నిర్మాణం జరుగుతుందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. వెలుగుమట్లలో పేదలకు పంచగా మిగిలిన 16 ఎకరాల భూమిని తెలంగాణ పబ్లిక్ స్కూల్, ఇతర ప్రభుత్వ విద్యా సంస్థల నిర్మాణానికి ఉపయోగిస్తాం అన్నారు. భూదాన్ భూముల్లో పేదలకు ఇందిరమ్మ ఇల్లు నిర్మించి ఇవ్వడమే కాదు కరెంటు, నీళ్లు, రోడ్లు, ఆసుపత్రి, కమ్యూనిటీ హాల్, షాపింగ్ కాంప్లెక్స్ అన్ని సౌకర్యాలు కల్పిస్తామన్నారు. గురువారం ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం ప్రారంభించండి డిసెంబర్ 9 కల్లా మోడల్ కాలనీలో ఇళ్ల నిర్మాణం పూర్తి కావాలి అందుకు తగిన ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశిస్తున్నాను, ముగ్గురు మంత్రులము కలిసి సీఎం రేవంత్ రెడ్డిని ఆహ్వానిస్తాం డిసెంబర్ 9 కల్లా నిర్మాణం పూర్తి చేయాలి పాలు పొంగించాలి, సీఎం రేవంత్ రెడ్డి చేతుల మీదుగా గృహప్రవేశాలు జరగాలని డిప్యూటీ సీఎం అధికారులకు సూచించారు. ఇది పేదల పక్షాన మాకు ఉన్న నిబద్ధత అన్నారు. ఇల్లు కట్టిస్తామని పది సంవత్సరాలపాటు పరిపాలించిన వారు చెప్పిన మాటలు నమ్మి చూసి చూసి పేదల కళ్ళు కాషాయని, వారు ఒక్క ఇల్లు కూడా పంపిణీ చేయలేదని తెలిపారు. అలాంటి వారికి మా ప్రభుత్వాన్ని విమర్శించే హక్కు లేదన్నారు. ఈ రాష్ట్రంలో జీవించే ప్రతి పేదవానికి ఇందిరమ్మ ఇల్లు నిర్మించాలి అనేది సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలోని క్యాబినెట్ ఆలోచన అన్నారు. ఆ ఆలోచనలో భాగంగానే రాష్ట్రంలో పేదవారి కోసం నాలుగున్నర లక్షల ఇందిరమ్మ ఇల్లు నిర్మించేందుకు 22,500 కోట్లు ఒకేసారి మంజూరు చేసి చేసే చరిత్రలోనే రికార్డు సృష్టించిన ప్రభుత్వం తమది అనే డిప్యూటీ సీఎం తెలిపారు. ఇలాంటి ప్రభుత్వంపై కావాలని పేదలకు మేలు జరగవద్దని కొద్దిమంది బురద జల్లుతున్నారు అని డిప్యూటీ సీఎం ఆరోపించారు. గత కొన్ని సంవత్సరాలుగా మాఫియా వెలుగుమట్లలో పేదల నుంచి డబ్బులు వసూలు చేసింది వారికి కనీస సౌకర్యాలు లేకుండా సమాంతర వ్యవస్థను ఏర్పాటు చేసింది, పేదలు ఆత్మగౌరవంతో బతికేలా చేయాలని వెలుగుమట్లలో అవసరమైన చర్యలను ప్రభుత్వం చేపట్టింది అన్నారు. పేదలు చట్టబద్ధంగా న్యాయబద్ధంగా ఆత్మ గౌరవంగా బతికేందుకు ఎన్ని కోట్లయినా ఖర్చు చేసేందుకు ప్రజా ప్రభుత్వం వెనుకాడదని తెలిపారు. వెలుగుమట్లలో అర్హత కలిగిన 412 మందిని గుర్తించి తన తమ భేదం లేకుండా జిల్లా పట్టాలు పంపిణీ చేసి ఇందిరమ్మ ఇల్లు నిర్మిస్తున్నట్లు తెలిపారు. వివిధ జిల్లాల్లో ఉన్న 101 మంది పేదలకు వారి గ్రామాల్లో ఉన్న స్థలాల్లో ఇందిరమ్మ నిర్మాణానికి అనుమతి పత్రాలు మంజూరు చేసినట్టు తెలిపారు. పేదల నిస్సహాయతను అడ్డుపెట్టుకొని బతికే మాఫియా శక్తులను దరిదాపుల్లోకి రానివ్వద్దని పేదలకు, అధికారులకు డిప్యూటీ సీఎం సూచించారు. వెలుగుమట్ల పేదలను కొన్ని ముఠాలు మోసం చేశాయని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. భూదాన్ ట్రస్టు సభ్యులుగా చెప్పుకొని కొందరు మోసం చేసినట్లు ఆరోపించారు.

ఇన్నాళ్లు కోర్టులో ఉన్నందువల్లే వెలుగుమట్లలో సదుపాయాలు కల్పించలేకపోయినట్లు తెలిపారు. కోర్టు తీర్పు మేరకే ఇక్కడి భూముల్లో ఉన్నవారిని కలెక్టర్ ఖాళీ చేయించాల్సి వచ్చిందన్నారు. ఖాళీ చేయించే సమయంలో పేదలపై ఒక్క లాఠీ దెబ్బ పడొద్దని చెప్పామన్నారు. భూదాన్ భూములను ఎప్పటికైనా పేదలకే ఇవ్వాలని నిర్ణయించినట్లు వివరించారు. ఏ జిల్లా వారైనా సరే.. ఇంటి స్థలం లేకుంటే ఇంటి పట్టాలు ఇస్తున్నామని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. వెలుగుమట్లలో 412 మందికి న్యాయం చేస్తున్నామన్నారు. ఇక్కడి భూదాన్ భూముల్లో 311 మందికి ఇళ్ల స్థలాలు ఇస్తున్నట్లు చెప్పారు. మరో 101 మంది తమకు సొంత స్థలం ఉందని.. ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని అడిగారని వివరించారు. వెలుగుమట్ల భూముల విషయంలో కొందరు మొసలి కన్నీరు కార్చారు. పదేళ్లు అధికారంలో ఉండి పేదలకు ఇంటి పట్టాలు ఎందుకు ఇవ్వలేదు? పేదల పట్ల జాలి ఉంటే వారికి సాయం ఎందుకు చేయలేదు. మళ్లీ అధికారంలోకి వస్తామని కొందరు పగటి కలలు కంటున్నారు. పేదల కష్టాలు తెలిసిన నిజమైన ప్రజా ప్రభుత్వం మాది. వెలుగుమట్లలో అన్ని మౌలిక వసతులను కల్పిస్తాం. లబ్దిదారుల ఇళ్ల నిర్మాణం కంటే ముందే సదుపాయాలు పూర్తి చేస్తాం' అని పొంగులేటి అన్నారు.

# సంక్షేమం, అభివృద్ధిని ప్రజల్లోకి తీసుకెళ్లండి

అమలు చేయాలన్నారు. ఉగాది కానుకగా 2.50 లక్షల లబ్దిదారులకు సామూహిక గృహప్రవేశాలు చేయిస్తాం. గత పాలనలో ట్రూ అప్ పేరిట విద్యుత్ ఛార్జీల భారం వేస్తే.. మేం ట్రూడౌన్ చేశాం. రాబోయే రోజుల్లో విద్యుత్ ఛార్జీలు మరింత తగ్గిస్తాం అని తెలిపారు. మూడు నెలలకు ఒకసారి కలెక్టర్ల కాన్ఫరెన్స్ పెట్టి ప్రభుత్వ విధానాలపై క్లారిటీ ఇస్తున్నామని తెలిపారు. వెల్ఫేర్, డెవలప్‌మెంట్, గుడ్ గవర్నెన్స్ బ్యాలెన్సింగ్ చాలా అవసరమని చెప్పారు. వర్చువల్, ఫిజికల్ వర్కింగ్ ఈరోజు రియాలిటీగా మారుతోందని సీఎం అన్నారు. 'పర్వాలేదు' అనే ఉదాసీనత కూడా చేయాల్సిన పనులపై ప్రభావం చూపుతాయని తెలిపారు. గతంలో విజన్ 2020 పెట్టినప్పుడు చాలామంది విమర్శించారని.. ఇప్పుడు అది ఫలితాన్ని ఇవ్వడంతో 2047వైపు అందరూ చూస్తున్నారని సీఎం అన్నారు. ఈ కాన్ఫరెన్స్‌లో నిర్దిష్టమైన టార్గెట్‌లను ఫిక్స్ చేస్తామని ముఖ్యమంత్రి తెలిపారు. ఈసారి 15 పాయింట్లను ఈ ఏడాది లక్ష్యాల కింద ఇస్తున్నట్లు చెప్పారు. 20 నెలల్లో సూపర్ సిక్స్ సూపర్ హిట్ చేశామని అన్నారు. ఏ సంక్షేమ కార్యక్రమం ఎప్పుడు చేస్తామో ముందే చెబుతామని.. దానికి తగ్గ ప్రణాళికలు వేసుకోవాలని సూచించారు. ఈ నెలలో 13వ 'అన్నదాత సుఖీభవ' కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు తెలిపారు సీఎం. కేంద్రం ఇచ్చే నిధులతో పాటు రాష్ట్రం కూడా రైతుల ఖాతాల్లో మిగతా సొమ్మును జమ చేస్తుందన్నారు. రైతు సంఘాలు, సాగునీటి సంఘాలు, ప్రాథమిక సహకార సంఘాలు ఇలా వేర్వేరు ప్రతినిధులతో కలిసి 'రైతన్నా మీకోసం' కార్యక్రమాన్ని సమర్ధంగా తీసుకెళ్లామని సీఎం తెలిపారు. ఖరీఫ్‌కు ఇప్పటి నుంచే ప్రిపరేటరీ వర్క్ చేయాలని సీఎం సూచించారు. మే 15న నీటిని విడుదల చేస్తున్నామని, ఈ సీజన్లో ముందుగానే నీరు ఇస్తామన్నారు. ఉగాది కానుకగా 2.50 లక్షల లబ్దిదారులకు సామూహిక గృహ ప్రవేశాలు చేయిస్తామని చెప్పారు. దివ్యాంగులకు 'ఇంద్రధనస్సు' పేరుతో ఉచిత బస్సు సౌకర్యం కల్పిస్తామని తెలిపారు. చరిత్రలోనే తొలిసారి విద్యుత్ రంగంలో ట్రూ డౌన్ చార్జీలను ప్రవేశపెట్టామని.. వినియోగ దారులకు బెనిఫిట్ వచ్చేలా చర్యలు తీసుకున్నామని చెప్పారు. విద్యుత్ చార్జీలను 39 పైసలు తగ్గిస్తున్నామని.. తద్వారా వినియోగదారులపై భారం భారీగా తగ్గనుందన్నారు. 6 లక్షల సోలార్ రూఫ్ టాప్‌లు ఏర్పాటు చేయాలనేది టా÷-గ్గ÷ట్‌గా పెట్టుకున్నామని సీఎం చంద్రబాబు వివరించారు. అంతర్జాతీయ మహిళాదినోత్సవం సందర్భంగా లక్ష మంది మహిళా పారిశ్రామికవేత్తలను తయారు చేయాలని నిర్ణయించామని సీఎం అన్నారు. అయితే ఏడాదిలోనే లక్షా 15వేల మందిని తయారు చేశామన్నారు. ఈ ఏడాది 5 లక్షల మందిని తయారు చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నామని చెప్పారు. ఎస్టోనియా, ఇజ్రాయిల్, సింగపూర్‌లు ఎంట్రపెన్యూర్‌లను తీసుకువచ్చారని.. ఏపీలో కూడా ప్రతీ వెయ్యి మందికి ఒక స్టార్టప్ వచ్చేలా చర్యలు తీసుకోవాలన్నారు. మంత్రి పయ్యావుల కేశవ్ చెప్పినట్టు అగ్రిటెక్ కోసం ఇండియన్ స్కూల్ ఆఫ్ అగ్రికల్చర్‌ను డీమ్డ్ యూనివర్సిటీగా తేవాలనే ఆలోచన ఉందని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు. విద్యుత్ ఉత్పాదన ఓ సంపాదనా మార్గంగా మారాలని సీఎం చంద్రబాబు అన్నారు. వన్ ఫ్యామిలీ, వన్ ఎంటప్రెన్యూర్ కింద 1.12 లక్షల మంది మహిళా మైక్రో ఎంటప్రెన్యూర్‌లు తయారయ్యారని తెలిపారు. మే 15 నుంచే సాగుకు సిద్ధం అవుదామని.. ఏఐ అగ్రానమిస్ట్ సేవలు కూడా అందించేలా చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. ప్రతీ వ్యవసాయదారుడికి ఏఐ అగ్రానమిస్ట్ సేవలు అందేలా చర్యలు చేపట్టాలని సీఎం సూచించారు. సమర్ధ నీటి నిర్వహణ చాలా కీలకమైన అంశమని.. నీటి భద్రత కోసం చేపట్టిన చర్యలు మంచి ఫలితాలు ఇచ్చాయని ముఖ్యమంత్రి వివరించారు. రాష్ట్రవ్యాప్తంగా 1.82 మీటర్ల మేర భూగర్భజలాలు గడిచిన రెండు నెలల్లో పెరిగాయన్నారు. మార్చి 1 నాటికి 8.10 మీటర్లలో భూగర్భ జలాలు ఉన్నాయని వెల్లడించారు. 90 రోజుల పాటు ఏప్రిల్ 1 నుంచి జూన్ నెలాఖరు వరకూ నీటి సంరక్షణా చర్యలు చేపట్టాలని సీఎం ఆదేశించారు. నో సబ్ మె÷-జ్గ÷న్స్ విధానంలో కాలువల పూడికలు, చెరువుల లింకేజి లాంటి కార్యాచరణ చేపట్టాలన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో 614 టీఎంసీల నీళ్లు రిజర్వాయర్లలో ఉన్నాయని సీఎం అన్నారు. వచ్చే ఆర్థిక సంవత్సరంలో సాగు సీజన్‌ను ముందుకు తీసుకువచ్చేలా ప్రణాళిక చేస్తున్నామని వెల్లడించారు. భూగర్భ జలాలు పెరిగితే ప్రభుత్వం ఇస్తున్న రూ.14 వేల కోట్ల విద్యుత్ సబ్సీడీలు భారం తగ్గుతుందన్నారు. వెలిగొండను జూలై నాటికి పూర్తి చేసి నీటిని ఇస్తామని... 30 ఏళ్ల క్రితం తానే శంకుస్థాపన చేశానని గుర్తుచేశారు. పోలవరం ప్రాజెక్టను 2027లో పూర్తి చేసి జాతికి అంకితం చేస్తామని ప్రకటించారు. ఉత్తరాంధ్ర, రాయలసీమలో ఉన్న ప్రాజెక్టులు ప్రాధాన్యం క్రమంలో పూర్తి చేస్తామని స్పష్టం చేశారు. 2027 మార్చి నాటికి భూవివాదాలు లేని రాష్ట్రంగా ఏపీని తయారు చేస్తామని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. ఎక్కడా భూ వివాదాలు ఉండకూడదన్న లక్ష్యంతో పనిచేయాలని సమావేశంలో సూచించారు. పిటిషన్ కల్చర్‌ను తగ్గించేలా చర్యలు చేపట్టాలన్నారు. వాస్తవాలన్నీ పోర్టల్లో పెడితే వివాదాలు తగ్గుతాయన్నారు. పీజీఆర్‌ఎస్ ద్వారా ఎక్కడికక్కడ సమస్యలు పరిష్కారం కావాలని... అకౌంటబిలిటీ ఫిక్స్ చేయాలని తెలిపారు. భూ వివాదాలు లేకపోతే 70 శాతం సమస్యలు తగ్గుతాయని కలెక్టర్ల కాన్ఫరెన్స్‌లో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు. కార్యక్రమంలో అధికారులు, మంత్రులు పాల్గొన్నారు.

# పశ్చిమాసియా యుద్ధంపై రాజకీయాలా

ప్రపంచం సంక్షోభంలో ఉంటే కాంగ్రెస్ పార్టీ రాజకీయం చేస్తోందని మోదీ విమర్శించారు. త్వరలో కేరళం అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో మోదీ అక్కడి కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా కీలక ప్రసంగం చేశారు. విదేశాల్లో చిక్కుకున్న భారతీయుల్ని వదిలిపెట్టబోం. వారిని ఇండియాకు తీసుకొస్తాం. పశ్చిమాసియా సంక్షోభంలో మిగిలిపోయిన భారతీయులకు తగిన సాయం అందిస్తున్నాం. వాళ్ల క్షేమం, సంక్షేమానికి కట్టుబడి ఉన్నాం. గల్ఫ్ కంట్రీస్‌లో ఉన్న భారతీయుల రక్షణ కోసం చర్యలు తీసుకుంటున్న అక్కడి ప్రభుత్వాలకు కృతజ్ఞతలు. మనవారి సేవలు గుర్తించి, తగిన సహాయం అందిస్తున్నాయి అక్కడి ప్రభుత్వాలు. ఆయా దేశాల్లోని భారతీయ రాయబార కార్యాలయాలు కూడా నిరంతరం పని చేస్తున్నాయి. ఒకవైపు ప్రపంచం సంక్షోభంలో ఉంటే కాంగ్రెస్ పార్టీ దీనిపై రాజకీయం చేస్తోంది. రెచ్చగొట్టేలా, బాధ్యతారాహిత్యమైన ప్రకటనలు చేస్తోంది. విదేశాల్లో ఉన్న భారతీయుల విషయంలో రాజకీయం చేయడం తగదన్నారు. ఒకవైపు ప్రభుత్వం నిరంతరం పని చేస్తుంటే ఈ అంశంలో రాజకీయ లబ్ది కోసం కాంగ్రెస్ ప్రయత్నిస్తోంది. డ్రోన్ల తయారీలో దేశ యువత సాధిస్తున్న విజయాల గురించి కాంగ్రెస్ యువరాజు కి అవగాహన లేదు. కేరళ సహా అనేక రాష్ట్రాల్లోని స్టార్టప్‌లు డ్రోన్లు తయారు చేస్తున్నాయి. సంకుచిత మనస్తత్వం గలవారు ఇలాంటి దేశ ప్రగతిని చూడలేరు. బీజేపీ ఆధ్వర్యంలోని ఎన్డీయే కూటమికి కేరళలో ఒక్కసారి అవకాశం ఇవ్వండి. అభివృద్ధి అంటే ఎలా ఉంటుందో చూపిస్తాం. రాష్ట్రం పేరును కేరళ నుంచి కేరళంనకు మార్చినందుకు ఆనందంగా ఉంది. గత ప్రభుత్వాలు కేరళకు ఏమీ చేయలేదని మోదీ అన్నారు. ఈ పర్యటన అనంతరం తమిళనాడులో ప్రధాని మోదీ పర్యటించనున్నారు. ఈ సందర్భంగా ఆ రాష్ట్రంలో పలు అభివృద్ధి పథకాలకు ఆయన శంకుస్థాపన చేయనుండడంతోపాటు వివిధ పథకాలను ప్రారంభించనున్నారు.

ఈ రెండు రాష్ట్రాల్లో ప్రధాని మోదీ పర్యటన సందర్భంగా కట్టుదిట్టమైన భద్రతను ఏర్పాటు చేశారు. మరికొద్ది రోజుల్లో తమిళనాడు, కేరళలతోపాటు అసోం, మేఘాలయా, పుదుచ్చేరి అసెంబ్లీలకు మార్చి నుంచి మే మాసాల మధ్య ఎన్నికల నగారా మోగనుంది. దీంతో ఆయా రాష్ట్రాల్లో అధికారం అందుకోవాలని బీజేపీ, కాంగ్రెస్‌తోపాటు వామపక్ష పార్టీలైన కమ్యూనిస్టు పార్టీ వ్యూహాత్మకంగా అడుగులు వేస్తున్నాయి. ఆ క్రమంలో ప్రధాని మోదీ బుధవారం కేరళ, తమిళనాడుల్లో పర్యటిస్తున్నారు. పలు అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టనున్నారు.

# ఎల్‌బీ స్టేడియంలో 15న రంజాన్ ఇఫ్తార్ విందు

పురస్కరించుకుని ఈ నెల 15న ఎల్‌బీ స్టేడియంలో దావత్-ఎ-ఇఫ్తార్ కార్యక్రమం ఏర్పాట్లపై ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీ, మైనార్టీ సంక్షేమ శాఖ కార్యదర్శిలతో కలిసి మంత్రి వివిధ శాఖల అధికారులతో ఎల్‌బీ స్టేడియంలో సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రిగా బాధ్యతలు స్వీకరించిన తర్వాత ఇది తన మొదటి రంజాన్ దావత్-ఎ-ఇఫ్తార్ కార్యక్రమమని, దీనిని ఘనంగా నిర్వహించాలని ఆకాంక్షిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించేందుకు అన్ని శాఖలు పరస్పర సహకారం, సమన్వయంతో కలసి పని చేయాలని సూచించారు.

కార్యక్రమానికి భద్రతా ఏర్పాట్లు, ఆహార భద్రతా ప్రమాణాలు, సరిపడా ఆహార సరఫరా, తగిన సిబ్బంది అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీ, మైనార్టీ సంక్షేమ శాఖ కార్యదర్శి, ఇతర ప్రముఖులతో కలసి మంత్రి శాఖల వారిగా చేపట్టబోయే ఏర్పాట్లపై సమీక్షించి అధికారులకు దిశానిర్దేశర చేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి తో పాటు పలువురు మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, కార్పొరేషన్ చైర్మన్లు, కమిషన్ చైర్మన్లు, సభ్యులు మరియు మతపెద్దలు ఈ వేడుకలకు హాజరుకానున్నారని మంత్రి ఈ సందర్భంగా తెలిపారు. ఇఫ్తార్ కు సుమారు పదివేల మంది పాల్గొనే అవకాశం ఉందని ఆ దిశగా ఏర్పాట్లు ఉండాలని ముఖ్యంగా ప్రోటోకాల్ తప్పక పాటించాలని సూచించారు. గత క్రిస్మస్ డిన్నర్ సందర్భంగా ఎల్బీ స్టేడియంలో వివిధ శాఖలు సమన్వయంతో చేసిన సమర్ధవంతమైన ఏర్పాట్లకు మంత్రి అభినందనలు తెలియజేస్తూ, అదే ఉత్సాహంతో పని చేయాలని అధికారులకు సూచించారు. గత అనుభవాలను దృష్టిలో ఉంచుకొని ఏర్పాట్లను మరింత మెరుగ్గా ఉండేలా అధికారులు ప్రత్యేక చొరవ చూపాలని ఆదేశించారు . పోలీస్ శాఖ ట్రాఫిక్ నియంత్రణ, భద్రత, పార్కింగ్ సౌకర్యం, ట్రాఫిక్ మళ్లింపు చర్యలను సమర్ధవంతంగా అమలు చేయాలని ఆదేశించారు.

ఆర్ అండ్ బి శాఖ స్టేజి, గ్యాలరీలు, బ్యారికేడింగ్ ఏర్పాట్లు చేయాలని సూచించారు. ఇఫ్తార్ వేడుకలకు వచ్చేవారికి ఎక్కడ కూడా ఎలాంటి ఇబ్బందులు, సమస్యలు ఉత్పన్నం కాకుండా సరిపడా ఆహార కౌంటర్లు, తగిన సంఖ్యలో సర్వర్లు, త్రాగునీరు ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు . అలాగే నాణ్యత ప్రమాణాలతో ఆహార పదార్థాలు ఉండేలా తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ముందుగా ఆహార భద్రత పరీక్షలు చేపట్టాలని అలాగే వంటలు చేసే ప్రాంతంలో పరిశుభ్రత కు ఎక్కువ ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. ఇఫ్తార్ సందర్భంగా ముందుగా ఎల్బీ స్టేడియం మొత్తం ఎప్పటికప్పుడు పారిశుద్ధ్య పనులు చేపట్టే విధంగా జిహెచ్ఎంసి అధికారులు చర్యలు తీసుకోవాలని మంత్రి ఆదేశించారు నిరంతర విద్యుత్ సరఫరా, త్రాగునీరు ఉండేలా చూడాలని అలాగే సౌండ్ ప్రూఫ్ జనరేటర్ ని కూడా అందుబాటులో ఉంచాలని సూచించారు.

ఉద్యాన శాఖ ఆధ్వర్యంలో డయాస్ ను పూల అలంకరణతో చేపట్టి , మొక్కలు, కుండీలు ఏర్పాటు చేయాలని సూచించారు. అదేవిధంగా మెడికల్ శిబిరాలు ఏర్పాటుతో పాటు వైద్యులు, అంబులెన్స్ అందుబాటులో ఉంచాలని, అగ్నిమాపక శాఖ వంట, క్యాటరింగ్ ప్రాంతాల వద్ద ప్రత్యేకంగ్గా ÷ర్ టెండర్లు , సిబ్బందిని ఏర్పాటు చేయాలని సూచించారు. సమాచార శాఖ ద్వారా ఎల్‌ఈడి స్క్రీన్లు, పబ్లిక్ అడ్రస్ సిస్టమ్ ఏర్పాటు చేయడంతో పాటు కార్యక్రమానికి ప్రత్యక్ష ప్రసారం నిర్వహించాలని సూచించారు.

సమావేశంలో హజ్ కమిటీ చైర్మన్ ఖుస్రో పాషా, మైనార్టీస్గ÷నాన్స్ కార్పొరేషన్ చైర్మన్ ఒబైదుల్లా కొత్వాల్, ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హమ్దాన్, వక్ఫ్ బోర్డు చైర్మన్ అజ్మతుల్లా హుస్సేని, ప్రొఫెసర్ ఎస్.ఏ. షకూర్, అదనపు పోలీస్ కమిషనర్ తఫ్సీర్ ఇక్బాల్, ఖైరతాబాద్ డిప్యూటీ పోలీస్ కమిషనర్ శిల్పావల్లి, జీహెచ్‌ఎంసీ ఖైరతాబాద్ జోనల్ కమిషనర్ ప్రియాంక అలా, అదనపు కలెక్టర్ (లోకల్ బాడీస్) జితేందర్ రెడ్డి, అగ్నిమాపక శాఖ డైరెక్టర్ జి.వి. నారాయణరావు, సమాచార శాఖ అదనపు సంచాలకులు జగన్, చీఫ్ ఇన్ఫర్మేషన్ ఇంజనీర్ రాధాకృష్ణ, రీజినల్ ఇన్ఫర్మేషన్ ఇంజనీర్ రాములు, ఆర్ అండ్ బి ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ మనోహర్ బాబు, జిల్లా మైనార్టీ సంక్షేమ అధికారి ఇలియాస్ అహ్మద్, ÷రిళిలీస్, జీహెచ్‌ఎంసీ, మైనార్టీ శాఖ, ఆర్ అండ్ బి, వాటర్ సప్లై, విద్యుత్, అగ్నిమాపక, ఉద్యాన, వైద్య , సమాచార శాఖ వివిధ శాఖల అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## గుర్రాల గుంది సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల కళాశాలలో తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్



సిద్దిపేట జిల్లా ప్రతినిధి11 మార్చి 2సిద్దిపేట జిల్లా కేంద్రంలో గలచిన్నకోడూరు మండలం గుర్రాల గొంది గ్రామంలోని తెలంగాణ సాంఘిక సంక్షేమ బాలుర గురుకుల పాఠశాల మరియు జూనియర్ కళాశాల ను ఆకస్మికంగా సందర్శించి రాత్రి భోజన ప్రక్రియను క్షేత్రస్థాయిలోపరిశీలించారు. అన్నం, దోసకాయ కూర, సాంబారు, పెరుగు లను పరిశీలించారు. కామన్ డైట్ మెనూ తప్పనిసరిగా పాటించాలని రుచికరంగా వండాలని వంట సిబ్బందిని ఆదేశించారు. విద్యార్థులు తినేటప్పుడు అరవడం, తిన్న మెతుకులు కింద పడడం చూసి అసహనం వ్యక్తంచేశారు. విద్యార్థులకు మంచి క్రమశిక్షణ కూడిన అలవాట్లను నేర్పించాలని పిఈటిలనుహెచ్చరించారు. అన్నంతినేటప్పుడుమాట్లాడకుండా శుభ్రంగా ఒక్క మెతుకు కూడా కింద పడనియ్యకుండా తినాలని విద్యార్థులకు సూచించారు. మళ్ళీ విసిట్ కు వస్తానని విద్యార్థులకు ప్రవర్తనలో మార్పు రాకుంటేసహించేది లేదనిసిబ్బందినిఆదేశించారు

# సిద్దిపేట జిల్లాలో 22వ తేదీన ఫామ్ ఆయిల్ ఫ్యాక్టరీ ప్రారంభించనున్న రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

### నెరవేరబోతున్న సిద్దిపేట ప్రజల జిల్లా కల

### నియోజకవర్గం కేంద్రంలో సబ్సిడీపై వ్యవసాయ పరికరాలు పంపిణీ

### బీసీ సంక్షేమ రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్



జిల్లా ప్రతినిధి, ( విజన్ ఆంధ్ర )మార్చ్ 11సిద్దిపేట జిల్లా ప్రజలు ఎప్పుడెప్పుడు అని ఎదురుచూస్తున్న కళ నెరవేరబోతుంది ఈ నెల 22 తేదీన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో పాటుగా జిల్లా ఇన్చార్జి మంత్రి వివేక్ వెంకటస్వామి వ్యవసాయ శాఖ మంత్రి తో పాటుగా ఇతర మంత్రులు కూడా పాల్గొంటారననంగునూరు మండలం నర్మెట్టాలో నూతనంగా నిర్మించిన ఆయిల్ ఫాం ఫ్యాక్టరీని ఈనెల 22వ తేదీన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రారంభిస్తారని రైతులు అధికసంఖ్యలోపాల్గొనాలని రాష్ట్ర రవాణా మరియు బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్తెలిపారు. ఈ సందర్భంగా హుస్నాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీలో వ్యవసాయ యాంత్రికీకరణ పథకంలో భాగంగా మంత్రి పొన్నం ప్రభాకర్ చేతుల మీదుగా అక్కన్నపేట, హుస్నాబాద్, కోహెడ మండలాలకు చెందిన 38 మంది రైతులకు 53 లక్షల 80 వేల రూపాయల విలువైన 36 రోటోవేటర్లు, 2 స్ట్రాబెలర్స్( గడ్డిని కట్టకట్టే యంత్రాలు) వ్యవసాయ పరికరాలను 50% సబ్సిడీతో పంపిణీ చేశారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ రైతులకు శ్రమను తగ్గించి అధిక దిగుబడులనుసాధించేందుకు అమలు చేస్తున్న వ్యవసాయ యాంత్రికరణ పథకం ద్వారా వ్యవసాయ పనిముట్లను తీసుకోవాలని రైతులకుసూచించారు. ఈనెల 22వ తేదీన నంగునూరు మండలం నర్మెట్టలో నూతనగా నిర్మించిన ఆయిల్ ఫామ్ ఫ్యాక్టరీని రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రారంభిస్తారని ఈ సందర్భంగా మూడు రోజులపాటు రైతు మేళా నిర్వహించి వ్యవసాయ పనిముట్లను ప్రదర్శించడం జరుగుతుందని రైతులు అధిక సంఖ్యలో పాల్గొనాలని సూచించారు. రెండు, మూడు రోజుల్లో రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తో కలిసి సీఎం పర్యటన కోసం ఆయిల్ ఫామ్ ఫ్యాక్టరీని పరిశీలిస్తామని తెలిపారు. వ్యవసాయంలో క్షేత్రస్థాయిలో అధికంగా ఉపయోగపడే చిన్నచిన్న పరికరాలను గతంలో రైతులకు అందించలేదని ఇప్పుడు అందిస్తున్నామని అన్నారు. అదేవిధంగా హుస్నాబాద్ నియోజకవర్గంలో ఎస్సీ, ఎస్టీ కాంపోనెంట్ కింద ఇంకా వ్యవసాయ పరికరాలను అందించేందుకు వీలుందని దీన్ని సద్వినియోగం చేసుకోవాలని, ప్రజా ప్రతినిధులు, వ్యవసాయ అధికారులు రైతులను యాత్రికరణలో భాగంగా వ్యవసాయ పరికరాలను తీసుకునేందుకు ప్రోత్సహించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో హుస్నాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ కంది తిరుపతి రెడ్డి, వైస్ చైర్మన్ బంక చందు హుస్నాబాద్ మున్సిపల్ ఛైర్పర్సన్ దండి లక్ష్మి,వైస్ చైర్ పర్సన్ చిత్తారి పద్మ, ఆత్మ కమిటీ చైర్మన్ ఐలయ్య, జిల్లా వ్యవసాయ అధికారి స్వరూప రాణి, సింగిల్ విండో చైర్మన్ బొలిశెట్టి శివయ్య, కోహెడ మార్కెట్ కమిటీ చైర్మన్, వ్యవసాయ అధికారులు రైతులు తదితరులు పాల్గొన్నారు.

## రామిశెట్టి రోశయ్యకు సత్కారం



ఖమ్మం బ్యూరో,మార్చ్ 11 (విజన్ ఆంధ్ర) వంద సంవత్సరాల నిండు వ్యక్తిత్వం గల కవి రామిశెట్టి రోషయ్య ని మధిర లోని వారి స్వగృహంలో ఇటీవల ఖమ్మం లో "నూరేళ్ళ అరుణ కేతనం " కవితా సంకలనం లో వారి గర్జించిన ఎర్రజెండ" కవితను ముద్రించగా నాటి కవిసమ్మేళనం లో వయోభారం కారణంగా రాలేక పోవడం తో వారిని సత్కరించాలన్న సంకల్పం తో రోశయ్యని సీపీఐ జిల్లా నాయకులు సింగు నరసింహ రావు, సీతామహాలక్ష్మీ, రవి, వెంకటేశ్వర్లు, రోశయ్య శిష్యుడు, కవి, రంగస్థల, సీరియల్, సినిమా నటులు నామవరపు కాంతేశ్వర్ రావు, నూరేళ్ళ అరుణ కేతనం సంపాదక వర్గ కన్వీనర్, వికాస వేదిక సాహిత్య సంస్థ ప్రధాన కార్యదర్శి లెనిన్ శ్రీనివాస్ తదితరులు సత్కరించారు. వారితో మాట్లాడుతూ యోగక్షేమాలు తెలుసుకొని, వారి సాహిత్య, జీవిత అనుభవాలను తెలుసుకోవడం ఒక గొప్ప అనుభూతి ని కలిగించిందని, పరిపూర్ణ జీవితాన్ని అనుభవించిన రోశయ్యను గౌరవించుకోవడం సంతృప్తిని కలిగించిందని, కవి లెనిన్ శ్రీనివాస్ తెలిపారు.

## కస్తూర్బాగాంధీ బాలికల విద్యాలయంను తనిఖీ చేసిన కలెక్టర్

### స్పెషల్ ఆఫీసర్ సహా ఇరువురికి షోకాజ్ నోటీసులు




నిజామాబాద్, మార్చి 11 :( విజన్ ఆంధ్ర) నవీపేట మండలం మోకన్ పల్లిలో కొనసాగుతున్న కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాన్ని కలెక్టర్ ఇలా త్రిపాఠి బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాలలోని తరగతి గదులను పరిశీలించారు. సిబ్బంది అటెండెన్స్ రిజిస్టర్ లను తనిఖీ చేశారు. నిర్వహణపరమైన లోపాలను గమనించిన కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించిన ఇంచార్జి స్పెషల్ ఆఫీసర్ కవితతో పాటు, బోధనా విధులలో కొనసాగుతున్న రాజశ్రీకి షోకాజ్ నోటీసులు జారీ చేయాలని ఆదేశించారు. బాలికల విద్యాలయాల నిర్వహణలో నిర్లక్ష్యాన్ని ఉపేక్షించబోమని, విద్యార్థినుల భద్రతకు, సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని కలెక్టర్ సూచించారు. ప్రభుత్వం నిర్దేశించిన మెనూ ప్రకారం నాణ్యమైన పౌష్టిక ఆహారాన్ని అందించాలని నిర్వాహకులను ఆదేశించారు. పాఠశాల పరిసరాలు నిశితంగా పరిశీలించిన కలెక్టర్, ఎట్టి పరిస్థితుల్లోనూ బయటి వ్యక్తులు ఏ ఒక్కరిని కూడా లోనికి అనుమతించకూడదని అన్నారు. అనంతరం 10వ తరగతి క్లాస్ రూంను కలెక్టర్ సందర్శించి, విద్యార్థినులకు పాఠాలు బోధించి, పలు ప్రశ్నలు వేస్తూ వారి బోధనా సామర్థ్యాన్ని పరిశీలించారు. చక్కగా చదువుకుని ఆత్మవిశ్వాసంతో పరీక్షలు రాయాలని సూచించారు. ఏవైనా ఇబ్బందులు ఎదురైతే ధైర్యంగా అధికారులకు ఫిర్యాదు చేయాలని, అనారోగ్య సమస్యలు తలెత్తితే నిర్లక్ష్యం చేయవద్దని సూచించారు. విద్యార్థినుల కోసం పాఠశాలలో ఏర్పాటు చేసిన మెడికల్ క్యాంప్ ను కలెక్టర్ పరిశీలించారు. వ్యక్తిగత పరిశుభ్రత, ఆరోగ్య పరిరక్షణ గురించి బాలికలకు వైద్యులు చక్కగా అవగాహన కల్పించడం పట్ల వారిని కలెక్టర్ అభినందించారు. కాగా, కేజీబీవీ పాఠశాల పరిసరాలను పరిశుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని పంచాయతీ కార్యదర్శిని ఆదేశించారు.

## రాజీవ్ గాంధీ ఆడిటోరియం ఆధునీకరణకు చర్యకు చేపట్టాలి

### కలెక్టర్ ఇలా త్రిపాఠి



నిజామాబాద్, మార్చి 11 :( విజన్ ఆంధ్ర) నిజామాబాద్ నగర నడిబొడ్డున గల రాజీవ్ గాంధీ ఆడిటోరియంను ఆధునీకరించేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని కలెక్టర్ ఇలా త్రిపాఠి సంబంధిత అధికారులను ఆదేశించారు. బుధవారం ఆమె రాజీవ్ గాంధీ ఆడిటోరియం, న్యూ అంబేద్కర్ భవన్ లను సందర్శించారు. ఆడిటోరియం హాల్, పరిసరాలను నిశితంగా పరిశీలించారు. సంస్కృతిక కార్యక్రమాలు, సదస్సులు, సమావేశాలు నిర్వహించేందుకు ఆడిటోరియం అనువైనదిగా ఉన్నందున, దీనిని పూర్తి స్థాయిలో మరమ్మతులు చేయించి ఆధునీకరించాలని కలెక్టర్ సూచించారు. ఎయిర్ కండిషన్ సదుపాయం సైతం అందుబాటులో ఉండేలా చూడాలన్నారు. ఆధునీకరణ పనులకు అయ్యే అంచనా వ్యయం, అందుబాటులో ఉన్న నిధులు తదితర సమగ్ర వివరాలతో ప్రతిపాదనలు పంపాలని నగర పాలక సంస్థ కమిషనర్ దిలీప్ కుమార్ ను ఆదేశించారు. ఆడిటోరియంను అనుకుని పక్కనే ఉన్న న్యూ అంబేద్కర్ భవన్ ను కూడా మరమ్మతులు చేయించి, సరైన విధంగా నిర్వహణ జరిగేలా పర్యవేక్షణ చేయాలన్నారు. శిక్షణ కార్యక్రమం కోసం వేదికల పరిశీలనకాగా, ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులకు ఈ నెల 12న ఒక రోజు శిక్షణ కార్యక్రమం నిర్వహించనున్న నేపథ్యంలో కలెక్టర్ ఇలా త్రిపాఠి పలు వేదికలను పరిశీలించారు. న్యూ అంబేద్కర్ భవన్, రాజీవ్ గాంధీ ఆడిటోరియంతో పాటు అమృతా గార్డెన్ లను సందర్శించి అందుబాటులో ఉన్న సదుపాయాలను పరిశీలించారు. నూతనంగా ఎన్నికైన మున్సిపల్ కార్పోరేషన్ మేయర్లు, చైర్ పర్సన్ లు, కౌన్సిలర్లు, గ్రామ పంచాయతీల సర్పంచ్ లకు ఉదయం నుండి సాయంత్రం వరకు శిక్షణ కార్యక్రమం కొనసాగనున్న దృష్ట్యా అనువైన వేదికలను ఎంపిక చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. కలెక్టర్ వెంట నగర పాలక సంస్థ కమిషనర్ దిలీప్ కుమార్, డీ.పీ.ఓ శ్రీనివాస్ రావు తదితరులు ఉన్నారు.

# విద్యాసంస్థ పరువు తీసేలా వ్యవహరిస్తే ఉపేక్షించం, గురుకుల ఉపాధ్యాయులు బాధ్యతగా విధులు నిర్వహించాలి: జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్.



నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (విజన్ ఆంధ్ర): మార్చ్ 11వెల్దండ మండల కేంద్రంలోని తెలంగాణసాంఘిక సంక్షేమ, గిరిజన బాలికల గురుకుల పాఠశాలలను జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. సాంఘిక గురుకుల పాఠశాలలో బాలికలతో కలిసి సహపంక్తి మధ్యాహ్న భోజనం చేశారు. తప్పనిసరిగా ప్రభుత్వం అందించిన కామన్ డైట్ మెనూ తప్పనిసరిగా పాటించాలని వండిన ఆహారపదార్థాలు ప్రతి ఒక్కరికి కడుపునిండా పెట్టాలని సిబ్బందిని ఆదేశించారు. స్టోర్ లో సరుకులు చెక్ చేశారు. నాణ్యమైన ఆహార పదార్థాలను మాత్రమే వాడాలని సూచించారు. విద్యార్థులతోఆప్యాయంగాపలకరించి ఆహారం ఎలా ఉంది, రుచిగాఉందా అని అడిగి తెలుసుకున్నారు. ఈ తనిఖీ సందర్భంగా పాఠశాలలో బోధన విధానం, విద్యార్థుల సౌకర్యాలు, భౌతిక వసతులు, క్రమశిక్షణ మరియు నిర్వహణ పరిస్థితులను వివరంగా పరిశీలించారు. అంతకుముందు జిల్లా కలెక్టర్ ఉపాధ్యాయులతోమాట్లాడుతూ. గురుకులాలఉపాధ్యాయులు తమ బాధ్యతలను నిబద్ధతగా నిర్వర్తించి, విద్యార్థుల విద్యా అభ్యున్నతికి మాత్రమే కృషి చేయాలని,విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని ఎవరికి ఇబ్బందులుకలిగించకూడదని, సంస్థ, పాఠశాల పరువు తీసేలా లేదా ప్రతిష్ఠకు భంగం కలిగించే విధంగా ఎవరూ వ్యవహరించరాదు అని కలెక్టర్ హెచ్చరించారు. గురుకులాల్లో ఏమైనా సమస్యలు ఉంటే, వాటిని తక్షణమే ఉన్నతాధికారులు, లేదాతనదృష్టికితీసుకురావాలని, సంబంధిత అధికారులు వాటిని పరిష్కరించడానికి కృషి చేస్తారనితెలిపారు. ఉపాధ్యాయులు విద్యార్థుల విద్యా, వ్యక్తిత్వ, నైతిక అభివృద్ధికి మరింత కృషి చేయాలని, గురుకులాల్లో క్రమశిక్షణ, నాణ్యతా ప్రమాణాలను పాటించాలని కలెక్టర్ప్రత్యేకంగాఉపాధ్యాయులకు హితవు పలికారు. ఉపాధ్యాయుల అంతర్గత విభేదాల కారణంగా విద్యాసంస్థల పరువు తీయకూడదు అని కలెక్టర్ తీవ్రంగా హెచ్చరించారు. విద్యార్థులకు ఇబ్బందులు ఎదురయ్యే విషయాలను ఎవ్వరూ కల్పించిన ఉపేక్షించబడును కలెక్టర్ స్పష్టం చేశారు. ఇటీవల కేజీబీవీ లో జరిగిన ఘటనలపై కొంతమందిని ఉద్యోగం నుండి శాశ్వతంగా టర్మినేషన్ చేయడం జరిగిందని స్పష్టం చేశారు. సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలి తప్ప రోడ్డుపైకి విద్యార్థులను పంపడమేమిటని కలెక్టర్ ఉపాధ్యాయులను ప్రశ్నించారు. సమస్యలు ఉంటే బయట పరిష్కరించుకోండి పాఠశాలలో సమస్యలు సృష్టించి విద్యార్థులకు ఆటంకం కలిగించొద్దని కలెక్టర్ ఆదేశించారు. ఇకపై ఇలాంటి విషయాలపై సహించబోమని కలెక్టర్తెలిపారు. విద్యార్థులకు పరీక్షలు కొనసాగుతున్నందున వారివిద్యాభ్యాసంపైఉపాధ్యాయులుదృష్టిపెట్టాలనిసూచించారు. జిల్లా కలెక్టర్ వెంటే కల్వకుర్తి ఆర్డీవో జనార్ధన్ రెడ్డి, వెల్దండ తహసిల్దార్ కార్తీక్ కుమార్, వెల్దండ ఎంపీడీవో కృష్ణయ్య తదితరులు ఉన్నారు .

## వేదిస్తున్న మహావీర్ ఫైనాన్స్ పై చర్యలు తీసుకోవాలి

### –జై ఇండియన్ లారీ ఓనర్స్ అసోసియేషన్ జాతీయ అధ్యక్షులు ముస్తఫా అంబేద్కర్



హైదరాబాద్, మార్చి 11 (విజన్ ఆంధ్ర) : ఫైనాన్సర్ వేధింపుల నుంచి లారీ ఓనర్ కు రక్షణ కల్పించాలని జై ఇండియన్ లారీ ఓనర్స్ అసోసియేషన్ జాతీయ అధ్యక్షులు ముస్తఫా అంబేద్కర్ రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఆయన మాట్లాడుతూ బాకీ ఉన్న ఫైనాన్స్ డబ్బులు కట్టి తమ లారీ నెంబర్ టీఎస్ 02 యూసీ 6066 లారీని విడిపించి తీసుకెళ్లేందు మహావీర్ ఫైనాన్స్ కరీంనగర్ బ్రాంచ్ కు వెళ్ళగా అక్కడ సిబ్బంది బకాయి డబ్బులు తీసుకోకపోగా దురుసుగా మాట్లాడుతూ బాధిత లారీ ఓనర్ దంపతులు సరిత–రామచంద్రం లను బెదిరింపులకు గురి చేశారాని ఆరోపించారు. ఆల్ ఇండియా హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ కౌన్సిల్ జాతీయ లీగల్ అడ్వైజర్ మెహబూబ్ భాష తోకలసి ఆయన మాట్లాడుతూ మహావీర్ ఫైనాన్స్ సిబ్బంది గతంలో తన వాహనాన్ని లారీ ఓనర్ కి చెప్పకుండా, ఎలాంటి ముందస్తు నోటీసు ఇవ్వకుండా దొంగతనంగా లారీ ఎత్తుకుపోయారని ఆరోపించారు. తాము చాలా రోజులు వెతకగా 6 నెలల తర్వాత మహావీర్ ఫైనాన్స్ వాళ్ళు తీసుకువెళ్లారని తెలిసిందన్నారు. డబ్బులు కడతాం మా వాహనం మాకు ఇవ్వండని చెప్పినా సరే ఇవ్వకుండా మానసికంగా వేధించారాని ఆరోపించారు. మంగళవారం లారీ ఓనర్ రామచంద్రం వెళ్లి లారీ ఇవ్వాలని అడిగితే ఫైనాన్స్ వారు భయభ్రాంతులకు గురి చేస్తూ ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆరోపించారు. మా పరువు పోయే విధంగా చేస్తే తామకు చావే శరణ్యం అని బాధితులు చెప్పగా చనిపోతే మీ మీద ఉన్న ఇన్సూరెన్స్ డబ్బులు తీసుకుంటాం అని ఇష్టం వచ్చినట్లు మాట్లాడారని ఆరోపించారు. తమ లారీ తమకు ఇవ్వండని, అర్జీ పెట్టుకున్నప్పటికీ సిబ్బంది ఆ అర్జీని తిరస్కరించారని అన్నారు. లారీ ఓనర్లతో ఏం మాట్లాడినా తెలియకూడదని ఫైనాన్స్ ఆఫీసులో సీసీ కెమెరాలు కూడా ఏర్పాటు చేయకుండా అసభ్యకరంగా ప్రవర్తిస్తున్నారని ఆరోపించారు.

# జన గణన విధులను పక్కాగా నిర్వహించాలి

### శిక్షణ తరగతుల్లో కలెక్టర్ ఇలా త్రిపాఠి ఉద్బోధ



నిజామాబాద్, మార్చ్ 11 :(విజన్ ఆంధ్ర) జన గణన విధులను పక్కాగా నిర్వహించాలని, అప్పుడే ఆయా వర్గాల ప్రజలకు భవిష్యత్తులో కల్పించాల్సిన మౌలిక సదుపాయాలు, అమలు చేయాల్సిన సంక్షేమ పథకాలపై ప్రభుత్వం ఒక అవగాహనకు వచ్చి కార్యాచరణను అమలు చేసేందుకు ఆస్కారం ఉంటుందని కలెక్టర్ ఇలా త్రిపాఠి సూచించారు. సెన్సెస్ 2027 ను పురస్కరించుకుని జనాభా లెక్కల సేకరణ ప్రక్రియలో భాగస్వాములు అయ్యే తహసిల్దార్లకు, సంబంధిత శాఖల అధికారులకు బుధవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని సమావేశ మందిరంలో శిక్షణ తరగతులు ఏర్పాటు చేశారు. ఈ నెల 13వరకు మూడు రోజుల పాటు ఈ శిక్షణ కొనసాగనుండగా, హైదరాబాద్ నుండి వచ్చిన మాస్టర్ ట్రైనర్ అవగాహన కల్పిస్తున్నారు. జనాభా గణన కోసం ఎలా సన్నద్ధం కావాలి, సాంకేతిక పరిజ్ఞానం వినియోగం తదితర అంశాల గురించి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన కలెక్టర్ మాట్లాడుతూ, 2011 లో చివరిసారి జనాభా గణన జరిగిందని గుర్తు చేశారు. వాస్తవానికి 2021 లో ఈ ప్రక్రియను చేపట్టాల్సి ఉండగా, కరోనా తీవ్రత వల్ల నిర్వహించలేదని అన్నారు. ప్రస్తుతం సాంకేతికతను వినియోగిస్తూ, డిజిటల్ విధానంలో జనాభా లెక్కల సేకరణ జరిపేందుకు ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. తొలి దశలో నివాస గృహాలతో పాటు అన్ని రకాల కట్టడాలు, కుటుంబ వివరాలను సేకరించడం జరుగుతుందని, రెండవ విడతలో వ్యక్తిగత వివరాలు సేకరించాల్సి ఉంటుందన్నారు. దేశంలోనే తొలిసారి పూర్తిగా డిజిటల్ విధానం ద్వారా జన గణన జరపాల్సి ఉంటుందన్నారు. ఇప్పటికే గతేడాది నల్గొండ జిల్లా తిప్పర్తి, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పినపాక మండలాల్లో ప్రయోగాత్మకంగా కుటుంబ, ఇళ్ళ వివరాల సేకరణ ప్రక్రియను విజయవంతంగా నిర్వహించారని కలెక్టర్ గుర్తు చేశారు. జన గణనలో ప్రతి ఒక్కరు భాగస్వాములై వాస్తవ వివరాలు వెల్లడించాలని సూచించారు. ఏ ఒక్కరి వివరాలు సైతం ఎక్కడ కూడా బయటికి వెల్లడి కావని, నేరుగా సర్వర్ లో నిక్షిప్తం అయ్యేలా సాంకేతికతను వినియోగిస్తున్నారని అన్నారు. ఈసారి సెల్ఫ్ డిక్లరేషన్ ఎంతో ముఖ్యమని, అధికారులు, ఎన్యుమరేటర్లు సమన్వయంతో పని చేయాలని సూచించారు. చార్జ్ ఆఫీసర్లు ప్రతిరోజూ జన గణన ప్రక్రియను సమీక్షించాలని, తాము కూడా రోజువారీగా పర్యవేక్షణ జరుపుతామని అన్నారు. అందుబాటులో ఉన్న సిబ్బందితో నిర్దేశిత గడువు లోపు జనాభా లెక్కల సేకరణ ప్రక్రియను మెరుగైన రీతిలో పూర్తి చేసేలా సన్నద్ధం చేయాలన్నారు. ప్రణాళికల రూపకల్పన, అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ పథకాల రూపకల్పనకు దోహదపడే జన గణన ప్రక్రియను నిబద్ధత, అంకితభావంతో నిర్వహించాలని కలెక్టర్ హితవు పలికారు. ఈ కార్యక్రమంలో బోధన్, ఆర్మూర్ సబ్ కలెక్టర్లు వికాస్ మహతో, అభిగ్యాన్ మాల్వియ, నిజామాబాద్ ఆర్డీఓ రాజేంద్రకుమార్ తదితరులు పాల్గొన్నారు.

## కోహెడ మండలం లోని మండలం పాఠశాలను అంగన్వాడి కేంద్రాన్ని తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్



సిద్ధిపేట జిల్లా ప్రతినిధి 11 మార్చి సిద్దిపేట జిల్లా కేంద్రంలో గలకోహెడ మండలంలోని శనిగరం గ్రామంలో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల మరియు అంగన్వాడి కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ కె హైమావతి ఆకస్మికంగా సందర్శించి మధ్యాహ్న భోజనప్రక్రియనుక్షేత్రస్థాయి లోపరిశీలించారు. అన్నం, గుడ్డు, పాలకూర పప్పు, మిక్స్ వెజిటేబుల్ కర్రీ లను పరిశీలించారు. పాలకూర పప్పు పలుచగా ఉండటం చూసి అసహనం వ్యక్తం చేశారు. మీ ఇంట్లో పాలకూర పప్పు ఇంత పల్చగా వండుతారా అని వంట సిబ్బందిపై మండి పడ్డారు. మెనూ పాటిస్తున్న కూరలు నాణ్యతతో ఉండాలని ఇష్టానుసారంగా ఏదో మొక్కుబడిగా వంట చేస్తే సహించేది లేదని హెచ్చరించారు. పాఠశాల విద్యార్థులకు మంచి పోషక విలువలు కలిగిన ఆహారాన్ని అందించడం కోసమే ప్రభుత్వం మధ్యాహ్న భోజనంలో పలు రకాల కూరగాయలను కూడిన భోజనాన్ని పెడుతుందని మధ్యాహ్నం భోజన లక్ష్యాన్ని ప్రతి ఒక్కరూ పాటించాలని విధుల్లో అలసత్వం ప్రదర్శిస్తే కఠిన చర్యలుతప్పవనిహెచ్చరించారు. అంగన్వాడీలో పిల్లలకు గర్భిణీ స్త్రీలకు బలవర్ధకమైన ఆహారాన్ని పెట్టాలని ఆకుకూరల్లో మునగా ఆకు వాడాలని అంగన్వాడీ టీచర్ ను ఆదేశించారు. పిల్లలతో ఆప్యాయంగా పలకరిస్తూ ఏం తిన్నారు భోజనం ఎలా ఉందనీ అడగ్గ గుడ్డు అన్నం తిన్నామని పిల్లలు కలెక్టర్ కి తెలిపారు. అనంతరం మండలంలోని తంగళ్లపల్లి గ్రామం లో గల కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాన్ని జిల్లా కలెక్టర్ సందర్శించి మధ్యాహ్న భోజన ప్రక్రియను పరిశీలించారు. ఆహార పదార్థాలు తనికి చేస్తూ రోజు కామన్ డైట్ మెనూపాటిస్తూరుచికరంగా వండాలని, విద్యార్థులకు భోజనం, వసతి, చదువు విషయం లో ఎలాంటి లోటుపాట్లు లేకుండా చూసుకోవాలని ప్రిన్సిపల్ ను ఆదేశించారు.

## సంచార జాతుల సమగ్ర సర్వే పుస్తకాన్ని ఆవిష్కరించిన మేయర్ కోలగని శ్రీనివాస్



కరీంనగర్(విజన్ ఆంధ్ర) మార్చ్ 11,సంచార జాతులు, సమగ్ర సర్వే, సంచార , అర్ధసంచార , విముక్త జాతుల ఆర్థిక సామాజిక స్థితిగతుల అధ్యయనంపై రూపొందించిన పుస్తకాన్ని బుధవారం రోజున కరీంనగర్లో మేయర్ కోలగని శ్రీనివాస్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మేయర్ కోలగని శ్రీనివాస్ మాట్లాడుతూ దేశంలోనే మొదటి సారి సంచార జాతుల పై తెలంగాణ లో సామాజిక సమరసతా వేదిక సమగ్ర సర్వే నిర్వహించడం అభినందనీయమన్నారు. ఈ సందర్భంగా సామాజిక సమరత బాధ్యులు మాట్లాడుతూఅక్టోబర్ 26 నుండి డిసెంబర్ 31 వరకు తెలంగాణలోని 29 జిల్లాల్లో 33 తెగల వారిని సమరత కార్యకర్తలు కలిశారని, 1450 కుటుంబాల వద్దకు 70 మందికి పైగా సమరసతా కార్యకర్తలు వెళ్లి 7000 మందికి పైగా కుటుంబ సభ్యుల వివరాలను సేకరించారని తెలిపారు. ముఖ్యంగా ఈ సందర్భంగా ఆర్థిక,సామాజిక, సాంస్కృతిక అంశాలతో పాటు 25 కి పైగా విషయాలను ప్రశ్నావళిగా రూపొందించడం జరిగిందన్నారు. వాటి ఆధారంగా సేకరించిన సమాధానాలతో పారదర్శకమైన గణంకాలతో మ్యాప్ లు,గ్రాఫ్స్ తో , 136 పేజీలతో కలర్ బొమ్మలతో కూడిన ఒక పుస్తకం ప్రచురించటం జరిగిందని వివరించారు. దీని వల్ల అటు ప్రభుత్వానికి,ప్రజా ప్రతినిధులు, ప్రభుత్వ యంత్రాంగం,విశ్వ విద్యాలయాల కులపతులు,ఆచార్యులకు, సివిల్స్ ప్రిపేర్ అయ్యే విద్యార్థులకు,ఇటు సేవా కార్యక్రమాలు చేసే స్వచ్ఛంద సేవా సంస్థలకు,సామాజిక కార్యకర్తలకు ఎంతో ప్రయోజనం కలుగుతుందన్నారు. ప్రధానంగాస్వాతంత్ర్యం పొంది ఇన్నేళ్ళైనా సంచార జాతులు రాజ్యాంగ ఫలాలు అందక,బిక్కు బిక్కుమని బ్రతుకులు ఈడుస్తున్న దీన,దుఖితులు ఇంకా ఈ సమాజంలో వున్నారనే సత్యం అందరికీ బోధ పడుతుందన్నారు. పక్కా ఇళ్ళు,చదువు,వైద్యం, టాయిలెట్స్,విద్యుత్,ఉద్యోగాలు,మంచి నీళ్లు, ప్రభుత్వ పథకాలు,కుల సర్టిఫికెట్స్,ఆధార్ కార్డులు మొదలైనవి అందక జీవిస్తున్న ఈ వర్గాల వారి కోసం సమరసతా వేదిక అండగా నిలుస్తుందన్నారు. అటు పాలకులు ఇటు సభ్య సమాజం ఈ వర్గాల వారిని తోటి భారతీయులుగా భావించి,వారి అభ్యున్నతికి ఉపయోగపడే సూచనలు,సలహాలు అందించే విధంగా ఈ పుస్తకం తెలుగులో,ఇంగ్లీష్ భాషలలో ప్రచురించడం జరిగిందని తెలిపారు.ఇట్టి కార్యక్రమం లో సామజిక సమరసత వేదిక జిల్లా అధ్యక్షులు తుమ్మల రమేష్ రెడ్డి,తెలంగాణ ప్రాంత కార్యదర్శి పుల్లూరి రామారావు,బోయిని పురుషోత్తం,కనికరం లక్ష్మణ్,ఉండేటిశ్రీకాంత్,దావు సంతోష్ కుమార్ సమరసత సభ్యులు పాల్గొన్నారు.

## పేదల పాలిట వరంగా ముఖ్యమంత్రి సహాయనిధి

**బాధిత కుటుంబానికి రూ.5,00,000/-ల ఎల్ఓసి కాపీని అందజేసిన ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు**



హన్మకొండ సుబేదారి లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం నందు హన్మకొండ జిల్లా హసన్పర్తి మండల పరిధిలోని అర్వపల్లి గ్రామానికి చెందిన మంచాల కమల అనారోగ్య సమస్యతో బాధపడుతున్న నేపథ్యంలో అతనికి చికిత్స కోసం ముఖ్యమంత్రి సహాయనిధి ( సి ఏం ఆర్ ఎఫ్ ) నుంచి మంజూరైన రూ.5,00,000/- (ఐదు లక్షల రూపాయలు) విలువైన ఎల్ ఓ సి కాపీని వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే, కేఆర్ నాగరాజు బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు..ఈ ఎల్ ఓ సి ద్వారా హైదరాబాద్ నిమ్స్ ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందేందుకు అవసరమైన ఏర్పాట్లు చేసినట్లు ఎమ్మెల్యే తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం నిరుపేదల వైద్య అవసరాల విషయంలో అన్ని విధాలుగా అండగా నిలుస్తుందని, స్థానిక శాసనసభ్యుడిగా తన దృష్టికి వచ్చే ప్రతి అనారోగ్య సమస్యపై తన వంతు సహాయ సహకారాలు అందించేందుకు కృషి చేస్తానని పేర్కొన్నారు...అలాగే వర్ధన్నపేట నియోజకవర్గ ప్రజలకు ఆయన విజ్ఞప్తి చేస్తూ, లక్షల రూపాయలు ఖర్చయ్యే ప్రైవేట్ ఆసుపత్రుల చికిత్సలకు వెళ్లి అప్పుల పాలుకాకుండా, ప్రభుత్వ నిమ్స్ వంటి ఆసుపత్రుల్లో తాను అందించే ఎల్ ఓ సి ల ద్వారా ఉచితంగా మెరుగైన వైద్యం పొందాలని సూచించారు...ఈ సందర్భంగా బాధితురాలు మంచాల కమల కుటుంబ సభ్యులు, ఆపద్కాలంలో అండగా నిలిచిన ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు కి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేస్తూ తమ కృతజ్ఞతాభావాన్ని వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో హసన్పర్తి మండల పార్టీ అధ్యక్షుడు పోరెడ్డి మహేందర్ రెడ్డి, యూత్ నాయకులు జట్టి యుగేందర్ తో పాటు తదితరులు పాల్గొన్నారు...

## దగ్ధం అయినా ఈత వనం

**సుమారు ఆరువందల ఈత చెట్లు దగ్ధం**

**నిందితులపైన కఠిన చర్యలు తీసుకుంటాం సీఐ హనుమంతు**



ఆత్మకూర్(ఎం) మార్చ్ 11(విజన్ ఆంధ్ర)పల్లెర్ల గ్రామ గౌడ సంఘానికి చెందిన ఐదు ఎకరాల భూమిలో ఉన్న సుమారు ఆరువందల ఈత చెట్లు పూర్తి గా దగ్ధం అయినాయి గౌడ కులస్థులు తమ భూమిలో ఈత కల్లు తీయడానికి చెట్లను పెంచుతున్నారు వారి కులవృత్తితో కల్లు గీసి బతికే వాళ్ళు వారి ఈత వనంలో గుర్తు తెలియని వ్యక్తులు మంట పెట్టి చెట్లను పూర్తిగా దగ్ధం చేశారు.సీఐ హనుమంతు ఈత చెట్లను పరిశీలించి తగలబడడానికి కారణమైన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు. గౌడ సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పరీక్షల వేళ..సిద్ధమయ్యేదేలా...!

**చదవడమే ముఖ్యం కాదు, చదివింది**
**ఎలా రాశామన్నదే ముఖ్యం**
**రాత బాగుంటే మార్కులు మన వెంటే**



ఉమ్మడి నల్లగొండ జిల్లా బ్యూరో,మార్చ్11,(విజన్ ఆంధ్ర)ఈ నెల 14 నుండి పదో తరగతి వార్షిక పరీక్షలు ప్రారంభమవుతున్నాయి.ఇప్పటికే ప్రాక్టీస్,ప్రీ ఫైనల్ పరీక్షలు జరిగాయి.అయితే పరీక్షలు దగ్గర పడుతున్న కొద్దీ,విద్యార్థులు కొంత ఒత్తిడి, ఆందోళన చికాకు చెందటం సహజమే.ఇవి పరిమితి మించితే మాత్రం ఇబ్బందే.చదివింది అన్నది ముఖ్యం కాదు ఎలా రాశామన్నదే ముఖ్యం.సన్నద్ధత ఎంత బాగున్నప్పటికీ సరైన జవాబులు రాస్తేనే కదా మెరుగైన ఫలితాలు పొందగలిగేది.ఇందుకోసం కొన్ని మెలుకువలు, సూచనలు పాటించాలి.పరీక్షలు అనేవి.ఒక విషయం పట్ల మనకు ఉన్న అవగాహనను కొలిచే సాధనాలు.ఉత్తీర్ణత సాధిస్తానా? మంచి మార్కులు వస్తాయా?,ఆశించిన గ్రేడ్ దక్కుతుందా,కోరినన్ని మార్పులు వస్తాయా?...ఇలా చాలా ఆలోచనలతో విద్యార్థులు సతమతమవుతారు. ముందుగా భయం,దాంతో ఏకాగ్రత తగ్గిపోవడం,నిద్ర సరిగా పట్టకపోవడం,మొత్తానికి పరీక్ష రోజు అనుకున్నట్లుగా ప్రతిభ చూపలేకపోవడం జరుగుతుంది.ఇదంతా సాధారణ విషయమే. వీటన్నిటికీ బాగా కష్టపడి చదివే తెలివైన విద్యార్థులూ అతీతం కాదు.ఏదైనా ఒక విషయంలో ప్రతిభ చూపించాలంటే దాని పట్ల అసలు కంగారు లేకపోయినా లేదా అది బాగా ఎక్కువైనా ఫలితం తారుమారు అవుతుంది. అందువల్ల పరీక్షల పట్ల విద్యార్థులు ఏమాత్రం భయపడకూడదు.పాఠ్యపుస్తకమే కీలకం..ప్రశ్నా జవాబు రూపంలో చదువొద్దు. ముందునుంచి పాఠ్యాంశాల వారిగా పూర్తిగా చదవాలి.. దీనితో పాఠాన్ని అర్థం చేసుకోవడం వీలవుతుంది.ప్రశ్న ఏ విధంగా అడిగినా తడబాటు లేకుండా సమాధానం రాయగలరు.అందుకే పాఠాన్ని చదివిన తర్వాతే ప్రశ్నలు -సమాధానాలు సాధన చేయాలి.ఇలా పాఠ్యపుస్తకం మొత్తం చదవడం వల్ల ప్రశ్న,సమాధానం పూర్వపారాలు బాగా తెలుస్తాయి గుర్తుంచుకోవడం సులభం అవుతుందిముఖ్యమైన సూచనలు సలహాలుసాధారణంగా పరీక్షల సమయంలో బాగా చదివే స్నేహితులతో కలిసి చర్చ పద్ధతిలో చదవడం వల్ల వేగంగా నేర్చుకోవచ్చు. సందేహాలను నివృత్తి చేసుకోవచ్చు.ఎక్కువ కాలం జ్ఞాపకం ఉంచుకోవచ్చు. అట్లని ఎక్కువగా సమయాన్ని స్నేహితులతో గడపరాదుమాదిరి ప్రశ్నాపత్రాలు ప్రాక్టీస్ చేయాలి. దీనివల్ల మనం రాసే వేగం, సమయం పట్ల అవగాహన కలుగుతుంది. రాసేటప్పుడు విరామ చిహ్నాలు పాటిస్తూ అందంగా రాయడం అనే సాధన మొదటి లక్ష్యం కావాలిపరీక్షల సమయంలో కొత్త విషయాల జోలికి వెళ్ళవద్దు. ఇప్పటివరకు చదివిన, రాసిన అంశాలనే మళ్లీ మళ్లీ చదవాలిపరీక్షల కాలంలో ఎక్కువగా టీవీలు చూడవద్దు. మొబైల్ వాడవద్దు. అవి ఏకాగ్రతను దెబ్బతిస్తాయి.పరీక్షలు అంటే భయపడేవారు ఉపాధ్యాయుల, మానసిక నిపుణుల సలహాలు తీసుకోవాలి.పరీక్షల సన్నద్ధత కోసం ప్రణాళిక రూపొందించుకుని చదవాలి.ఏ ప్రశ్నకు ఎన్ని మార్కులు ఉన్నాయో అంచనా వేసుకుని ప్రశ్నకు తగ్గ సమాధానమే రాయాల్సి ఉంటుందిపరీక్షలలో చేతిరాత అత్యంత ముఖ్యం.దిద్దే వారికి అర్థమయ్యేలా ఉండాలి. పదాలు, వాక్యాలు, పేరాల మధ్య తగినంత దూరం పాటించాలి. కొట్టివేత్తలు చేయకూడదు.గంటల కొద్దీ వరసగా చదవకుండా ప్రతి అరగంటకు ఒకసారి ఐదు లేదా పది నిమిషాలు విశ్రాంతి తీసుకోవాలి. ఎవరికి నచ్చిన సమయంలో వారు చదువుకోవాలి. వేకువజామున లేచి చదవడం మంచిది.విద్యార్థులు కాలాన్ని దృష్టిలో పెట్టుకొని ఆరోగ్యంగా ఉండాలి. జంక్ ఫుడ్, కూల్ డ్రింక్స్ జోలికి వెళ్లకుండా నీరు,మజ్జిగ వంటి ద్రవాలు తాగడం,కూరగాయల భోజనం తినడం మంచిది. తగినంత నిద్ర పోవాలి. ఆహారం,ఆరోగ్యం విషయంలో తగిన జాగ్రత్తలు పాటించాలి.సమయపాలన పాటిస్తూ పరీక్ష కేంద్రానికి అరగంట ముందే చేరుకోవాలి.తగిన జాగ్రత్తలు, సూచనలు పాటిస్తే ఫలితాలు సాధించడం సులభం అవుతుంది.కోమటిరెడ్డి బుచ్చిరెడ్డిఆంగ్ల ఉపాధ్యాయుడు,చిన్న మాదారం ఉన్నత పాఠశాల.నల్గొండ.

## ప్రజలకు అందించే తాగునీరు పూర్తిగా శుద్ధితో సురక్షితంగా ఉండేలా చర్యలు తీసుకోవాలి

**రానున్న వేసవిలో త్రాగునీటి సమస్య తలెత్తకుండా చర్యలు చేపట్టాలి**

**జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్**



నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (విజన్ ఆంధ్ర): మార్చ్ 11ప్రజల ఆరోగ్య జీవన ప్రమాణాలు మెరుగుపడేలా గ్రామాలు, పట్టణాల్లో నివసించే ప్రజలకు మిషన్ భగీరథ ద్వారా ప్రతిరోజూ అందించే త్రాగునీరు సురక్షితంగా ఉండేలా పూర్తిస్థాయిలో శుద్ధి చేసి సరఫరా చేయాలని జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ సంబంధిత అధికారులను ఆదేశించారు.ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా బుధవారం కల్వకుర్తి పట్టణంలోని మిషన్ భగీరథ గ్రిడ్ ఆధ్వర్యంలో కొనసాగుతున్న 60 ఎమ్ఎల్డీ సామర్థ్యం గల నీటి శుద్ధి కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ సందర్శించారు. ఈ సందర్భంగా త్రాగునీటి శుద్ధి ప్రక్రియ, నీటి శుద్ధి కేంద్రం పనితీరును సమగ్రంగా కలెక్టర్ పరిశీలించారు.నీటి శుద్ధి కేంద్రంలో నిర్వహిస్తున్న నీటి నాణ్యత పరీక్షలను కలెక్టర్ పరిశీలించి అధికారులతో వివరాలు తెలుసుకున్నారు. శుద్ధి ప్రక్రియలో పాటిస్తున్న విధానాలు, నీటి నిల్వ ట్యాంకులు, ఫిల్టరేషన్ వ్యవస్థ, ల్యాబ్లో నిర్వహిస్తున్న పరీక్షల సామర్థ్యం తదితర అంశాలపై కలెక్టర్ అధికారులతో చర్చించారు. నీటి నాణ్యతపై ఎప్పటికప్పుడు పరీక్షలు నిర్వహిస్తూ ప్రజలకు అందే త్రాగునీరు పూర్తిగా సురక్షితంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు.ఈ సందర్భంగా కలెక్టర్మాట్లాడుతూ.త్రాగునీటి శుద్ధి ప్రక్రియను నిరంతరం పర్యవేక్షిస్తూ నీటి నాణ్యతపై ప్రత్యేక దృష్టి పెట్టాలని తెలిపారు. ప్రజలకు అందించే త్రాగునీరు పరిశుభ్రంగా ఉండేలా తగిన చర్యలు తీసుకోవాలని, ఎక్కడైనా సమస్యలు తలెత్తితే వెంటనే పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ప్రజల ఆరోగ్యం దృష్ట్యా త్రాగునీటి సరఫరాలో ఎలాంటి నిర్లక్ష్యం ఉండకూడదని స్పష్టం చేశారు.ప్రతిరోజూ నిర్వహించే నీటి పరీక్షల నివేదికలను క్రమం తప్పకుండా నమోదు చేసి భద్రపరచాలని కలెక్టర్ సూచించారు.అలాగే రానున్న వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకుని త్రాగునీటి కొరత తలెత్తకుండా ముందస్తు ప్రణాళికలు సిద్ధం చేసి అవసరమైన చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశించారు.కల్వకుర్తిలోని 60 ఎమ్ఎల్డీ సామర్థ్యం గల ఈ నీటి శుద్ధి కేంద్రం ద్వారా ప్రతిరోజూ కల్వకుర్తి మరియు అచ్చంపేట నియోజకవర్గాల్లోని సుమారు 460 గ్రామాలకు, అలాగే కల్వకుర్తి మున్సిపాలిటీకి రోజుకు సుమారు 50 మిలియన్ లీటర్ల త్రాగునీరు సరఫరా చేస్తున్నట్లు అధికారులు జిల్లా కలెక్టర్కు వివరించారు.ఈకార్యక్రమంలో కల్వకుర్తి ఆర్డీవో జనార్దన్ రెడ్డి, కల్వకుర్తి మున్సిపల్ చైర్ పర్సన్ బృంగి రత్నమాల, వైస్ చైర్మన్ షానవాజ్ ఖాన్, కల్వకుర్తి మున్సిపల్ కమిషనర్ అహ్మద్ హుస్సేన్, మిషన్ భగీరథ ఏఈ సంతోష్, తాహసిల్దార్ ఇతర అధికారులు సంబంధిత శాఖల అధికారులు, మిషన్ భగీరథ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## హెచ్ టిపత్తివిత్తనాలుసాగుచేసిన విక్రయించినకఠినచర్యలు

ఊట్కూర్, మార్చి 11 ( విజన్ ఆంధ్ర) నకిలీ పత్తి విత్తనాలు హెచ్టి పత్తి సాగుచేసిన విత్తనాలు విక్రయించిన కొనుగోలు చేసిన కఠిన చర్యలు తప్పవని ఊట్కూర్ మండల వ్యవసాయ శాఖ అధికారి గణేష్ రెడ్డి హెచ్చరించారు. బుధవారంఊట్కూర్ మండల పరిధిలోని రైతు వేదిక భవనంలో ఆత్మ కార్యక్రమంలో భాగంగా రైతులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఏవో మాట్లాడుతూ హెచ్ టి పత్తి విత్తనాలు సాగు చేసేందుకు విక్రయించేందుకు మన దేశంలో అనుమతి లేదని అన్నారు. రైతులు పత్తి విత్తనాలు కొనుగోలు చేసే సమయంలో విధిగా జాగ్రత్తలు పాటించాలని లూజు విత్తనాలు కొనుగోలు చేయొద్దన్నారు. విత్తనాలు కొనుగోలు చేస్తే విధిగా రసీదు పొందాలని ప్రభుత్వం అనుమతి పొందిన లైసెన్సు ఉన్న ఆదికృత డీలర్ల వద్ద విత్తనాలు కొన్ని రోజులు చేయాలని సూచించారు. ప్రభుత్వ అనుమతి లేని జిల్లింగ్ మిల్లు లూజు పత్తి విత్తనాలు విక్రయించిన కొనుగోలు చేసిన చట్ట ప్రకారం చర్య తీసుకుంటామనిఅన్నారు. రైతులు వ్యవసాయ శాఖ అధికారుల సలహాలు సూచనల మేరకు పంటలు సాగు చేయాలని నకిలీ పత్తి విత్తనాలు విక్రయించేందుకు దళారీలు గ్రామాల్లోకి వస్తే వ్యవసాయ శాఖ అధికారులకు సమాచారం ఇవ్వాలని సమాచారం ఇచ్చిన వారి పేర్లు గోప్యంగా ఉంచుతామన్నారు. అనంతరం అమీన్ పూర్ క్లస్టర్ పరిధిలో ఎన్ ఎం ఎన్ ఎన్ఎఫ్ పథకం కింద ఎంపిక కావడంతో క్యాలెండర్ ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ నాగేష్ ఉపసర్పంచ్ రవీందర్ రెడ్డి ఏఈఓ రజిత మాజీ ఎంపీటీసీ అనిత శేఖర్ రెడ్డి నాయకులు మొగల్ రెడ్డి ఎండి రఫీ తదితరులు పాల్గొన్నారు.

## న్యాయం జరుగుతుందనే నమ్మకాన్ని బాధితుల్లో కలిగించాలి

**జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్**
**... ఆన్ సైట్ ఎఫ్ఐఆర్ నమోదు విధానాన్ని అమలు చేయాలి.**
**...గ్రామాల్లో విజిబుల్ పోలీసింగ్ పెంచాలి**
**...మాదకద్రవ్యాలు, రోడ్డు ప్రమాదాలు, సైబర్ నేరాలపై ప్రజలకు అవగాహన కల్పించాలి.**
**...నారాయణపేట రూరల్ పోలీస్ స్టేషన్ను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ.**



నారాయణపేట మార్చి 11( విజన్ ఆంధ్ర) పోలీస్ స్టేషన్కు వచ్చే బాధితులకు న్యాయం జరుగుతుందనే నమ్మకాన్ని కలిగించాలని వారికి పోలీసులంటే భరోసా భద్రత కలిగేలా సమర్థవంతంగా పనిచేయాలని ఎస్పీ తెలిపారు. బుధవారం జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ నారాయణపేట రూరల్ పోలీస్ స్టేషన్ను ఆకస్మికంగా తనిఖీలి చేశారు. ఈ సందర్భంగా స్టేషన్ పరిసరాలు, రిసెప్షన్, స్టేషన్ రికార్డులు, నమోదు వుతున్న కేసుల వివరాలు పరిశీలించారు.కేసుల దర్యాప్తులో అలసత్వం వహించవద్దని, కేసు నమోదు అయిన వెంటనే బాధితులకు రిసిప్ట్ ఎఫ్ఐఆర్ కాపీ తప్పనిసరిగా ఇవ్వాలని సూచించారు. ఘటనలపై సమాచారం అందిన వెంటనే బాధితుల వద్దకు వెళ్లి ఆన్సైట్ ఎఫ్ఐఆర్ చేయాలని ఆదేశించారు.ప్రజల ఫిర్యాదులపై వెంటనే స్పందిస్తూ ఎల్లప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉండాలని తెలిపారు. డయల్-100 కాల్స్కు బ్లూ కోల్ట్, పెట్రో కార్ సిబ్బంది వెంటనే స్పందించి సంఘటనా స్థలానికి చేరుకోవాలని సూచించారు.స్టేషన్ పరిధిలో విజిబుల్ పోలీసింగ్ పెంచుతూ గ్రామాలను తరచూ సందర్శించాలని, పాత నేరస్థులపై నిఘా ఉంచాలని, నేరాలు ఎక్కువగా జరిగే ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని అన్నారు. ప్రజలతో సత్సంబంధాలు కొనసాగిస్తూ ముఖ్యంగా యువతకు మాదకద్రవ్యాలు, ట్రాఫిక్ నియమాలు, సైబర్ నేరాల నివారణపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు.
అదేవిధంగా అక్రమ ఇసుక రవాణా, పిడిఎఫ్ మత్తు పదార్థాల అక్రమ రవాణాను అరికట్టేందుకు ప్రత్యేక డ్రైవ్ నిర్వహించి వాహనాల తనిఖీలు ముమ్మరం చేయాలని ఆదేశించారు. పోలీస్ శాఖ ఉపయోగిస్తున్న నూతన టెక్నాలజీపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని సిబ్బందికి సూచించారు. పోలీస్టేషన్ను పరిశుభ్రంగా ఉంచుకుంటూ క్రమశిక్షణతో విధులు నిర్వర్తించాలని, స్టేషన్ పరిధిలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అప్రమత్తంగా ఉండాలని ఎస్పీ తెలిపారు.ఈ తనిఖీల్లో నారాయణపేట రూరల్ ఎస్ఐ రాముడు మరియు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## జిల్లా కలెక్టర్ ని మర్యాద పూర్వకంగా కలిసిన

**ఏఐసిసి కార్యదర్శి డాక్టర్ ఎస్ ఏ సంపత్ కుమార్**



గద్వాల మార్చి 11 (విజన్ ఆంధ్ర)జోగులాంబ గద్వాల జిల్లా కలెక్టర్ గా ఇటీవల బాధ్యతలు స్వీకరించిన రిజ్వాన్ భాషా షేక్ ని ఏఐసిసి కార్యదర్శి అలంపూర్ మాజీ ఎమ్మెల్యే డాక్టర్ ఎస్ ఏ సంపత్ కుమార్ మర్యాదపూర్వకంగా కలిసి శాలువా కప్పి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో జోగులాంబ గద్వాల జిల్లా కాంగ్రెస్ నాయకులు, అలంపూర్ మార్కెట్ కమిటీ చైర్మెన్ దొడ్డప్ప, వైస్ చైర్మన్ కుమార్, ఐజ మున్సిపాలిటీ కౌన్సిలర్లు, మాస్టర్ శేక్షావల్లి ఆచారీ, ఫర్విన్ తబస్సుమ్, మహబూబ్ పాషా, సంతోషమ్మ మైనర్ బాబు, జెమిని మద్దిలేటి, యుగంధర్, రాధా చిన్నికృష్ణ, సులోచనమ్మ, సర్పంచులు , రాజ్ కుమార్, మధు నాయుడు, జిల్లా మైనార్టీ సెల్ నాయకులు ఇసాక్, జిల్లా ఓబీసీ సెల్ నాయకులు నల్లారెడ్డి, మాజీ జడ్పిటిసి మద్దిలేటి మాజీ సింగిల్ విండో చైర్మన్ సంకపురం రాముడు, జిల్లా మహిళా అధ్యక్షురాలు నాగశిరోమణి, మండల అధ్యక్షులు ఉండవల్లి గోపాల్ కూడా కలిసి కలెక్టర్ కి శుభాకాంక్షలు తెలియజేశారు.

## ఈవీఎం గోదాం వద్ద అప్రమత్తంగా ఉండాలి

**-- ఈవీఎం గోదాశీను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా**



మహబూబ్ నగర్ ఉమ్మడి జిల్లా బ్యూరో మార్చి 11 విజన్ ఆంధ్ర రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఆదేశాల ప్రకారం జిల్లా కలెక్టర్ కార్యాలయం ఆవరణలో ఉన్న ఈవీఎం గోదాశీను త్రైమాసిక తనిఖీలో భాగంగా బుధవారం జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా రాజకీయ పార్టీ ప్రతినిధిలతో కలసి పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా మాట్లాడుతూ ఎన్నికల సంఘం మార్గనిర్దేశాల మేరకు ఎప్పటికప్పుడు ఈవిఎం, వివిప్యాట్ గోదాంను తనిఖీచేసి సమగ్ర నివేదికను పంపిస్తున్నట్లు తెలిపారు. ఈవిఎం ల రక్షణ భద్రతకు సంబంధించిన ఏర్పాట్ల గురించి సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. ఈవిఎం గోదాం వద్ద విధులు నిర్వహిస్తున్న పోలీస్ గార్డులు నిరంతరం అప్రమత్తంగా ఉండాలని సూచించారు. సీసీ ఫుటేజ్ ల గదుల పనితీరు ఏర్పాట్లను పర్యవేక్షించారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ సి.ఈ.ఓ ,రాష్ట్ర ఈ.వి.యం.నోడల్ ఆఫీసర్ బి.హరి సింగ్ అడిషనల్ కలెక్టర్ రెవిన్యూ జీ.ఎల్.బి హరిప్రియ, ఆర్డీవో నవీన్,ఎన్నికల డి.టి.జఫర్,రాజకీయ పార్టీల ప్రతినిదులు ఎన్నికల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## హోటల్స్,రెస్టారెంట్లలు నాణ్యతను పాటించాలి

**హోటల్స్ రెస్టారెంట్లలో తనిఖీలను ముమ్మరం చేస్తాం.**

**మున్సిపల్ కమిషనర్ ఎల్. మల్లేశం**

ప్రజా పాలన-ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ ప్రణాళిక 99 రోజుల కార్యక్రమములో భాగంగా మున్సిపల్ కమీషనర్ ఎల్.మల్లేశం గారి ఆదేశముల మేరకు బుధవారం చండూరు మున్సిపాలిటీ పరిధిలోని హోటల్స్,రెస్టారెంట్లు,టిఫిన్ సెంటర్స్,బేకరి షాపులపై తనిఖి చేపట్టారు.ఈ తనిఖిలో నాణ్యత పాటించకుండా,సింగల్ యూస్ ప్లాస్టిక్ కవర్లతో షాపుల యాజమానులు వ్యాపారం నిర్వహించడం జరుగుతుందని మున్సిపల్ కమిషనర్ ఎల్ మల్లేశం తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తనిఖిలో నాణ్యత పాటించని,సింగల్ యూస్ ప్లాస్టిక్ కవర్ల ను వినియోగిస్తున్న హోటల్స్, రెస్టారెంట్లు,టిఫిన్ సెంటర్స్,బేకరిల షాపుల యాజమనుదారులకు రూ.7వేల 500 లు జరిమానాను విధించారు.హోటల్స్,రెస్టారెంట్లలో నాణ్యతను పాటించాలని,ఏ రోజుకు ఆ రోజు వంటలు చేయాలని,ఫ్రిజ్జుల్లో నిలువ ఉంచిన చికెన్,మటన్, వండిన కూరలను వాడరాదని, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని అన్నారు.ఇకనుండి మున్సిపాలిటీ లో ఉన్న అన్ని రెస్టారెంట్లు, హోటల్స్,టిఫిన్ సెంటర్లు, బేకరీలకు తనిఖీలు ముమ్మరం చేస్తామని తెలిపారు.ఈ తనిఖిలో వార్డ్ అధికారులు జి.శ్రీరాములు,బి.సాయిరాం, ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ ఎమ్.అరవింద్ రెడ్డి,బిల్ కల్లెక్టర్స్ జి.మహేష్,జి.రమేష్,పి.మంజుల ఉన్నారు.

విజన్ ఆంధ్ర
తెలుగు దినపత్రిక


# తీర్థయాత్రలకు రైల్వే శాఖ ప్రత్యేక ప్యాకేజీ

## -- ప్యాకేజీ బ్రోచర్లు విడుదల చేసిన ఐ ఆర్ సి టి సి టూరిజం అసిస్టెంట్ మేనేజర్ పి వి వెంకటేష్

మహబూబ్ నగర్ ఉమ్మడి జిల్లా బ్యూరో మార్చి 11 విజన్ ఆంధ్ర తీర్థ యాత్రలకు వెళ్ళే వారికోసం రైల్వే శాఖ ప్రత్యేక "భారత్ గౌరవ్ టూరిస్ట్ రైళ్లను అందుబాటులోకి తీసుకొచ్చిందని ఐ ఆర్ సి టి సి టూరిజం అసిస్టెంట్ మేనేజర్ టీవీ వెంకటేష్ తెలిపారు. తెలుగు రాష్ట్రాల ప్రజల కోసం ఏప్రిల్ 28 వ తేదీ నుండి జూన్ 12వ తేదీ లలో 4 ప్రత్యేక ప్యాకేజీలను "భారత్ గౌరవ్ టూరిస్ట్ రైలు" ద్వారా హైదరాబాద్ నుండి ప్రారంభిస్తున్నట్లు ×=జుజ టూరిజం అసిస్టెంట్ మేనేజర్ పి.వి. వెంకటేష్ తెలిపారు. యాత్రకి సంబందించిన వివరాలు వెల్లడించారు. ప్యాకేజీ వివరాలిల ఉన్నాయి. అయోధ్య-కాశీ: బైద్యనాథ్ ధామ్ దర్శన్ యాత్ర (రాజ్గదీ+56):లి పూరి కోణార్క్-బైద్యనాథ్ ధామ్ - వారణాసి అయోధ్య ప్రయాగరాజ్. ఈ యాత్ర ఏప్రిల్ 28వ తేదీన ప్రారంభమై మే 7 వ తేదీ వరకు ఉంటుంది. దీనికి ఒక్కొకరికి సాధారణ టికెట్టు ధర 16,700/-3 ఏసీ ధర 26,100/- 2 ఏసీ ధర 34,100/- ఉంటుంది. ఈ యాత్ర సికింద్రాబాద్ నుంచి ప్రారంభమై కాజీపేట, వరంగల్, ఖమ్మం, విజయవాడ, గుడివాడ, భీమవరం, తణుకు, నిడదవోలు, రాజమండ్రి, సామర్లకోట, తుని,దువ్వాడ, పెందుర్తి, విజయనగరం మీదుగా వెళ్తుంది.

లిహరిద్వార్-మాతా వైష్ణోదేవి- రిషికేష్-యాత్ర: (రాజ్గదీ+57):లి మధుర-బృందావనం-మాతా వైష్ణోదేవి-హరిద్వార్- రిషికేశ్. ఈ యాత్ర మే 12వ తేదీన ప్రరంభమై మే 21వ తేదీ వరకు ఉంటుంది. దీనికి ఒక్కొకరికి సాధారణ టికెట్టు ధర 16,500/- 3 ఏసీ ధర 25,700/- 2 ఏసీ ధర 33,400/- ఉంటుంది. ఈ యాత్ర సికింద్రాబాద్ ప్రారంభమై భువనగిరి, జనగాం, కాజీపేట, పెద్దపల్లి, మంచిర్యాల్ , బెల్లంపల్లి, సిర్పూర్ కాగజ్ నగర్, బల్లర్ష, వార్దా & నాగ్పూర్ మీదుగా వెళ్తుంది.



లిఅరుణాచలం - చిదంబరంతో దివ్య దక్షిణ యాత్ర : (రాజ్గదీ+58):లి తిరువణ్ణామలై శిఅరుణాచలంరి - రామేశ్వరం - మధురై - కన్యాకుమారి - త్రిచి - తంజావూరు - చిదంబరం. ఈ యాత్ర మే 24 వ తేదీన ప్రారంభమై మే 31 వ తేదీ వరకు ఉంటుంది. దీనికి ఒక్కొకరికి సాధారణ టికెట్టు ధర 14,500/-, 3 ఏసీ ధర 21,700/- , 2 ఏసీ ధర 27,900/- ఉంటుంది. ఈ యాత్ర సికింద్రాబాద్ ప్రారంభమై జనగాం, కాజీపేట, వరంగల్, మహబూబాబాద్, ఖమ్మం, మధిర, విజయవాడ, తెనాలి, ఒంగోలు, నెల్లూరు, గూడూరు, రేణిగుంట మీదుగా వెళ్తుంది.

లిబైద్యనాథ్ ధామ్‌తో అయోధ్య కాశీ పుణ్య క్షేత్ర యాత్ర - యమునా నది పుష్కరాలు ప్రత్యేకం : (రాజ్గదీ+59):లి పూరి - కోణార్క్ - బైద్యనాథ్ ధామ్ - వారణాసి - అయోధ్య - ప్రయాగరాజ్. ఈ యాత్ర జూన్ 03 వ తేదీన ప్రారంభమై జూన్ 12 వ తేదీ వరకు ఉంటుంది. దీనికి ఒక్కొకరికి సాధారణ టికెట్టు ధర 16,700/-, 3 ఏసీ ధర 26,100/- , 2 ఏసీ ధర 34,100/- ఉంటుంది. ఈ యాత్ర సికింద్రాబాద్ ప్రారంభమై కాజీపేట, వరంగల్, ఖమ్మం, విజయవాడ, గుడివాడ, భీమవరం టౌన్, తణుకు, నిడదవోలు, రాజమండ్రి, సామర్లకోట, తుని, దువ్వాడ, పెందుర్తి, విజయనగరం మీదుగా వెళ్తుంది. రైలు, బస్సు, హెదీటల్, అన్ని భోజనాలు (ఉదయం అల్పాహారం, భోజనం మరియు రాత్ర భోజనం), వాటర్ బాటిల్ మరియు టూర్ ఎస్కాట్ సేవలతో సందర్శనా స్థలాలు, ప్రయాణ బీమా. కోచ్ కి ఒక సెక్యూరిటీ గార్డ్ అలాగే రైలు లో సీసీ కెమెరాలతో కూడిన భద్రత ఉంటుందని తెలియజేశారు. టికెట్ బుక్ చేసుకోవాలి అనుకునే వారు వివరాలకు 9701360701, 9281030733, 9281030734, 9281030744, 9281030759 లకు సంప్రదించాలని. మరిన్ని వివరాలకు ఋఋఋ.అతీ్ఙ్ఞిశిబతీఅం౦.ఎశీఎ వెబ్సైట్ ని సంప్రదించాలని తెలిపారు.

వేసవికాలం ప్రత్యేక హైదరాబాద్ నుంచి దేశీయ విమాన ప్యాకేజీలు,కాశ్మీర్: 5రాత్రులు/6రోజులు (ఏప్రిల్:3,10,14,23) టికెట్టు ధర: =ం. 42,590/-. కాశి ▪ అయోధ్య: 6రాత్రులు/7రోజులు (ఏప్రిల్:02) టికెట్టు ధర: =ం. 35,550/-. గుజరాత్: 7రాత్రులు/8రోజులు (ఏప్రిల్:03) టికెట్టు ధర: =ం. 35,600 /- .కర్ణాటక: 5రాత్రులు/6రోజులు (ఏప్రిల్:11) టికెట్టు ధర: =ం. 34,900 /- .హరిద్వార్ ▪ రుషికేశ్: 5రాత్రులు/6రోజులు (ఏప్రిల్:18) టికెట్టు ధర: =ం. 36,000 /-. చార్ ధామ్: 10రాత్రులు/11రోజులు (మే:18) టికెట్టు ధర: =ం. 74,430/- , లడఖ్: 6రాత్రులు/7రోజులు (టూర్ డేట్: మే:10) టికెట్టు ధర: =ం. 61,880 /,అండమాన్: 5రాత్రులు/6రోజులు (టూర్ డేట్: ఏప్రిల్:21) టికెట్టు ధర: =ం. 46,950 /-,భారత్ గౌరవ్ , దేశీయ విమాన ప్యాకేజీపై ౫జ వర్తిస్తుందిహైదరాబాద్ నుంచి అంతర్జాతీయ విమాన ప్యాకేజీలు,నేపాల్: 6రాత్రులు/7రోజులు (టూర్ డేట్: ఏప్రిల్:16) టికెట్టు ధర: =ం. 55,700/-,థాయిలాండ్: 4రాత్రులు/5 రోజులు (టూర్ డేట్: ఏప్రిల్:24) టికెట్టు ధర =ం. 53,800/-,శ్రీలంక: 5రాత్రులు/6రోజులు (టూర్ డేట్: మే:14) టికెట్టు ధర: =ం. 62,750/-,యూరోప్: 13రాత్రులు/14రోజులు (టూర్ డేట్: మే:24) టికెట్టు ధర: =ం. 4,41,650/-ప్యాకేజీలు ఉన్నాయని తెలిపారు

# అగ్ని ప్రమాదాలపై విద్యార్థులకు అవగాహన సదస్సు



జన్నారం,మార్చ్11(విజన్ ఆంధ్ర) : అగ్ని ప్రమా దాలపై విద్యార్థులకు అగ్నిమాపక కేంద్రాధికారి శ్రీనివాస్ అవగాహన సదస్సు నిర్వహించారు. తె లంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 99 రోజుల ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగం గా బుధవారం రోజున జన్నారం మండలకేంద్రంలో ని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, అదేవిధంగా ఐ టీఐ కళాశాలలోని విద్యార్థులకు అగ్ని ప్రమాదాలు జరిగినప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, అదేవి ధంగా విద్యుత్ ప్రమాదాలు, ఎల్ పీజీ గ్యాస్ ప్రమా దాలు జరుగకుండ ముందస్తుగా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అగ్నిమాపక కేంద్రాధికారి శ్రీనివాస్ అవ గాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎంఇఓ విజ య్ కుమార్, ఐటీఐ ప్రిన్సిపాల్ రాములు, అగ్నిమా పక సిబ్బంది సతీష్, వినోద్, ప్రశాంత్, కళ్యాణ్ తది తరులు పాల్గొన్నారు.

# ఎఫ్ ఎల్ ఎన్ ప్రతిభ లో సత్తా చాటిన యాదవ నగర్ (గొల్లగూడెం) చిట్టితల్లి యశ్విత

## యశ్విత కు శుభాశీస్సులు కలిపి, ఉపాధ్యాయులను అభినందించిన గ్రామ ప్రజలు



జూలూరుపాడు మార్చి 11 (విజన్ ఆంధ్ర) జూలూరుపాడు మండలం బేతాళపాడు గ్రామ పంచాయతీ లో యాదవనగర్(గొల్లగూడెం) ఎం పీ పీ ఎస్ పాఠశాలలో 3 వ తరగతి చదువుతున్న బత్తుల నరేష్ ల కూతురు యస్విత ఎఫ్ ఎల్ ఎన్ బల మేల 2.శీ తెలంగాణ విద్యాశాఖ ఆధ్వర్యంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా లో కార్యక్రమం నిర్వహించారు. ఈ విషయాన్ని గొల్లగూడెం ఎం పీ పీ ఎస్ పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు మధు ఉ పాధ్యాయుల ప్రోత్సాహంతో ప్రాథమిక అక్షరాస్యత మరియు సంఖ్య శాస్త్రం అవగాహన సామాజిక కార్యక్రమం లో లైబ్రరీ విభాగంలో పాల్గొన్న జూలూరుపాడు మండలం యాదవ నగర్ పాఠశాల బత్తుల యశ్విత భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని ద్వితీయ స్థానం సంపాదించి అటు తల్లిదండ్రుల ఇటు పాఠశాల ఉపాధ్యాయుల మరియు గ్రామ ప్రజలు మన్నలను పొందింది. విద్యార్థిని యశ్విత కు ఆశీస్సులు తెలిపి గ్రామం ప్రజలు ఉపాధ్యాయుల కృషి అట్టుదల పట్ల ప్రశంసించారు. యాదవ నగర్ (గొల్లగూడెం) ఎం పీ పీ ఎస్ పాఠశాల కు జిల్లా స్థాయిలో కీర్తీ ప్రతిష్ట తెచ్చిన ఉపాధ్యాయులు ఇద్దరికీ అభినందన తెలిపి సన్మానించారు. ఈ కార్యక్రమం లో గ్రామ ఉప సర్పంచ్ బత్తుల అశోక్ కుమార్ , పాఠశాల చైర్మన్ మద్దిబోయిన రాంబాబు , మద్దిబోయిన వెంకమారావు, మద్దిబోయిన గోపాలరావు విజన్ ఆంధ్ర జూలూరుపాడు మండల రిపోర్టర్ పనిత మార్కు పాల్గొన్నారు.

# జనరల్ ఆసుపత్రిలో పారిశుద్ధ్య సేవలు కార్యక్రమాలను తనిఖీ చేసిన అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్



మహబూబ్ నగర్ ఉమ్మడి జిల్లా బ్యూరో మార్చి 11 విజన్ ఆంధ్ర జిల్లా కేంద్రంలో ని జనరల్ ఆసుపత్రికి జిల్లా అదనపు కలెక్టర్ బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ కార్యక్రమం ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమం లో భాగంగా జిల్లా కేంద్రం లో ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో పారిశుద్ధ్య సేవలను ఇంచార్జి స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్ నగర పాలక సంస్థ కమిషనర్ రామానుజుల రెడ్డి తో కలిసితనిఖీ చేశారు. ఆస్పత్రిలో పబ్లిక్ టాయిలెట్ ల ను సందర్శించి టాయిలెట్ నిర్వహణ పై సిబ్బంది కి సూచనలు చేశారు. మహబూబ్ నగర్ పట్టణం లో పరిశుభ్రత కార్యక్రమం లో పాల్గొన్న మేయర్,డిప్యూటీ మేయర్,కమిషనర్ తర్వాత నగరపాలక సంస్థ డివిజన్ 20,21 లలో నిర్వహించిన పరిశుభ్రత కార్యక్రమాలను నగర పాలక సంస్థ మేయర్,డిప్యూటీ మేయర్,కమిషనర్ లు పాల్గొన్నారు డివిజన్ 11 లో సరస్వతి శిశు మందిర్ పాఠశాలలో ట్రీస్ ఫర్ ఉమెన్స్(ూఎతీబ ఎఱ్ప్రతీు )ప్రోగ్రాం లో భాగంగా మేయర్ జి.మమత, డిప్యూటీ మేయర్ సురేందర్ రెడ్డి,కమిషనర్ రామానుజుల రెడ్డిలు మొక్కలు నాటడం నాటారు. తర్వాత కమిషనర్ రామానుజుల రెడ్డి,ఫుడ్ సెక్యూరిటీ సేఫ్టీ ఆఫీసర్ తోని కలిసి హోటల్స్ , రెస్టారెంట్ లు తనిఖీ చేశారు. అట్టి తనిఖీ లో భాగంగా హోటల్స్ లో కిచెన్లన్నీ పరిశుభ్రంగా ఉండాలని సూచించడం జరిగింది. కార్పొరేటర్స్, కళాశాల విద్యార్థులు, ఆఫీస్ సిబ్బంది,చీజజ విద్యార్థులు , సీనియర్ సిటిజెన్, ప్రజలు పాల్గొన్నారు

# నిబంధనలకు విరుద్ధంగా సుబాబుల్ లోడు ఆందోళనలో గ్రామస్తులు.

## నిబంధనలకు విరుద్ధంగా లోడు కనిపిస్తే రవాణా పూర్తిగా ఆపేస్తాం అన్న ప్రజలు

జూలూరుపాడు మార్చి 12 జూలూరుపాడు మండలం గుండ్లరేవు గ్రామం నుండి బేతాళ పాడు మీదుగా పడమట నరసాపురం వెళ్లే సుబాబుల్ లోడు నిబంధనలకు విరుద్ధంగా 11 కెవి వైర్లు సైతం లెక్కచేయకుండా తిరుగుతున్న వైనం ఆందోళన చెందుతున్న గ్రామస్తులు బెతలపాడు బొడ్రాయి సెంటర్లో హైట్ లోడుతో వస్తున్న లారీ 11 కెవి వైర్లకు ఆనుకొని వస్తున్నందున బేతాళపాడు ప్రజలు ప్రజలు అడ్డుకొని ఆందోళన చేశారు 11 కెవి వైర్లకు ఆనుకొని ఉన్నందున నిబంధనలకు విరుద్ధంగా రోడ్డుపై తిరిగే లారీని ఇకపై తిరగనివ్వం అని గ్రామస్తులు లారీ డ్రైవర్ను ఓనర్ కు చెప్పమన్నట్లు హెచ్చరించారు. ఇది ఆఖరిసారిగా చెబుతున్నట్లు గ్రామ ప్రజలు తమ వాదనను చూపించారు మరోసారి ఇలా నిబంధనలకు విరుద్ధంగా కనిపిస్తే సుబాబుల్ లోడు లారీ రవాణాను పూర్తిగా నిలిపివేస్తామని ప్రజలు నిరసన వ్యక్తం చేశారు.

# మహిళల అభ్యున్నతికి కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట

## -టీఎన్జిఓస్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు

## -పాల్గొన్న రూరల్ ఎమ్మెల్యే డా. ఆర్. భూపతి రెడ్డి



నిజామాబాద్, మార్చ్ 11:( విజన్ ఆంధ్ర)ఆడపిల్లలను ఉన్నతంగా చదివించినప్పుడే సంపూర్ణ మహిళా సాధికారిత సాధ్యమవుతుందని ఆ దిశగా కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకు సాగుతుందని నిజామాబాద్ రూరల్ నియోజకవర్గ ఎమ్మెల్యే డా. ఆర్. భూపతి రెడ్డి పేర్కొన్నారు. టీఎన్జిఓస్ జిల్లా శాఖ అధ్యక్షులు నాశెట్టి సుమన్ కుమారు నేతృత్వంలో బుధవారం స్థానిక సంఘ భవనంలో ఏర్పాటు చేసిన అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకల్లో రూరల్ ఎమ్మెల్యే డా. ఆర్. భూపతి రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. అంతకుముందు కార్యక్రమానికి విచ్చేసిన ఎమ్మెల్యే ను సంఘం నాయకులు పూల మొక్కను అందజేసి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా టీఎన్జిఓస్ సంఘం ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి చేపడుతున్న కార్యక్రమాలను ఎమ్మెల్యే ప్రత్యేకంగా అభినందించారు. అనంతరం కార్యక్రమ అతిథిగా పాల్గొన్న నగర మేయర్ ఉమారాణి దంపతులను శాలువాతో సత్కరించారు. మరోవైపు మహిళా ఉద్యోగులను కూడ ఘనంగా సన్మానించి, ప్రశంస పత్రాలను అందజేశారు. మహిళల అభ్యున్నతికి తమ ప్రభుత్వం కృషి చేస్తుందని స్పష్టం చేశారు. ఇటీవల టీఎన్జిఓస్ నిమిత్తం తన నియోజకవర్గంలో ఎకరం భూమి కేటాయించడం పట్ల టీఎన్జిఓస్ సంఘం వారు ఎమ్మెల్యే కు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. కాగా ఉద్యగుల సౌకర్యార్థం కళ్యాణ మండపం ఏర్పాటు,ఉద్యోగుల రిటైర్మెంట్ బెనిఫిట్లు తదితర అంశాలను విన్నవించగా అందుకు సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే తప్పకుండా సహకరిస్తానని తెలిపారు. రిటైర్మెంట్ బెనిఫిట్స్ విషయంలో ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లేదంతో పాటు అసెంబ్లీ లో ప్రస్తావిస్తానని స్పష్టం చేశారు. అనంతరం ఎమ్మెల్యే డా. ఆర్. భూపతి రెడ్డిని గజమాలతో సన్మానించారు. ఈ మేరకు ఎమ్మెల్యే డా. ఆర్. భూపతి రెడ్డి మాట్లాడుతూ.. ప్రభుత్వాలు సంక్షేమ పథకాలు రూపొందిస్తే..వాటిని క్షేత్రస్థాయిలో అమలు చేయడంలో ఉద్యోగస్తులదే కీలక పాత్ర అన్నారు. కాబట్టి ఉద్యోగస్తులు బాధ్యతాయుతంగా పని చేసి..ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను చివరి లబ్ధిదారునికి అందేలా పనిచేయాలని సూచించారు. ఉద్యోగులు అందరూ తమ తమ పిల్లలను ముఖ్యంగా ఆడపిల్లలను పెళ్లి పేరిట సంకెళ్లు వేయకుండా.. ఉన్నత చదువులు చదివించాలని అప్పుడే మహిళా సాధికారత సాధ్యపడుతుందని తెలిపారు. తన నియోజకవర్గం సుమారు 160కి పైగా మహిళా సంఘ భవనాలు నిర్మించడం జరిగిందని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ ముప్ప గంగారెడ్డి,బ్లాక్ కాంగ్రెస్ రూరల్ మండల అధ్యక్షుడు పోలసాని శ్రీనివాస్,పార్టీ నాయకులు రామచందర్ గౌడ్,అంబర్ సింగ్,డివిజన్ 1 కార్పొరేటర్ అగ్గు బోజన్న, టీఎన్జిఓస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు గైని గంగారాం,రాష్ట్ర కార్యదర్శి పోలా శ్రీనివాస్, జిల్లా సహాయ అధ్యక్షులు నాగిరెడ్డి, ప్రధాన కార్యదర్శి నేతికుంట శేఖర్, మహిళా కార్యవర్గ సభ్యురాలు సునీత,ఇందిరా,గీతారెడ్డి,మంగమ్మ మహిళా ఉద్యోగస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# రామవరం, రుద్రంపూర్‌లో గంజాయి వ్యతిరేక అవగాహన సభలు




కొత్తగూడెం బ్యూరో మార్చి 12(విజన్ ఆంధ్ర)గంజాయి వంటి మత్తు పదార్థాల నిర్మూలన కోసం పోలీసు శాఖ ఆధ్వర్యంలో ప్రజల్లో అవగాహన కల్పించే లక్ష్యంతో ప్రజాపాలన సభలు నిర్వహించనున్నట్లు కొత్తగూడెం2 టౌన్ సీఐ డి. ప్రతాప్ తెలిపారు. గురువారం ఉదయం 11.00 గంటలకు రామవరం గణేష్ చమాన్‌లో గంజాయి వ్యతిరేక ప్రజాపాలన సభ నిర్వహించబడుతుంది. ఈ సభకు హైదరాబాద్ నుండి ఈగిల్ టీమ్ అధికారులు మరియు కొత్తగూడెం డి ఎస్ పి హాజరవుతారు. కార్యక్రమానికిఈ కార్యక్రమానికి రామవరం, నాగయ్య గడ్డ, వనం దాస్ గడ్డ, పంజాబ్ గడ్డ, రాజేందర్ నగర్ బస్తీ, చిట్టి రామవరం, వేణుగోపాల్ స్వామి గుడి, పటేల్ బస్తీ, ఎస్ సి బి నగర్, సి ఆర్ పి క్యాంప్వా ప్రజలు హజరుకావాలని కోరారు. అలాగే ఈ ప్రాంతాలకు చెందిన మొత్తం 6 మంది కార్పొరేటర్లు, ప్రశాంత్ నగర్ , 2 ఇన్‌క్లైన్ బస్తీ , గరిబుపేట గ్రామ పంచాయతీ గ్రామాల ప్రజలు, ప్రజాప్రతినిధులు, మహిళా సంఘాలు, ఆటో యూనియన్ సభ్యులు, అంగన్వాడీ సిబ్బంది, ఆశా వర్కర్లు, స్వచ్ఛంద సంస్థల సభ్యులు పాల్గొనాలని విజ్ఞప్తి చేశారు. సాయంత్రం 5.00 గంటలకు రుద్రంపూర్‌లో మరో గంజాయి వ్యతిరేక ప్రజాపాలన సభ నిర్వహించబడుతుంది. ఈ సభకు హైదరాబాద్ నుండి ఈగిల్ టీమ్ అధికారులు మరియు కొత్తగూడెం డి ఎస్ పి హాజరవుతారు. కార్యక్రమానికి రుద్రంపూర్, పెనగడప, రాంపూర్, అంబేద్కర్ నగర్, గౌతంపూర్, దనబాద్ 3 ఇన్‌క్లైన్ (బేరియం తండా) , 4 ఇన్‌క్లైన్ గ్రామ పంచాయతీ గ్రామాల ప్రజలు, ప్రజాప్రతినిధులు, మహిళా సంఘాలు, ఆటో యూనియన్ సభ్యులు, అంగన్వాడీ, ఆశా వర్కర్లు మరియు స్వచ్ఛంద సంస్థల సభ్యులు పాల్గొనాలని టూ టౌన్ సీఐ కోరారు. గంజాయి వంటి మత్తు పదార్థాల నిర్మూలనలో ప్రజల సహకారం ఎంతో అవసరమని, అందరూ పెద్ద సంఖ్యలో హాజరై అవగాహన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సి ఐ డి. ప్రతాప్ తెలిపారు.

# గ్రీన్ హైడ్రోజన్ ప్రణాళికలపై కేంద్రాన్ని ప్రశ్నించిన ఖమ్మం ఎంపీ



ఖమ్మం బ్యూరో, మార్చి 11 (విజన్ ఆంధ్ర)దేశంలో గ్రీన్ హైడ్రోజన్ ఉ త్పత్తి విస్తరణ, ప్లాంట్ల ఏర్పాటు, పర్యావరణ ప్రభావాలపై ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి లోక్‌సభలో కేంద్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. జాతీయ గ్రీన్ హైడ్రోజన్ మిషన్ విస్తరణకు సంబంధించి పలు అంశాలపై వివరాలు కోరారు. దీనికి కేంద్ర విద్యుత్, కొత్త పునరుత్పాక ఇంధనం శాఖల సహాయ మంత్రి శ్రీపాద్ యశో నాయక్ లిఖితపూర్వక సమాధానమిచ్చారు. జాతీయ గ్రీన్ హైడ్రోజన్ మిషన్ ద్వారా. భారత్‌ను గ్రీన్ హైడ్రోజన్ ఉత్పత్తి, వినియోగం, ఎగుమతుల్లో ప్రపంచ కేంద్రంగా తీర్చిదిద్దే లక్ష్యంతో కేంద్ర ప్రభుత్వం కార్యక్రమాలు అమలు చేస్తోందని తెలిపారు. 2030 నాటికి దేశంలో సంవత్సరానికి 5 మిలియన్ మెట్రిక్ టన్నుల గ్రీన్ హైడ్రోజన్ ఉత్పత్తి సామర్థ్యాన్ని సాధించాలనే లక్ష్యంతో చర్యలుకొనసాగుతున్నామని మంత్రి వివరించారు. పథకం ద్వారా ప్రోత్సాహకాలు'స్ట్రాటజిక్ ఇంటర్వెన్షన్స్ ఫర్ గ్రీన్ హైడ్రోజన్ ట్రాన్సిషన్, కార్యక్రమం కింద గ్రీన్ హైడ్రోజన్ ఉత్పత్తిని ప్రోత్సహించేందుకు ప్రోత్సాహకాలు అందిస్తున్నట్లు తెలిపారు. ఇప్పటికే 18 కంపెనీలకు సంవత్సరానికి 8.62 లక్షల టన్నుల ఉత్పత్తి సామర్థ్యానికి అనుమతులు ఇచ్చినట్లు వెల్లడించారు. లిగ్రీన్ అమోనియా సరఫరా ప్రణాళిక..సౌర శక్తి కార్పొరేషన్ ఆఫ్ ఇండియా ద్వారా దేశవ్యాప్తంగా 13 ఎరువుల యూనిట్లకు సరఫరా చేసే విధంగా సంవత్సరానికి 7.24 లక్షల మెట్రిక్ టన్నుల గ్రీన్ అమోనియా ఉత్పత్తి లక్ష్యాలను నిర్దేశించినట్లు తెలిపారు. గ్రీన్ హైడ్రోజన్ లేదా గ్రీన్ అమోనియా ప్లాంట్ల స్థలాల ఎంపిక ఆయా కంపెనీల వాణిజ్య అవసరాల ఆధారంగా జరుగుతుందని మంత్రి పేర్కొన్నారు. పునరుత్పాదక శక్తితో నీటిని ఎలెక్ట్రోలిసిస్ విధానంలో ఉపయోగించి గ్రీన్ హైడ్రోజన్ లేదా గ్రీన్ అమోనియా తయారు చేసే ప్రామాణిక యూనిట్లకు పర్యావరణ ప్రభావ అంచనా నోటిఫికేషన్2006 ప్రకారం ముందస్తు పర్యావరణ అనుమతి అవసరం లేదని కేంద్ర పర్యావరణ శాఖ స్పష్టం చేసినట్లు తెలిపారు. లిజాతీయ గ్రీన్ హైడ్రోజన్ మిషన్ ప్రధాన లక్ష్యాలుభారత్‌ను గ్రీన్ హైడ్రోజన్ ఉత్పత్తి, వినియోగం, ఎగుమతుల్లో ప్రపంచ కేంద్రంగా తీర్చిదిద్దడం, 2030 నాటికి 5 మిలియన్ మెట్రిక్ టన్నుల ఉత్పత్తి సామర్థ్యం, పునరుత్పాదక శక్తి వినియోగం పెంపు, కార్బన్ ఉద్గారాల తగ్గింపు ఉన్నట్లు కేంద్ర సహాయ మంత్రి వివరించారు.

# 40 డివిజన్ సమస్యలపై ఆరా తీసిన కార్పొరేటర్ పూజిత



మహబూబ్ నగర్ అర్బన్ మార్చి 11 విజన్ ఆంధ్ర మహబూబ్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 40 డివిజన్ పరిధిలోని సమస్యలపై కార్పొరేటర్ పూజిత బుధవారం పర్యటించి ప్రజా సమస్యలపై ఆరా తీశారు. ప్రజా పాలన ప్రగతి పాలన 99 రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా బుధ 40వ డివిజన్ పరిధిలోని అంగన్‌వాడీ కేంద్రాలను సందర్శించారు. ఈ సందర్భంగా అంగన్‌వాడీ కేంద్రాల పరిశుభ్రతను పరిశీలించి, చిన్నారులకు శు భ్రమైన ఆరోగ్యకరమైన వాతావరణం కల్పించే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు కళారంజని, పద్మ, లలిత మరియు ఆయాలు ప్రమీల, సువర్ణ, కమలాభాయి పాల్గొని కేంద్రం నిర్వహణ, పిల్లలకు అందిస్తున్న సేవల గురించి వివరించారు. చిన్నారుల సంక్షేమం కోసం అందరూ కలిసికట్టుగా పనిచేయాలని ఈ సందర్భంగా తెలిపారు. అనంతరం వార్డులోని మున్సిపల్ శానిటేషన్ పరిస్థితులను కూడా పరిశీలించారు. ముఖ్యంగా నాలా క్లీనింగ్ పనులను ప్రత్యక్షంగా పరిశీలించి, వార్డులో పరిశుభ్రతను మెరుగుపరచాలని మున్సిపల్ సిబ్బందికి సూచనలు చేశారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా మురుగునీటి పారుదల సక్రమంగా జరిగేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. వార్డ్ అభివృద్ధి, పరిశుభ్రత మరియు ప్రజల సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తామని ఈ సందర్భంగా తెలిపారు.

# పదివ తరగతి విద్యార్థులకు పరీక్ష ప్యాడ్ లు అందజేత



కల్లూరు,మార్చి11(విజన్ ఆంధ్ర)మండల పరిధిలో పేరువంచ గ్రామ పంచాయితీ లో గల ప్రాథమిక ఉన్నత పాఠశాల లోని పదివ తరగతి విద్యార్థులకు ఘనంగా వీడ్కోలు కార్యక్రమం ప్రధానోపాధ్యాయులు మహమ్మద్ మౌలాలి అధ్యక్షతన నిర్వహించడం జరిగిందిఈకార్యక్రమం లో సర్పంచ్ నిర్మలా మోహన్ రెడ్డి మాట్లాడుతూ పరీక్షలో మంచి మార్కులతో పాస్ కావాలి అని, వంద శాతం పాస్ అయ్యి పేరువంచ స్కూల్ కి మంచి పేరు తీసుకోని రావాలి అని, విద్యార్థులు ఉన్నంత స్థాయికి ఎదగాలని,ఊరుకి మంచి పేరు తేవాలి అని ప్రేరణాత్మక సందేశం అందించారు. అనంతరం సర్పంచ్ కీసర నిర్మలమోహన్ రెడ్డి పదివ తరగతి పరీక్షలు కు హాజరు అయ్యే విద్యార్థుల కు ప్యాడ్ లు,పెన్నులు మరియు ఇతర పరీక్ష సామాగ్రి అందించారు

# మహిళా సంక్షేమానికి మొదటి ప్రాధాన్యత

## రాష్ట్ర కార్మిక, ఉపాధి శిక్షణ, కర్మాగార, గనులు భూగర్భ శాఖ మంత్రి గడ్డం వివేకానంద




మంచిర్యాల జిల్లా ప్రతినిధి మార్చ్ 11,(విజన్ ఆంధ్ర)మహిళా సంక్షేమం, అభివృద్ధికి ప్రభుత్వం మొదటి ప్రాధాన్యత ఇస్తుందని రాష్ట్ర కార్మిక, ఉపాధి శిక్షణ, కర్మాగార, గనులు భూగర్భ శాఖ మంత్రి గడ్డం వివేకానంద అన్నారు. బుధవారం జిల్లాలోని జైపూర్ మండలం ఇందారం గ్రామంలో జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి కిషన్, మండల తహసిల్దార్ వనజా రెడ్డి, మండల పరిషత్ అభివృద్ధి అధికారి సత్యనారాయణ, డి సి సి ప్రతినిధి రఘునాథ్ రెడ్డి లతో కలిసి గ్రామైఖ్య సంఘాల భవనాలకు భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి మాట్లాడుతూ ప్రభుత్వం మహిళల సంక్షేమం, అభివృద్ధికి మొదటి ప్రాధాన్యత ఇస్తుందని తెలిపారు. ఈ క్రమంలో 30 లక్షల రూపాయల వ్యయంతో 3 గ్రామైఖ్య సంఘాల భవన నిర్మాణానికి భూమి పూజ చేయడం జరిగిందని తెలిపారు. చెన్నూరు నియోజకవర్గంలో 3 కోట్ల 50 లక్షల రూపాయలతో 35 భవనాల నిర్మాణానికి చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. స్వయం సహాయక సంఘాల మహిళల ఆర్థిక అభివృద్ధి దిశగా ఇందిరా మహిళా శక్తి పథకం ద్వారా సౌర విద్యుత్ ప్లాంట్, పెట్రోల్ బంకుల నిర్వహణతో పాటు ఇందిరా శక్తి క్యాంటీన్లు, పెరటి కోళ్ల పెంపకం, ఇతర అనేక వ్యాపారాలలో ప్రోత్సహిస్తూ మహిళలను ముందంజలో ఉంచే విధంగా కృషి చేస్తుందని తెలిపారు. మహిళలకు వడ్డీ లేని రుణ సదుపాయం కల్పించి, బ్యాంకు లింకేజీ రుణాల ద్వారా వ్యాపార అభివృద్ధికి తోడ్పాటు అందించడం జరుగుతుందని తెలిపారు. రుణం పొందిన స్వయం సహాయక సంఘాలు సకాలంలో చెల్లించి తిరిగి రుణం పొంది తమ వ్యాపారాలను మరింత అభివృద్ధి చేసుకోవచ్చని తెలిపారు. మహిళలు తాము చేపట్టిన వ్యాపారాలను క్రమ పద్ధతిలో నిర్వహిస్తూ ఆర్థికంగా అభివృద్ధి చెందాలని తెలిపారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, రాయితీ గ్యాస్ సిలిండర్, గృహజ్యోతి పథకం ద్వారా 200 యూనిట్ల ఉచిత విద్యుత్, ఇందిరమ్మ ఇండ్లు వంటి అనేక సంక్షేమ పథకాలు అమలు చేయడం జరుగుతుందని తెలిపారు. జైపూర్ మండలానికి 753 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు కాగా 200 ఇండ్లు స్లాబ్ స్థాయిలో ఉన్నాయని, ఇందిరమ్మ ఇండ్లు మంజూరు కాని అర్హులైన లబ్ధిదారులకు వచ్చే విడతలో అందించడం జరుగుతుందని తెలిపారు. 15 సంవత్సరాల వయసు కలిగిన బాలికలకు ప్రభుత్వం హెచ్ పి వి వ్యాక్సిన్ ఉచితంగా అందిస్తుందని, భవిష్యత్తులో క్యాన్సర్ వ్యాధిని సమూలంగా నిర్మూలించేందుకు అవకాశం ఉంటుందని తెలిపారు. జైపూర్ మండలంలో చేపట్టిన 1 వెయ్యి 250 మెగా వాట్ల పవర్ ప్లాంట్ ద్వారా ఉపాధి అవకాశాలు కల్పించడం జరుగుతుందని, ప్లాంట్ ఏర్పాటులో భాగంగా భూములు కోల్పోయిన పట్టాదారులకు మొదటి ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. అర్హులైన నిరుపేదలకు ప్రభుత్వం నూతన రేషన్ కార్డులు మంజూరు చేసి ప్రజా పంపిణీ వ్యవస్థలో చౌక ధరల దుకాణాల ద్వారా దాదాపు 13 వేల కోట్ల రూపాయలతో రేషన్ కార్డు లబ్ధిదారులకు సన్న బియ్యం పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు. ప్రజలతో చెన్నూర్ నుండి హైదరాబాద్ వరకు బస్సు సర్వీసులను నిర్వహించడం జరుగుతుందని, అదనంగా మరొక బస్సు ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.. అర్హులైన లబ్ధిదారులకు పింఛన్లు అందించేందుకు ప్రభుత్వం చర్యలు చేపడుతుందని, ప్రజా సంక్షేమంలో భాగంగా గ్యారంటీ పథకాలను పూర్తి స్థాయిలో అమలు చేసేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 99 రోజుల ప్రజాపాలన– ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని విజయవంతం చేసే దిశగా ప్రజా ప్రతినిధులు, అధికారుల సమన్వయంతో చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. పారిశుధ్యం, ప్రభుత్వ కార్యాలయాలలో పెండింగ్ లో ఉన్న ఫైళ్ల క్లియరెన్స్, ఆరోగ్యం, అరైవ్ అలైవ్, సంక్షేమం, పిల్లల భద్రత, వ్యవసాయం, విద్య, యువత, మహిళలు, పర్యావరణం తదితర అంశాలపై ప్రణాళికలు అమలు చేయడం జరుగుతుందని తెలిపారు. ప్రతి జిల్లాలోని గ్రామపంచాయతీల సర్పంచ్ లు, మున్సిపల్ కార్పొరేషన్/మున్సిపల్ కార్పొరేటర్లు/కౌన్సిలర్లకు జిల్లా కేంద్రాలలో శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. అనంతరం మండలంలోని 39 మంది కళ్యాణలక్ష్మి /షాదీ ముబారక్ లబ్ధిదారులకు చెక్కులు పంపిణీ చేశారు. నిరుపేద ఆడపడుచులకు వివాహానికి ప్రభుత్వం అండగా నిలుస్తుందని, మండలంలో ఇప్పటివరకు 375 మంది లబ్ధిదారులకు చెక్కులు పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు. **జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ.....**

ఇందిరా మహిళా శక్తి పథకం ద్వారా వ్యాపార రంగాలలో మహిళల భాగస్వామ్యాన్ని ప్రోత్సహిస్తూ మహిళల ఆర్థిక అభివృద్ధికి తోడ్పాటు అందించడం జరుగుతుందని తెలిపారు. స్వయం సహాయక సంఘాల మహిళలు ఎలక్ట్రిక్ బస్సుల ద్వారా అదనపు ఆదాయం పొందే విధంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. గ్రామపంచాయతీలలో కార్యాలయ భవనాల ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నామని, ప్రభుత్వ ఆదేశాల ప్రకారం మహిళా సమాఖ్య భవనాల ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. ప్రభుత్వం విద్య, వైద్య రంగాలకు అధిక ప్రాధాన్యత ఇస్తూ చర్యలు చేపట్టడం జరుగుతుందని, అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీ ఆధ్వర్యంలో అన్ని ప్రభుత్వ పాఠశాలలో సకల సదుపాయాలు కల్పించి విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడం జరుగుతుందని తెలిపారు. ఈ క్రమంలో స్వయం సహాయక సంఘాల మహిళలను భాగస్వామ్యులను చేయడం జరిగిందని, తద్వారా ప్రభుత్వ పాఠశాలలను 3 శాతం విద్యార్థుల సంఖ్య పెంపొందించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామైఖ్య సంఘాల మహిళలు, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ములుగు మున్సిపాలిటీ పాలకవర్గాన్ని సన్మానించిన సామాజిక న్యాయవేదిక వ్యవస్థాపక అధ్యక్షులు యేశ బోయిన సాంబయ్య



ములుగు మార్చి 11;విజన్ ఆంధ్ర ప్రతినిధి.బుధవారం: రిటైర్డ్ ఉద్యోగుల భవనంలో సామాజిక న్యాయవేదిక వ్యవస్థాపక అధ్యక్షులు యాశబోయిన బోయిన సాంబయ్య ఆధ్వర్యంలో గెలిచిన ములుగు మున్సిపాలిటీ పాలకవర్గాన్ని ఘనంగా సన్మానించి వారు మాట్లాడుతూ....తెలంగాణ రాష్ట్ర రాజకీయాలలో మహిళ లు రాణించాలన్నారు. సన్మాన గ్రహీత లు చైర్మెన్ చింత నిప్పుల చంద్రకళ భిక్షపతి , నల్లెళ్ళ స్వాతి భరత్, వైకాని సునీత ఓదెలు (బుల్లెట్ ), బైకానీ అనుష సాగర్ , గండ్ర కోటవాణీ కుమార్ , యాసం వసంత రవి , పద్మ ,కోయిల లక్ష్మి గుంటోజు పావని ,గుగ్గిళ్ళ దివ్య, రేసోజు పద్మ వేణుగోపాలా చారి, గోనెల భరత్, కుతుబుద్దీన్, నవీన్, సిలువేరు సాంబయ్య లున్నారు. సామాజిక న్యాయ వేదిక జిల్లా అధ్యక్షులు బాణాల ప్రభాకర్ రావు ,సికేఎం కళాశాల రిటైర్డ్ ప్రొఫెసర్ డాక్టర్ సాంబయ్య, సామాజిక న్యాయ వేదిక రాష్ట్ర ప్రధాన సలహా దారులు కొమ్మినేని భూపాల్ రావు , మెడికల్ కళాశాల ప్రొఫెసర్ సాకినాల జీవన్ చంద్ర , వడ్డెర న్యాయ రాష్ట్ర అధ్యక్షులు వీరబాబు, విశ్వ బ్రాహ్మణ న్యాయ వేదిక రాష్ట్ర అధ్యక్షులు శృంగారపు భాస్కరా చారి, దామెరుప్పుల మధు స్వామి, నలువాల నర్సయ్య, లంబాడి హక్కుల పోరాట సమితి నాయకులు బాలాజీ బబ్లూ, శ్యామ్ నాయక్, ముదిరాజ్ జిల్లా అధ్యక్షులు మోరే రాజన్న, పద్మశాలిన్యాయ వేదిక జిల్లా నాయకులు రాం మూర్తి ,కందకట్ల సారయ్య, సగర న్యాయ వేదిక జిల్లా అధ్యక్షులు నలువాల నర్సయ్య,సమ్మయ్య ఎమ్మార్పీఎస్ నాయకులు యాకన్నమాదిగ, నటరాజ్ మాదిగ , విశ్వ బ్రాహ్మణ నాయకులు ఎలుకతుర్తి రాజన్న , ఎంబీసీ జిల్లా అధ్యక్షులు బాణాల రాజ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## మహిళలు ప్రతిరంగంలో ముందుండాలి

### కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్



కామారెడ్డి జిల్లా ప్రతినిధి మార్చి 11 (విజన్ఆంధ్ర)అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మహిళలను సన్మానించిన జిల్లా కలెక్టర్ మహిళలు ప్రతిరంగంలో ముందుండాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ అన్నారు.జిల్లా వయోవృద్ధుల, మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జిల్లా మహిళా సాధికారిత కేంద్రం నిర్వహించిన అంతర్జాతీయ మహిళా దినోత్సవ కార్యక్రమం బుధవారం కామారెడ్డి కలెక్టరేట్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అతిథిగా జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ హాజరయ్యారు. ఈ సందర్భంగా మహిళలకు అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేసిన కలెక్టర్ మాట్లాడుతూ మహిళలు స్వతంత్రంగా అభివృద్ధి చెందుతూ ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. మహిళలు ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగి సమాజంలో కీలక పాత్ర పోషించాలని సూచించారు. పురుషులతో సమానంగా మహిళలు విద్య, ఉద్యోగం, ఉపాధి, క్రీడలు తదితర అన్ని రంగాల్లో ముందంజలో ఉన్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర, దేశ స్థాయిలో విద్య, ఉద్యోగం, ఉపాధి, క్రీడా రంగాల్లో, స్వచ్ఛంద సంస్థల కు చెందిన ప్రతిభ కనబరిచిన మహిళలను సన్మానించారు. ఐడీఓసీలోని వివిధ విభాగాలకు చెందిన మహిళల కోసం ఆటలు, పాటలు నిర్వహించి గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు. మొత్తం 150 మంది మహిళలను జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో శాలువాలు, ప్రశంసా పత్రాలతో సన్మానించారు. ఈ సందర్భంగా కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించిన జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారిని, సిబ్బందిని జిల్లా కలెక్టర్ అభినందించారు. సోనియా శంకర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో పేద మహిళలకు స్వయం ఉపాధి పొందేందుకు ఫౌండేషన్ ఆధ్వర్యంలో టైలరింగ్, మగ్గం వర్క్ లో శిక్షణ ఇవ్వడమే కాకుండా, ప్రభుత్వం చేస్తున్న కృషిలో భాగస్వామ్యమై పెద మహిళలకు టైలరింగ్ లో శిక్షణ ఇచ్చిన సోనియా శంకరును అభినందించారు. ఆమెను శాలువాతో సన్మానించి జ్ఞాపకను అందజేశారు. ఈ కార్యక్రమంలో బిచ్కుంద మున్సిపల్ చైర్పర్సన్ సీమా సెట్కార్, వైస్ చైర్మన్ భాగ్యలక్ష్మి, ఐసీడీఎస్ సీడీపీఓలు, సూపర్వైజర్లు, అడిషనల్ డీఆర్డీఓ విజయలక్ష్మి, డీపీఆర్ఓ తిరుమల, సీడబ్ల్యూసీ సభ్యురాలు స్వర్ణలత, జిల్లా మహిళా సాధికారత కేంద్ర సిబ్బంది శారద, తులసి, సౌందర్య, అరుణ్ కుమార్, బాల రక్షాభవన్ అధికారి స్రవంతి, చిల్డ్రన్ హోమ్ సూపరింటెండెంట్ సిబ్బంది, సఖి కేంద్రం సిబ్బంది కవిత తదితరులు పాల్గొన్నారు.

## ప్రైవేట్ ఉపాధ్యాయులకు ప్రొఫెషనల్ టాక్స్ చెల్లించాలి

జన్నారం, మార్చ్ 11 (విజన్ ఆంధ్ర) : జన్నారం మండలంలోని ప్రైవేట్ పాఠశాలల ఉపాధ్యాయు లకు ఆయా పాఠశాలల యాజమాన్యాలు ప్రొఫెష నల్ టాక్స్ చెల్లించాలని ఎంఇఓ సూచించారు. బు ధవారం రోజున మండలకేంద్రంలోని విద్యావనరు ల కేంద్రంలో మండలంలోని ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ ఆదే శాల మేరకు ప్రైవేట్ పాఠశాలల యజమాన్యాలు ఈ నెల 14 లోపు ఉపాధ్యాయులకు ప్రొఫెషనల్ టాక్స్ ను చెల్లించి వివరాలను కార్యాలయంలో అందజేయాలని సూచిం చారు ఈ కార్యక్రమంలో ప్రైవేట్ విద్యా సంస్థల కరస్పాండెంట్లు మధుసూద న్, శ్రీనివాస్, సతీష్ గౌడ్, రవీందర్, కస్తూరి సతీష్ తదితరులు పాల్గొన్నారు..

## రాష్ట్ర పీసీసీ ఎస్సీ సెల్ అధ్యక్షుడి ప్రమాణ స్వీకారం విజయవంతం చేయండి



మహబూబ్ నగర్ రూరల్ మార్చి 11విజన్ ఆంధ్ర టిపిసిసి ఎస్సి సెల్ అధ్యక్షుడిగా ప్రమాణస్వీకారం చేస్తున్న మను కొండూరు ఎమ్మెల్యే సత్యనారాయణ చేస్తున్న ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమాన్ని కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలనితెలంగాణ రాష్ట్ర టీపీసీసీ రాజ సెల్ ఉపాధ్యక్షులు ప్రశాంత్ కోరారు.బుధవారం జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశం లో ఆయన మాట్లాడారు . ఈనెల 12న మధ్యాహ్నము మూడు గంటలకు తెలంగాణ రాష్ట్ర ఎస్సీ డిపార్ట్మెంట్ నూతనంగా ఎన్నుకోబడిన మనుకొండూరు ఎమ్మెల్యే ఖమ్మం పల్లి సత్యనారాయణ రాష్ట్ర టీపీసీసీ ఎస్సీ సెల్ అధ్యక్షునిగా నియమించబడిన సందర్భంగా ప్రమాణస్వీకారం గాంధీభవన్లో మూడు గంటలకు మధ్యాహ్నం నిర్వహించబడుతుందని ఈ కార్యక్రమానికి మండల స్థాయి నుంచి మండలాధ్యక్షుడు పాల్గొనాలని కోరారు అదేవిధంగా మహబూబ్నగర్ జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు మారుగల సాయిబాబా మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర రేపు జరగబోయే రాష్ట్ర బడ్జెట్లో దళితులకు ప్రత్యేక స్థానాన్ని కల్పించి వారి సంక్షేమానికి వారి అభివృద్ధికి ప్రత్యేక పథకాలను నిర్వహించాలని మరియు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ఎస్సీ సంక్షేమ హాస్టల్లో మరి ఎస్సీ గురుకులాలకు నాణ్యమైన పౌష్టిక ఆహారాన్ని అందించాలని మరియు హాస్టల్స్ లో గురుకులాల్లో మౌలిక సదుపాయాలు కల్పించడం కొరకు ప్రత్యేక బడ్జెట్ కేటాయించి మౌలిక వసతులు కల్పించాలని కోరుతూ మరియు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ప్రతి ఒక్క అసెంబ్లీకి ఒక ఎస్సీ స్టడీ సర్కిల్ సెంటర్ ను తెరవాలని మరియు అదేవిధంగా తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న సర్పంచ్ ఎలక్షన్లు కౌన్సిలర్ ఎలక్షన్స్ కార్పొరేట్ ఎలక్షన్లో జరిగిన గ్రామాలలో వార్డులలో కార్పొరేటర్ ఏరియాలలో ఎస్సీలకు సంబంధించిన రిజర్వేడు గ్రామాలలో వారికి ప్రత్యేక బడ్జెట్ను కేటాయించి గ్రామాలలో మౌలిక సదుపాయాలను ఎస్సీ వాడలలో కల్పించాలని కోరుతూ ఆ ప్రత్యేక రిజర్వేషన్ స్థానాలకు ప్రత్యేకంగా బడ్జెట్ నిర్వహించాలని మరియు జనరల్ స్థానాల్లో కూడా ఎస్సీలుగా ఎన్నుకోబడిన ప్రజాప్రతినిధుల ఏరియాలో వారికి కూడా ప్రత్యేక బడ్జెట్లు నిర్వహించి ఎస్సీలు కూడా జర్నల్ స్థానాల్లో అభివృద్ధి పథకాలు చేస్తారు అని తెలుపుతూ ఒక నమ్మకాన్ని కల్పించే ఉద్దేశంతో రాబోయే బడ్జెట్లో ఎస్సీలకు సంబంధించిన బడ్జెట్లో కేటాయించాలి చట్టబద్ధత కూడిన ౦ఎ సబ్ ప్లాన్ నిధులని ప్రత్యేకంగా ప్రతి నియోజకవర్గానికి 200 కోట్లను కేటాయించాలని అంటే 25 వేల కోట్ల బడ్జెట్ తో ఎస్సీ సబ్ ప్లాన్ నిధులు ఈ బడ్జెట్లో కేటాయించాలని కోరుతున్నాము ఈ కార్యక్రమంలో నరేందర్ రాములు, పీర్ మొహమ్మద్ సాదిక్ నారాయణ తదితరులు పాల్గొన్నారు పాల్గొన్నారు

## పీఐబీ లో ' నో స్మోకింగ్ డే ' పై మీడియా వర్క్‌షాప్ ఏర్పాటు




హైదరాబాద్ మార్చ్ 2026, విజన్ ఆంధ్ర ( ఆకెళ్ళ. విశ్వనాథ్) : ధూమపానం నిర్మూలనలో సమాజంలోని ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని, బహిరంగ ప్రదేశాల్లో ధూమపానం, పొగాకు ఉత్పత్తుల వినియోగాన్ని ప్రోత్సహించవద్దని వక్తలు అభిప్రాయపడ్డారు. పొగాకురహిత సమాజ నిర్మాణంలో మీడియా కీలకపాత్ర పోషించాలని తెలిపారు. పత్రికా సమాచార కార్యాలయం భారత ప్రభుత్వం హైదరాబాద్, ప్రెస్ ఇన్ఫర్మేషన్ బ్యూరో (పీఐబీ) ఆధ్వర్యంలో బుధవారంనాడు 'నో స్మోకింగ్ డే' పై మీడియా వర్క్‌షాప్ కవాడిగూడలో పత్రికా సమాచార కార్యాలయం మొదటి అంతస్తు (పీఐబీ) ఆడిటోరియంలో వార్త మీడియా వర్క్‌షాప్ కార్యక్రమం ఏర్పాటు చేశారు. ప్రతి ఏడాది మార్చ్ రెండవ బుధవారంనాడు నిర్వహించే 'నో స్మోకింగ్ డే' కార్యక్రమంలో భాగంగా హైదరాబాద్ పీఐబీ లో నిర్వహించిన ఈ కార్యక్రమంలోధూమపానం వల్ల నష్టాలు, నో స్మోకింగ్ డే ప్రాముఖ్యత, ధూమపాన నివారణలో మీడియా పాత్ర వంటి అంశాలపై పీఐబీ హైదరాబాద్ అదనపు డైరెక్టర్ జనరల్ శృతి పాటిల్, డిప్యూటీ డైరెక్టర్ డాక్టర్ మానస్ కృష్ణకాంత్, ప్రపంచ ఆరోగ్య సంస్థ(డబ్ల్యూహెచ్ఓ) కన్సల్టెంట్ డాక్టర్ శ్రీగణ, జాతీయ క్షయ వ్యాధి నిర్మూలన కార్యక్రమంలో ఎన్టీఈపీ ఐఈసీ అధికారి ఎస్, జితేంద్ర హాజరై మాట్లాడుతూ,ధూమపాన దుష్ప్రభావాలపై ప్రతి ఒక్కరిలో అవగాహన కల్పించాలని, ధూమపానం వల్ల కలిగే నష్టాల పట్ల ప్రజలకు సమాచారం కల్పించడానికి మీడియా తమ వంతుగా బధ్యతగా కృషి చేయాలని పేర్కొన్నారు. పొగాకు ఉత్పత్తిలో భారత్ ప్రపంచంలో మూడో స్థానంలో ఉందని, వినియోగంలో రెండో స్థానంలో ఉందని వారు పేర్కొన్నారు. ధూమపానం చేసే వారి ఆరోగ్యానికి ఎంత నష్టమో, ఆ పొగను పీల్చే ఇతరుల ఆరోగ్యానికి కూడా అంతే నష్టమని పేర్కొన్నారు. వక్తలు ప్రసంగిస్తూ,పొగాకు వ్యసనాన్ని మానుకోవాలనుకునే వారు నేషనల్ టొబాకో క్విట్‌లైన్ సర్వీసు టోల్ ఫ్రీ నెంబరు 1800 112 356కు ఫోన్ చేసి, సలహాలు పొందొచ్చని సూచించారు. ఈ కార్యక్రమంలో పీఐబీ మీడియా కోఆర్డినేటర్ గాయత్రి, మీడియా ప్రతినిధులు, పీఐబీ, సెంట్రల్ బ్యూరో ఆఫ్ కమ్యూనికేషన్(సీబీసీ) అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ఈనెల 12న ప్రజా పాలన ప్రగతి ప్రణాళికపై ప్రజాప్రతినిధులకు శిక్షణ

### జిల్లా కలెక్టర్ దివాకర టి. ఎస్



ములుగు మార్చి 11;విజన్ ఆంధ్ర ప్రతినిధి.ప్రజా పాలన-ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా నూతనంగా ఎన్నికైన సర్పంచులు, మున్సిపల్ కౌన్సిలర్ లకు నిర్వహిస్తున్న ఒకరోజు శిక్షణ తరగతులను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.ఈనెల 12వ తేదీ (గురువారం) ములుగు మండలం ఇంచర్ల లోని ఎం.ఆర్. ఫంక్షన్ హాల్ లో నూతనంగా ఎన్నికైన ములుగు జిల్లాలోని సర్పంచులు, మున్సిపల్ కౌన్సిలర్ల కు జిల్లా స్థాయిలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమం పై ఒక రోజు ఓరియంటేషన్ శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క హాజరవుతున్నారని ఆయన తెలిపారు.కాగా ఈ కార్యక్రమం ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 5:00 గంటల వరకు నిర్వహించబడుతుందని, ఈ శిక్షణ కార్యక్రమంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, ఇతర అభివృద్ధి పనులు, 99 రోజుల పాటు నిర్దేశిత తేదీలలో షెడ్యూల్ ప్రకారం నిర్వహించే వివిధ కార్యక్రమాలపై వారికి జిల్లా అధికారులు, నిష్ణాతులైన మాస్టర్లచే పూర్తిస్థాయిలో అవగాహన కల్పించడం జరుగుతుందని తెలిపారు. ఈ శిక్షణ కార్యక్రమానికి జిల్లాలోని అన్ని గ్రామ పంచాయతీల సర్పంచులు, నాలుగు మున్సిపాలిటీల కౌన్సిలర్లు హాజరై శిక్షణ తరగతులు సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ ఆ ప్రకటన లో కోరారు.

## అగ్నిప్రమాదాలపై అప్రమత్తంగా ఉండాలి

### లీడింగ్ ఫైర్ ఫైటర్ బి.సుధాకర్ రెడ్డి

### విద్యార్థులకు అవగాహన



ములుగు మార్చి 11;విజన్ ఆంధ్ర ప్రతినిధి విద్యార్థులు వేసవి కాలంలో జరిగే అగ్నిప్రమాదాలపట్ల అప్రమత్తంగా ఉండాలని, అకస్మాత్తుగా జరిగే ప్రమాదాల సందర్భంలో జాగ్రత్తలు పాటించాలని లీడింగ్ ఫైర్ ఫైటర్ బి.సుధాకర్ రెడ్డి సూచించారు. బుధవారం ములుగులోని బిట్స్ ప్రైమరీ స్కూల్ లో విద్యార్థులకు ఫైర్ ఆఫీసర్లు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఇంట్లో దీపం వెలిగించడం, వంట చేసేటప్పుడు, గ్యాస్ వద్ద జాగ్రత్తగా ఉండాలన్నారు. చిన్నారులు నిప్పు జోలికి వెళ్లొద్దని సూచించారు. వేసవిలో ఎండతీవ్రత ఎక్కువగా ఉండటంతో ఏ చిన్న పొరపాటు జరిగినా తీవ్ర నష్టం కలిగే అవకాశం ఉందన్నారు. చల్లని వాతావరణంలోనే నిప్పు వెలిగించాలని, ఎండతీవ్రతను బట్టి పూరిళ్లపై నీళ్లు చల్లుకోవాలని సూచించారు. విద్యుత్ వైర్లు పాడైపోయినవి మార్చుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ జి.కవిత, టెన్నికల్ ఫైర్ ఫైటర్ సీహెచ్.ప్రవీణ్, ఫైర్ ఫైటర్ కె.అనిల్, ఉపాధ్యాయులు, విద్యార్థులు, ఫైర్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## క్రమశిక్షణతో చదివితే ఉన్నత లక్ష్యాలు సాధించవచ్చు

### – జి ఎస్ టి జాయింట్ కమిషనర్ శ్రీ లీల..

ఆదిలాబాద్ ప్రతినిధి మార్చి10:(విజన్ ఆంధ్ర)ఈ పోటీ ప్రపంచంలో విద్యార్థి దశ నుంచే విద్యార్థులు క్రమశిక్షణతో చదివి భవిష్యత్తులో ఉన్నత శిఖరాలను చేరుకోవచ్చని జిఎస్టి జాయింట్ కమిషనర్ శ్రీ లీల అన్నారు.జిల్లా కేంద్రంలోని ప్రైవేట్ ఫంక్షన్ హాల్ లో మంగళవారం శ్రీ భారత్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో కెరియర్ గైడెన్స్ పై డిగ్రీ చదువుతున్న విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఉమ్మడి ఆదిలాబాద్ జిఎస్టి జాయింట్ కమిషనర్ శ్రీ లీల పోటీ పరీక్షలకు ఏ విధంగా సిద్ధం కావాలో, తాను పోటీ పరీక్షలు ఏ విధంగా ఎదుర్కొన్నాను, ఎలా విజయం సాధించాను.. అంటూ తన అనుభవాలను వివరించారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న రిటైర్డ్ అడిషనల్ కమిషనర్ అనురాధ మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగాలను సులభంగా ఏ విధంగా సాధించొచ్చు తెలియజేశారు. అదేవిధంగా కెరీర్ మిత్ర అప్ ను విడుదల చేశారు. ఈ యాప్ లో ఏ ప్రభుత్వ రంగంలో ఉద్యోగ అవకాశాలు,సిలబస్, అదేవిధంగా సులభంగా ఏవిధంగా సాధించవచ్చు పొందుపరిచారు.ఈ ప్రోగ్రాంలో సివిక్ సెంటర్ అధినేత వెంకటేష్ సైతం విద్యార్థులు తమ లక్ష్యాలను ఏ విధంగా సాధించొచ్చు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో భారత్ ఫౌండేషన్ చైర్మన్ శ్రీరామ్, సాయిరాం నాయుడు, ఏసిటీవోలు వినయ్ సాగర్, హరికిషన్,మహేష్ పాల్గొన్నారు.

## చెన్నారెడ్డి పల్లి చిన్నారికి 60వెలు ఆర్థిక సహాయం అందజేసిన దాతలు



నారాయణ పేట జిల్లా ప్రతినిధి 11 మార్చ్ (విజన్ ఆంధ్ర)మద్దూరు మండల పరిధిలోని చెన్న రెడ్డి పల్లి గ్రామానికి చెందిన ఓ చిన్నారి తలసేమియా తో బాధపడుతూ ఆమె వైద్యానికి మద్దూరు కౌన్సిలర్ బంగారు గోవిందు ,తనవంతు 30 వెలు ఆర్థిక సహాయం అందించారు అదేవిధంగా చెన్నారెడ్డి పల్లి మాజీ సర్పంచ్ హన్మిరెడ్డి తనవంతు 30 వెలు ఆర్థిక సహాయం చిన్నారి తల్లిదండ్రులకు అందించారు

## వడ్డెర కార్పొరేషన్ ఏర్పాటు చేసి, దానికి రూ 1000 కోట్ల నిధులు కేటాయించేలా చూడాలి

### –తెలంగాణ వడ్డెర సంఘం నాయకులు డిమాండ్



అల్వాల్, మార్చి 11,(విజన్ ఆంధ్ర):వడ్డెర కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని తెలంగాణ వడ్డెర సంఘం నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు బుధవారం వారు,రాష్ట్ర మాజీ మంత్రి, మేడ్చల్ నియోజకవర్గ ఎమ్మెల్యే చామకుర మల్లారెడ్డిని తన నివాసంలో మర్యాద పూర్వకంగా కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రచారకార్యదర్శి గిరిశెట్టి రాజు మాట్లాడుతూ...వచ్చే బడ్జెట్ అసెంబ్లీ సమావేశంలో వడ్డెర కార్పొరేషన్ ఏర్పాటు చేసి, వడ్డెర కుల అభివృద్ధికి రూ 1000 కోట్ల నిధులు కేటాయించేలా చూడాలని కోరారు. వడ్డెర కుల అభ్యున్నత కోసం వడ్డెర కులాన్ని (బీసీ)జాబితా నుండి తొలగించి (ఎస్టీ) జాబితాలో చేరుస్తామని ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ హయాంలో అప్పటి ముఖ్యమంత్రి దివంగత వైయస్ రాజశేఖర్ రెడ్డి మహబూబ్నగర్ జిల్లా జడ్చర్ల వడ్డెర సంఘం బహిరంగ సభలో ప్రకటించారని తెలిపారు. అలాగే కెసిఆర్ మహబూబ్ నగర్ ఎంపీగా ఉన్న సమయంలో వడ్డెర కులాన్ని (ఎస్టీ) జాబితాలో చేర్చాలని కేంద్రానికి లేఖ రాశారని తెలిపారు. ఇకనైనా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పందించి వడ్డెర కులాన్ని (ఎస్టీ)లో చేర్చాలని డిమాండ్ చేశారు.ఇకనైనా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం స్పందించక పోతే అసెంబ్లీ ముట్టడి స్తామని ఆయన హెచ్చరిం చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి, జిల్లా నాయకులు పాల్గొన్నారు.

## అభివృద్ధిపై, డబుల్ బెడ్ రూమ్ ఇండ్లపై కలెక్టర్ తో సమీక్షించిన అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ

### నిజామాబాద్ అర్బన్ నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో ముందు నిలపాలి





నిజామాబాద్ మార్చ్11:( విజన్ ఆంధ్ర)నిజామాబాద్ అర్బన్ నియోజకవర్గం అభివృద్ధిపై, అదేవిధంగా ఇందిరమ్మ ఇల్లు, డబుల్ బెడ్ రూమ్ ల పై సంబంధిత అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించి, త్వరగతిన పూర్తి చేసేలా ప్రణాళికలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి తో నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే దన్ పాల్ సూర్యనారాయణ బుధవారం ప్రత్యేకంగా సమీక్షించారు. ఈ సందర్భంగా సమీక్ష నిర్వహించిన అనంతరం ఆయన మాట్లాడుతూ, నిజామాబాద్ అర్బన్ నియోజకవర్గంలో పెండింగ్ లో ఉన్న డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు వెంటనే నిర్మించి, అర్హులైన నిరుపేదలకు అందించే విధంగా ప్రణాళికలు చేపట్టాలన్నారు. అదేవిధంగా ప్రభుత్వం నుండి రావలసిన, యూజీడి పనుల నిధుల విషయంలో ఎలాంటి జాప్యం లేకుండా చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే కలెక్టర్ కి సూచించారు. బోధన్ బస్టాండ్ సమీపంలో నిర్మించిన ఇంటిగ్రేటెడ్ మార్కెట్ మరమ్మతులను పూర్తిచేసి అర్హులైన వారికి కేటాయించాలన్నారు. గత 12 రోజుల క్రితం 12 శాఖల ముఖ్య అధికారులతో జిల్లా కలెక్టర్ నేతృత్వంలో తాను రివ్యూ చేపట్టడం జరిగిందని ,ఆ రివ్యూ కు సంబంధించిన పురోగతిని తెలుసుకునేందుకు తిరిగి గురువారం జిల్లా కలెక్టర్ తో పూర్తి వివరాలు తెలుసుకోవడం జరిగిందన్నారు. ఏది ఏమైనా నిజామాబాద్ అర్బన్ నియోజకవర్గం అభివృద్దె తన లక్ష్యమని స్పష్టం చేశారు.

## రంజాన్ పండుగ ఏర్పాట్ల పరిశీలన



సూర్యాపేట మార్చి 11:(విజన్ ఆంధ్ర)రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకొని చేయాల్సిన ఏర్పాట్లను మున్సిపల్ కమిషనర్ హనుమంత రెడ్డి,మున్సిపల్ వైస్ చైర్మన్ షఫీ ఉల్లా అధికారులతో కలిసి చర్చించారు.బుధవారం సూర్యాపేట పట్టణం 13వ వార్డులో ఈద్గాను సందర్శించారు. రంజాన్ పండగ రోజున ముస్లింలు జరుపుకునే ప్రార్థనలకు ఎలాంటి అసౌకర్యాలు కలుగకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. మున్సిపల్ పరంగా ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా చూస్తామని ఆయన మత పెద్దలకు హామీ ఇచ్చారు. తాగునీటి సౌకర్యం, శాని టేషన్, ట్రాఫిక్, విద్యుత్, తదితర సమస్యలు తలెత్తకుండా చూస్తామని అన్నారు. ప్రశాంతంగా ప్రార్థనలు జరుపుకునేందుకు ఏర్పాట్లు చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్స్ సంద్రపాటి విజయ్ కుమార్,రాపర్తి శ్రీనివాస్,కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు అంజద్ అలీ,డిఈ సత్య రావు, సానిటరీ ఇన్స్పెక్టర్ సారగండ్ల శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ నాయకులు మొరిశెట్టి లక్ష్మాదిి,భూక్యా మహేష్,రమేష్, ఉప్పలయ్య,రసూల్, చాంద్ పాషా,రఫీ, చౌకత్ అలి,భిక్షం, సాయి,జవాన్ రఫీ,వార్డ్ ఆఫీసర్ నరేష్, జానయ్య తదితరులు పాల్గొన్నారు.

# అక్రమంగా తరలిస్తున్న ఇసుక ట్రాక్టర్ పట్టివేత

### ట్రాక్టర్ను పోలీస్ స్టేషన్ కు తరలించి మొదటి చలాన్ విధించిన పెంట్లవెల్లి తాసిల్దార్ రాజ్ కుమార్

### ఆన్లైన్ పర్మిషన్లు లేకుండా అక్రమంగా ఇసుక తరలిస్తే చర్యలు తప్పవు

### పెంట్లవెల్లి మండల తాసిల్దార్ రాజకుమార్



పెంట్లవెల్లి మార్చి 11 : (విజన్ ఆంధ్ర) పెంటవెల్లి పట్టణ కేంద్రంలో బుధవారం సాయంకాలం పెంట్లవెల్లి నుండి మల్లేశ్వరం రోడ్డు సమీపంలో ఉన్న రైస్ మిల్లు వద్ద డ్యూటీ పనిలో భాగంగా పెంట్లవెల్లి తాసిల్దార్ రాజ్ కుమార్ మల్లేశ్వరం వెళ్తుండగా ముందు వెళ్తున్న అక్రమంగా ఇసుకను మండల తాసిల్దార్ రాజకుమార్ పట్టుకున్నారు. పట్టుకున్న ట్రాక్టర్ను పెంట్లవెల్లి పోలీసులకు అప్పగించి స్టేషన్ పరిధిలో ఉంచి మొదటి చలాన్ విధించారు. ఈ సందర్భంగా మండల తాసిల్దార్ రాజకుమార్ మాట్లాడుతూ, జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ గారి ఆదేశాల మేరకు మండల పరిధిలో ఉన్న గ్రామాల్లో అక్రమంగా ఇసుకను తరలిస్తే కలెక్టర్ గారి ఆదేశాల మేరకు చట్టపరమైన చర్యలు తీసుకోబడునని ఆయన అన్నారు . ఇందిరమ్మ ఇండ్లకు ఇసుకను తరలించాలంటే తప్పనిసరి ఆన్లైన్ పద్ధతి ద్వారా పర్మిషన్లను పొందాలని, మండల రైతులు ప్రజలు తమకు అక్రమంగా తరలిస్తున్న ఇసుక ట్రాక్టర్ల పై ఫిర్యాదులు చేస్తున్నారని,అక్రమ ఇసుకను తరలించే ట్రాక్టర్ల పై నిగా పెట్టి చట్టపరమైన చర్యలు తీసుకొనబడునని ఆయన హెచ్చరికలు జారీ చేశారు. అలాగే ప్రభుత్వ ఖజానాకు తూట్లు పొడుస్తూ పర్మిషన్లు తీసుకోకుండా అక్రమంగా తరలిస్తున్న ఇసుక , అక్రమ మట్టిలపై ఎప్పటికప్పుడు నిగా ఉంచుతామని, అలాగే వాహనాలకు నెంబర్ ప్లేట్లతో పాటు ఇన్సూరెన్స్ కాగితాలు డ్రైవింగ్ లైసెన్స్ లు రేడియం స్టిక్కర్లు తప్పనిసరి ఉండాలని ఆయన ట్రాక్టర్ యజమానులకు సూచనలు చేశాడు. ఈ కార్యక్రమంలో పెంట్లవెల్లి ఎస్సై రామన్ గౌడ్ పోలీసులు ఉన్నారు.

## రంజాన్ పండుగను ఘనంగా జరుపుకోవాలి

### మాజీ కార్పొరేటర్ ప్రేమ్ కుమార్



మల్కాజిగిరి, మార్చి 11, (విజన్ ఆంధ్ర): రంజాన్ పండుగను ఘనంగా జరుపుకోవాలని ఈస్ట్ ఆనంద్ బాగ్ డివిజన్ మాజీ కార్పొరేటర్ వై. ప్రేమ్ కుమార్ అన్నారు. బుధవారం ఈస్ట్ ఆనంద్ బాగ్ డివిజన్ పరిధిలోని మల్కాజిగిరి మజీద్ ఈ ఆసరా లో 'రంజాన్ తోఫా'ను అర్హులైన పేద ముస్లింలకు ఆయనపంపిణీ చేశారు. ఈ సందర్భంగా ప్రేమ్ కుమార్ మాట్లాడుతూ... రంజాన్ సందర్భంగా తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు రాష్ట్ర ప్రభుత్వం ముస్లింలకు గిఫ్ట్ ప్యాకెట్ (నూతన దుస్తుల) ను పంపిణీ చేస్తుందని, ఈ రంజాన్ తోఫా అందుకుని పేదలు సైతం పండుగను ఘనంగా జరుపుకోవాలని కోరుతూ ముస్లింలకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మజీద్ కమిటీ సభ్యులు ఎం డి హైమద్, ఎండి అజాజ్, మజ్జర్,షేక్ బాబ్లీ, అల్తాఫ్, అజార్, గౌస్ బాయ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు సత్య మూర్తి,బాబు, సత్యనారాయణ,సంపత్ రావు, బ్రహ్మయ్య, మౌహిన్, రామక్రిష్ణ, రాము, కిషోర్ పాల్గొన్నారు

# అవకాశాలన్నింటిని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలి

### -- ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాసరెడ్డి




మహబూబ్ నగర్ ఉమ్మడి జిల్లా బ్యూరో మార్చి 11 విజన్ ఆంధ్ర విద్యార్థులు అంది వచ్చిన అవకాశాలన్నింటిని సద్వినియోగపర్చుకోవాలని ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి అన్నారు.బుధవారం ఐఐటీ ఉచిత శిక్షణ ముగింపు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన వేదికపై ఎమ్మెల్యే మాట్లాడుతూ.విద్యార్థులు మీలో ఉన్న టాలెంట్ను మీరు అర్థం చేసుకోండి మీ సమయాన్ని వృధా చేసుకోకండి ఒక అద్భుతమైన అవకాశం వచ్చింది అందుకే ముఖ్యంగా మిమ్మల్ని ఇక్కడ పంపించిన తల్లిదండ్రులందరికి కూడా ఒకే విషయం నేను చెప్పదలచుకున్న తర్వాత ఈ 150మంది విద్యార్థులు శిక్షణ నేర్చుకున్నారు. కొంతమంది కిది ఒక ప్రారంభం మాత్రమే, వచ్చే సంవత్సరం కొన్ని లక్షల మంది పిల్లలతో స్ఫూర్తిగా కావాలని ,అందుకోసమైనా మీరు కష్టపడాలని చూపిన బాటలో రేపు లక్షలాదిమంది పాలమూరు బిడ్డలు ప్రయాణం చేయాలని అన్నారు. 40 రోజులు పడ్డా కష్టం ఇంకా నెల రోజులు పడాల్సి ఉంటుంది. ఈ నెల రోజులు కూడా మీరు 24 గంటలు శ్రమించాలి .మీకోసము మీ తల్లిదండ్రుల కోసమే కాదు రేపు మీ అక్క చెల్లెలు మీ తమ్ముళ్లు కూడా మీరు చూపిన బాటలో నడవాలి. కష్టపడి ఒక మంచి మార్గం చూపాలి. మీరు కష్టపడాలని చెప్పి నేను కోరుకుంటా ఉన్న ఈ రోజు ఎట్లా ఉండాలి అని గుర్తు ఉన్నాయ్ కదా...?. అవి పాటించాలి ఒక పేపర్ గురించి ఆలోచించొద్దు అవన్నీ కొంతమంది రాసుకున్నారు లేదా రాసుకోండి చూసి కచ్చితంగా ఈ నెల రోజులు 14వ తారీకు నుంచి ఒక నెలరోజులు మీకు పరీక్ష సమయం కాబట్టే ఎటువంటి టెన్షన్స్ గురికావద్దు, రిక్వెస్ట్ చేస్తా తల్లిదండ్రులు పిల్లలను ఫ్రీగా వదిలిపెట్టండి మీ ఇంట్లో ఒక అనువైన వాతావరణ ఏర్పాటు చేయండి, ఇంట్లో కలహాలు ఉంటే ఈ నెల రోజులు ఎక్కడ కూడా వాటి గురించి కూడా మాట్లాడకుండా మిగతా ఏ విషయాలకు సంబంధించి కూడా వాళ్ళ చెవిలో పడకుండా వాళ్లకు టైం కు కావాల్సింది వాళ్ళు ఇష్టపడేది పెట్టి భోజనం పెట్టిన వాళ్ళు చదువుకుంటారు. మా ప్రభుత్వం వచ్చిన తర్వాత ముఖ్యమంత్రి ఇరిగేషన్ పని పెద్దలు చూసుకుంటారు. పిల్లలకు డివైడ్డే స్కూల్ అందించడం డిజిటల్ కోడ్ అందించడం టాయిలెట్ల నిర్మాణం చేసిన కంప్యూటర్ ని ఇచ్చినం ఇంకా చాలా స్కూళ్లలో ఇవ్వాల్సింది. రెండు సంవత్సరాలనే మొత్తం సమాజ నిర్మాణం కాదు. కష్టపడాలి మన పిల్లలకు మంచి చదువు చెప్పాలనే ఆవేదన ఉంది. కాబట్టి అన్ని రకాలుగా ప్రజాప్రతితులుగా నేను సహాయ సహకారాలు అందిస్తాం. తల్లిదండ్రులుగా మీరు సహాయ సహకారాలు ఈ రెండు మూడు సంవత్సరాలు ముఖ్యంగా ఎందుకంటే కచ్చితంగా వాళ్లకు ఒక గోల్ ఏర్పాటు అయితది . దివంగత మాజీ రాష్ట్రపతి అబ్దుల్ కలాం ఎప్పుడు ఒక మాట అంటారు. చిన్న చిన్నగా కోరికలు పెట్టుకోవద్దు, విద్యార్థులు తన పెద్ద కోరికలు పెట్టుకోవాలి దానికి కష్టపడాలి, దానికి సంబంధించిన శ్రమ చేయాలి, అందుకే మనం కూడా మన పిల్లలకి అదే చెబుతాం ఆరో తరగతి ఏడవ తరగతి నుంచి8,9 తరగతుల్లో మంచి విద్య అంది ఉంటే మన పిల్లల్ని భవిష్యత్తు కోసం తయారు చేసుకుందాం అది మా వల్ల కాదు అది కేవలం ఉపాధ్యాయులు కాబట్టే మీ ముందున్న బాధ్యత ఒక ప్రవర్తనమైన బాధ్యత ఒక జాతి నిర్మాణాలు చేసే బాధ్యత ఆ బాధ్యతను మీరు ఇప్పుడు నిర్వర్తించిన దానికంటే ఎక్కువ మనం కష్టపడాల్సిన అవసరం ఉంది ఈ తరాన్ని ఏదైతే ఇక్కడ కూర్చున్నారో వీళ్ళు వీళ్ళ తర్వాత వచ్చే ఇంకొక నాలుగు సంవత్సరాలు ఆ పిల్లలకి మనం కరెక్ట్ బాట చూపగలుగుతే వాళ్లే టార్చర్ వాళ్ళ వెనుక వచ్చే మొత్తం కూడా వారిని అనుసరిస్తారు కాబట్టి ఈ 2025 మీద పోతే వాళ్ళందరూ కూడా అదే లైన్ మీద వస్తది కాబట్టి పిల్లల మీద బాధ్యత ఉంది ఉపాధ్యాయుల మీద బాధ్యత ఉంది ఆ పిల్లలను కన్న తల్లిదండ్రుల మీద బాధ్యత ఉంది ఇంకో ఆప్షన్ లేదు ఈ సక్సెస్ రాబోయే మరింత మార్పుకు శ్రీకారం అయితది ముఖ్య మంత్రి మన జిల్లాకు ఎన్ని నిధులైన ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నాడు. ఎన్ని కాలేజీలన్నా ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నాడు మన జూనియర్ కాలేజ్ అని బాగుచేయడానికి ఎమ్మెల్యేల మేమందరం కూడా ఎడ్యుకేషన్ మీద దృష్టి పెట్టాం. మహబూబ్నగర్ జిల్లా ఎడ్యుకేషన్ నవోదయ వచ్చింది, మనకు సైనిక్ స్కూల్ వచ్చింది. నారాయణపేటలో వాటన్నిటిని కూడా రాబోయే రెండు మూడు సంవత్సరాలు పూర్తి చేసుకుని భవిష్యత్తులో పాలమూరు అంటే లేబర్ జిల్లా కాదు పాలమూరు అంటే సరస్వతి పుత్రుల అడ్డగా మార్గాల్సిన బాధ్యత మన అందరిదీ మన అందరి మీద ఉందన్నారు .కార్యక్రమాన్ని ఏర్పాటు చేసి దానికి శ్రమించిన ప్రతి ఒక్కరికి కూడా పేరుపేరునా ధన్యవాదాలు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మూడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్,మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ గుమ్మాల మమత, డిప్యూటీ మేయర్ మారేపల్లి సురేందర్ రెడ్డి,జిల్లా ఎస్పీ డి జానకి,డిఇఓ ప్రవీణ్ కుమార్, జగపతి రావు, పాలమూరు ఎన్ఆర్ఐ రవీందర్ రెడ్డి, మహబూబ్ నగర్ ఫాస్ట్ పరిశీలకులు గుండా మనోహర్,విద్యార్థులు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# జనాభా అన్నింటికీ ప్రమాణికం

## జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్




ఉమ్మడి నల్లగొండ జిల్లా బ్యూరో, మార్చ్11,విజన్ ఆంధ్ర :జనాభ అన్నింటికీ ప్రామాణికం అని జిల్లా కలెక్టర్ బి.చంద్రశేఖర్ అన్నారు.బుధవారం జిల్లా కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో 2027 జనగణన పై ఏర్పాటు చేసిన 3 రోజుల శిక్షణ కార్యక్రమాన్ని కలెక్టర్ ప్రారంభించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఒక దేశానికి జనగణన అతి ముఖ్యమని,ముఖ్యంగా దేశ అభివృద్ధి జనాభా పైనే ఆధారపడి ఉంటుందని, ప్రజలకు అవసరమైన పథకాల రూపకల్పనలో,అలాగే ఇతర అంశాలలో జనాభా కీలక పాత్ర వహిస్తుందనిఅన్నారు.అన్నింటికీ ప్రామాణికం జనాభానే అని,ఆ ప్రాంత జనాభాను బట్టి నిధుల కేటాయింపు,అభివృద్ధి ఆధారపడి ఉంటుందని,అందువల్ల జన గణను అందరూ సీరియస్ గా తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు.తెలంగాణ రాష్ట్రం ఏర్పాటైన తర్వాత మొదటిసారిగా జన గణన చేపట్టడం జరుగుతున్నదని,జనగణ కై ప్రభుత్వం జారీ చేసిన నియమ నిబంధనలు,హ్యాండ్ బుక్స్ అన్నిటిని జాగ్రత్తగా చదువుకోవాలని చెప్పారు.జనగణన రెండు విభాగాలుగా నిర్వహించడం జరుగుతుందని, కుటుంబాలు,మనుషుల లెక్కలు సేకరించడం జరుగుతుందన్నారు.2027 జన గణనలో భాగంగా డిజిటల్ పద్ధతిలో జనగణన నిర్వహించడం జరుగుతుందని, సరైన సమాచారంతో జనగణన చేపట్టాలని ఆయన కోరారు. జిల్లాలోని తిప్పర్తి మండలంలో పైలట్ ప్రాజెక్టు పద్ధతిన జనగణన నిర్వహించడం జరిగిందని,ఎన్నికల మాదిరిగానే జనగణనను నిర్వహించాల్సిన అవసరం ఉందని తెలిపారు. జనగణనకు గాను అవసరమైన టెక్నికల్ అసిస్టెంట్లు,సూపర్వైజర్లు,ఎన్యుమరేటర్లను నియమించాలని,చురుకైన వ్యక్తులను నియమించాలని ఆయన ఆదేశించారు.రెవిన్యూ అదనపు కలెక్టర్ జె.శ్రీనివాస్ మాట్లాడుతూ తహసిల్దార్లు,మున్సిపల్ కమిషనర్లు చార్జ్ ఆఫీసర్లుగా ఉన్నందున సరైన వ్యక్తులను సూపర్వైజర్లుగా నియమించాలని,ఆరుగురు ఎన్యూమరేటర్లకు ఒక సూపర్వైజర్ ను నియమించాలని,మార్చి31నాటికి వీరిని నియామకం పూర్తిచేయాలని,అలాగే ఈ నెల 12లోగా టెక్నికల్ అసిస్టెంట్లను నియమించాలని,ఈనెల 21నుంచి 23 వరకు టెక్నికల్ అసిస్టెంట్లకు శిక్షణ ఇవ్వనున్నట్లు ఆయన తెలిపారు.ప్రతి 600 నుండి700 జనాభాకు ఒక ఏన్యూమరేటర్ ను నియమించడం జరుగుతుందని ఆయన వెల్లడించారు.రాష్ట్ర సెన్సెస్ డైరెక్టర్ కార్యాలయ జాయింట్ డైరెక్టర్ రఘు మాట్లాడుతూ జన గణనలో సూపర్వైజర్ తో పాటు, ఎన్యూమరేటర్లు,చార్జ్ ఆఫీసర్ల పాత్ర కీలకమని అన్నారు.జనగణనను ఎలాంటి ఇబ్బంది లేకుండా నిర్వహించేందుకు ఎప్పటికప్పుడు మానిటర్ చేయాలని,2011లో నిర్వహించిన జనగణన 16 సంవత్సరాల తర్వాత తిరిగి ఇప్పుడు నిర్వహించడం జరుగుతున్నదని,ఈ విడత యాప్ లో ఎన్యుమరషన్ చేయడం జరుగుతుందని, సూపర్వైజర్లు కూడా ఆన్లైన్లోనే వీటిని సరి చూసుకోవచ్చు అని,పోర్టల్ లో డీటెయిల్స్ అన్ని నమోదు చేయవలసి ఉంటుందని,జనగణన డేటా కరెక్ట్ గా ఉండేలా చూసుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందని తెలిపారు.ఈ శిక్షణ కార్యక్రమంలో ఆర్డీవోలు,మున్సిపల్ కమిషనర్లు, ఎంపీడీవోలు,తాసిల్దార్లు,తదితరులు ఉన్నారు.

# అనుమానాస్పద స్థితిలో యువకుడి మృతి

### రూరల్ పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు

మహబూబ్ నగర్ ఉమ్మడి జిల్లా బ్యూరో మార్చి 11 విజన్ ఆంధ్ర అనుమానాస్పద స్థితిలో యువకుడు మృతి చెందిన ఘటన మహబూబ్నగర్ రూరల్ సర్కిల్ పరిధిలోని రేగడిగడ్డ తాండ సమీపంలో వెలుగు చూసింది. కుటుంబీకుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు. పోలీసుల కథల మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. గుడిసే వెంకటమ్మ కూలీ, గార్లపహాడ్ గ్రామం, కోయిల్కొండ మండలం పోలీస్ స్టేషన్ కు వచ్చి, ఫిర్యాదు చేసింది. ఆమె పెద్ద కుమారుడు కావలి శివ కుమార్ (23), జయరామ్ మోటార్స్ లో కార్ పెయింటింగ్, కార్ డెంటింగ్ పని చేస్తున్నాడు. ప్రతిరోజు ఆమె కుమారుడు గార్లపహాడ్ గ్రామం నుండి మహబూబ్ నగర్ కు వచ్చి పని ముగించుకుని రాత్రి ఇంటికి తిరిగి వచ్చేవాడు. ఎప్పటిలాగే 9న ఉదయం 9 గంటలకు ఆమె కుమారుడు ఇంటి నుండి బయలుదేరి మహబూబ్ నగర్ కు పని కోసం వెళ్ళాడు. అయితే అతను ఇంటికి తిరిగి రాలేదు. వారు తన కుమారుడు శివ కుమార్ ఫోన్ ను సంప్రదించడానికి ప్రయత్నించారు కానీ అది స్విచ్ ఆఫ్ చేయబడింది. 10న ఉదయం 9 గంటల ప్రాంతంలో గ్రామస్థుడు జంగం ఆంజనేయులు బావమరిది కావలి ఆంజనేయులు ఫోన్ చేసి, తన కుమారుడు కాలిన గాయాలతో మరణించాడని, అతని మృతదేహం అడవి వెంకటపూర్ గ్రామ పరిధిలోని కట్టమీది మైసమ్మ ఆలయం వెనుక ఉన్న కె. గోపాల్ కు చెందిన వరి పంట షెడ్లో పడి ఉందని తెలిపారు. వెంటనే14 ఆన్లైన్ఆమె తన కుటుంబ సభ్యులతో కలిసి అక్కడికి చేరుకుంది. కుమారుడు ముఖం నుండి కాళ్ళ వరకు కాలిన గాయాలతో చనిపోయాడని, చర్మం ఊడిపోయిందని గమనించారు. శరీరం నుండి కొంత దూరం వెళ్ళిన తర్వాత, రేగడిగడ్డ తండాకు చెందిన కె.వెంకటేష్ చెక్క కర్రలు కాలిపోయి కనిపించాయి. ఆమె కొడుకు మొబైల్ ఫోన్, ఒక చెప్పు కూడా కాలిపోయాయి. ఒక అగ్గిపెట్టె, కాలిన ప్లాస్టిక్ బాటిల్, టిఫిన్ బాక్స్ అక్కడ పడి ఉన్నాయి. తన కొడుకు మరణంపై ఆమె అనుమానం వ్యక్తం చేసింది. అందువల్ల ఆమె సంఘటనా స్థలాన్ని సందర్శించి చట్ట ప్రకారం చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు.

## అండర్ డ్రైనేజీ పనులను పరిశీలించిన డిప్యూటీ మేయర్ మారేపల్లి సురేందర్ రెడ్డి



మహబూబ్ నగర్ ఉమ్మడి జిల్లా బ్యూరో మార్చి 11 విజన్ ఆంధ్ర మహబూబ్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 47,48 డివిజన్లలో చేపట్టనున్న అండర్ గ్రౌండ్ డ్రైనేజీ కాలువలు పనులను డిప్యూటీ మేయర్ మారేపల్లి సురేందర్ రెడ్డి పరిశీలించారు.బుధవారం 99 రోజుల ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక కార్యాచరణలో భాగంగా ఉదయం నిర్వహించిన మార్నింగ్ వాక్ సందర్భంగా 47వ డివిజన్ మరియు 48వ డివిజన్‌లలో అండర్ డ్రైనేజీ పనులను సంబంధిత అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా 47 మరియు 48 డివిజన్‌లలో అండర్ డ్రైనేజీ సమస్యలు ఎక్కువగా ఉండటంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలుసుకొని అధికారులతో పాటు ఐజు,ాజు లతో చర్చించి సమస్యలను త్వరితగతిన పరిష్కరించేందుకు ప్రణాళిక రూపొందించాలని అధికారులకు సూచించారు.ఈ కార్యక్రమంలో 47వ డివిజన్ కార్పొరేటర్ ఆవేజ్, 48వ డివిజన్ కార్పొరేటర్ సువర్ణ కిషన్ నాయక్ మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## సంగారెడ్డి బై పాస్ రోడ్ విస్తరణ పనులను పరిశీలించిన జగ్గారెడ్డి



సంగారెడ్డి, విజన్ ఆంధ్ర బ్యూరో ( మార్చి 11)సంగారెడ్డి బై పాస్ రోడ్ విస్తరణ కోసం జరుగుతున్న పనులను జగ్గారెడ్డి పరిశీలించారు. ఐబి గెస్ట్ హౌస్ నుండి ఆర్డీవో క్యాంప్ ఆఫీస్ వరకు నడుచుకుంటూ వెళ్లి పనులు జరుగుతున్న తీరును నిర్మాణ సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. ఆర్డీవో ఇంటి వద్ద మూల పై సర్కిల్ రానున్న నేపథ్యంలో అక్కడ ఉన్న చెట్లను, నిర్మాణాలను సాధ్యమైనంత త్వరగా తొలగించాలని కాంట్రాక్టర్ కు సూచించారు. ఐబి గెస్ట్ హౌస్ నుండి మొదలుకుని బసవేశ్వర విగ్రహం వరకు జరుగుతున్న విస్తరణ పనుల్లో వేగం పెంచాలని, రోడ్ పనుల్లో ఎలాంటి నాణ్యత లోపాలు ఉండకూడదని కాంట్రాక్టర్ ను హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో టౌన్ ప్రెసిడెంట్ జార్జ్ కాంగ్రెస్ నాయకుడు కూన సంతోష్, సంగారెడ్డి మున్సిపల్ చైర్మన్ షఫీ హఫీజ్ తదితరులు పాల్గొన్నారు

# దైవం మనల్ని రక్షిస్తుందని ఆశ కానీ

## వైద్యం ప్రాణాలను కాపాడుతుంది అనేది సత్యం నిరంతర ప్రజాసేవలో డాక్టర్ ఆలేటి శ్రీనివాస్



విజన్ ఆంధ్ర(11)హైదరాబాద్ అరుదైన శస్త్రచికిత్స విజయవంతం చేసి నిండు ప్రాణాన్ని డాక్టర్ ఆలేటి శ్రీనివాస్ కాపాడారు, యాదాద్రి భువనగిరి జిల్లా మోత్కూర్ మున్సిపాలిటీ కొండగడప గ్రామానికి చెందిన వెంకటేష్ రజిత కుటుంబం విజయవాడ నుండి కుటుంబంతో కలిసి సొంత గ్రామం కొండగడపకి వస్తున్న తరుణంలో పెనుగ్రంచిపోలు మండల జాతీయ రహదారిపై ట్రాక్టర్ ఢీకొట్టగా, రజిత అనే మహిళ చెయ్యి పైకి ట్రాక్టర్ టైర్ వెళ్లగా, రజిత చెయ్యి నుజ్జు నుజ్జు అయింది, ప్రాణాపాయ స్థితిలో ఉన్న రజితను హైదరాబాద్ నాగోల్లో ఉన్న పవన్ సాయి హాస్పిటల్ చేర్చగానే వెంటనే హాస్పిటల్ అధినేత డాక్టర్ శ్రీనివాస్ స్పందించి అరుదైన శాస్త్ర చికిత్స చేసి ప్రాణాలు కాపాడాడు, ఈసందర్భంగా కుటుంబ సభ్యులు మాట్లాడుతూ డాక్టర్ ఆలేటి శ్రీనివాస్ గౌడ్ కి తమ కుటుంబ సభ్యులు ఎల్లపుడు రుణపడి ఉంటాం అని, ఆర్థిక స్తోమతలో లేని తమను ఆదుకోని రజితకు ప్రాణాలు పోసాడు అని, ఈసందర్భంగా డాక్టర్ శ్రీనివాస్ కు కృతజ్ఞతలు తెలిపారు

# బహ్రెయిన్ నుండి 60 మంది భారతీయులను సురక్షితంగా స్వదేశానికి రప్పించినందుకు కేంద్ర /రాష్ట్ర ప్రభుత్వాలకు తెలుగు కుటుంబాలు కృతజ్ఞతలు తెలిపాయి

హైదరాబాద్: బహ్రెయిన్ నుండి 60 మంది భారతీయ పౌరులను సురక్షితంగా తిరిగి తీసుకురావడంలో త్వరితంగా మరియు కరుణతో జోక్యం చేసుకున్నందుకు తెలుగు కుటుంబాలు భారత ప్రభుత్వానికి మరియు తెలంగాణ ప్రభుత్వానికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపాయి. తిరుగుబాటు మిషన్ లాజిస్టిక్స్‌ను సమన్వయం చేయడంలో కీలక పాత్ర పోషించినందుకు కేంద్ర పౌర విమానయాన మంత్రి శ్రీ కింజరాపు రామ్మోహన్ నాయుడు మరియు కేంద్ర రక్షణ మంత్రి శ్రీ రాజ్‌నాథ్ సింగ్‌లకు గోనే సోలమన్ రాజ్, జోసెఫ్ కిషోర్, దీవన్ కుమార్, సిస్. మోహన, ప్రేమ్ సాగర్, ఫెన్నీ, బెంజమిన్ మరియు ఇతరులు తమ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. దమ్మామ్ నుండి కొచ్చికి ప్రత్యేక విమానం ద్వారా పౌరులు సురక్షితంగా తిరిగి వచ్చేలా చూడటంలో చురుకైన మద్దతు ఇచ్చినందుకు గౌరవనీయులైన తెలంగాణ ముఖ్యమంత్రికి కూడా ప్రత్యేక



ప్రశంసలు లభించాయి. ఈ సమస్యను హైలైట్ చేసి, వారి పరిస్థితిని ప్రభుత్వ అధికారుల దృష్టికి తీసుకురావడంలో సహాయం చేసినందుకు ప్రింట్ మరియు ఎలక్ట్రానిక్ మీడియాకు కూడా కుటుంబాలు కృతజ్ఞతలు తెలిపాయి. భారత ప్రభుత్వం యొక్క సమర్థవంతమైన దౌత్య సమన్వయం ద్వారా ఈ విజయవంతమైన ఆపరేషన్ సాధ్యమైంది, ఇది సౌదీ అరేబియా నుండి ట్రాన్సిట్ వీసాల జారీని సులభతరం చేసింది. బాధిత కుటుంబాలు మరియు ప్రభుత్వ అధికారుల మధ్య ముఖ్యమైన మధ్యవర్తులుగా వ్యవహరించిన బహ్రెయిన్ తెలుగు అసోసియేషన్ (దీూా) మరియు గల్ఫ్ ఎయిర్ పోషించిన ముఖ్యమైన పాత్రను కుటుంబాలు కూడా గుర్తించాయి. కష్టకాలంలో బహ్రెయిన్‌లోని తెలుగు సమాజం కూడా అద్భుతమైన సంఘీభావాన్ని ప్రదర్శించింది. ఫిబ్రవరి 28 నుండి మార్చి 10 వరకు, స్థానిక తెలుగు కుటుంబాలు మరియు చర్చిలు 60 మంది వ్యక్తులకు అల్పాహారం, భోజనం మరియు రాత్రి భోజనం అందించాయి, వారి బస సమయంలో వారి శ్రేయస్సును నిర్ధారించాయి. సవాలుతో కూడిన సమయంలో బహ్రెయిన్‌లోని తెలుగు సమాజంలోని ప్రతి సభ్యునికి వారి నిస్వార్థ సేవ, కరుణ మరియు మద్దతు కోసం కుటుంబాలు లోతైన కృతజ్ఞతను వ్యక్తం చేశాయి.

# తెలంగాణ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ ఫైన్ ఆర్ట్స్ స్కూల్ ను సందర్శించిన జిల్లా కలెక్టర్ మను చౌదరి

మల్కాజిగిరి, మార్చి 11, (విజన్ ఆంధ్ర): ఘట్కేసర్ మండలంలోని తెలంగాణ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ ఫైన్ ఆర్ట్స్ స్కూల్ ను బుధవారం మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ మను చౌదరి సందర్శించారు. ఈ సందర్భంగా కలెక్టర్, విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం చేసారు. అనంతరం ఆయన కలెక్టర్ మాట్లాడుతూ...మధ్యాహ్నం భోజనం విద్యార్థులకు మెనూ ప్రకారం ప్రతి రోజు సమయానికి పౌష్టిక ఆహారాన్ని అందించాలని సూచించారు. వసతి గృహంలో అందుతున్న బోధన పై సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. కూచిపూడి, గిటారు, కీబోర్డు, పెయింటింగ్ వంటి విభాగాల ను పరిశీలించారు. ఎంత మంది విద్యార్థులు ఉన్నారని అడిగి తెలుసుకున్నారు. సర్టిఫికెట్ కోర్సుల గురించి అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులు వేసిన పెయిం టింగ్స్ ను పరిశీలించి, ఒక కొత్త వెబ్ సైట్ ను క్రియేట్ చేసి అందులో విద్యార్థుల పెయింటింగ్స్ ను అందుబా టులో ఉంచితే, ఆసక్తి గలవారు ఆర్డర్స్ ఇస్తారని తెలిపారు. మ్యూజిక్ ఇన్ స్ట్రుమెంట్స్ నేర్చుకున్న వారు, ప్రభుత్వ కార్యక్రమా లలో పాల్గొనేలా చూడాల న్నారు. విద్యార్థినులతో కలిసి భోజనం చేస్తూ వారికి ఏమైన ఇబ్బందులు ఉన్నా యా...? మీకు ఏమైనా కావాలా అని అడిగారు. ఆడుకోవడానికి పుట్ బాల్, చెస్, వాలీబాల్, అలాగే ఆర్ట్స్ కు కావలసిన ఎక్విప్ మెంట్ కావాలని ఈ సందర్భంగా విద్యార్థినులు కోరారు. దీనికి



కలెక్టర్ స్పందిస్తూ మీకు అవసరమై నవన్నీ తప్పకుండా అందజేస్తానని హామీని చ్చారు. స్కూల్ యాజమాన్యం వారు అడిగిన సదుపాయాలు, అలాగే విద్యార్థులు అడిగిన ఆట వస్తువులను కలుపు కొని ప్రతిపాదనలు తనకు పంపాలని కలెక్టర్ సూచించా రు. స్టోర్ రూంను పరిశీలించి ఎక్స్పైరీ డేట్ చెక్ చేస్తూ అంత లోపే వంట సామాగ్రిని వాడుకోవాలని, నాణ్యత గల వస్తువులనే వాడాలని కలెక్టర్ మనుచౌదరి సూచించారు.

# స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులకు నేడు శిక్షణా కార్యక్రమం



నిజామాబాద్, మార్చి 11 :(విజన్ ఆంధ్ర ) ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా నూతనంగా ఎన్నికైన స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులకు గురువారం శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని కలెక్టర్ ఇలా త్రిపాఠి తెలిపారు. ఉదయం 10 గంటలకు అమృత గార్డెన్ ఫంక్షన్ హాల్ లో ఆయా గ్రామాల సర్పంచులకు, భూమారెడ్డి కన్వెన్షన్ హాల్ లో నగర పాలక సంస్థ మేయర్, డిప్యూటీ మేయర్, కార్పొరేటర్లకు, బోధన్, ఆర్మూర్, భీంగల్ మున్సిపల్ చైర్ పర్సన్ లకు, వైస్ చైర్మన్లకు, కౌన్సిలర్లకు శిక్షణ కార్యక్రమం ప్రారంభం అవుతుందని అన్నారు.

# షేర్నా పల్లిలో ఘనంగా స్వపరిపాలనదినోత్సవం



నారాయణపేట, మార్చి 11 ( విజన్ ఆంధ్ర) నారాయణపేట మండల పరిధిలోనిషేర్నపల్లి యుపిఎస్ పాఠశాలలో విద్యార్థులు వివిధ అలంకరణలో పాఠశాలకు హాజరై స్వపరిపాలన దినోత్సవ వేడుకలు బుధవారం ఘనంగా జరుపుకున్నారు. కలెక్టర్ గా నవనీత, డీఈవో గా అనూష, ఎంఈఓ గా స్వాతి, హెచ్ఎం గా మనీషా వ్యవహరించగా ఉపాధ్యాయులు గా నవ్యశ్రీ,శిరీష,కావ్య,కల్పన,గంగోత్రి, ప్రసన్న,నరేందర్,తేజ,వెంకటేష్, హనుష్, సాయి కిషోర్ చక్కటి బోధన చేశారు.అద్భుతమైన ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు ప్రధానోపాధ్యాయులు సిరాజ్ బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు జనార్దన్, అరవింద్,అశోక్,వెంకటేష్,వెంకటప్ప వైష్ణవి తదితరులుపాల్గొన్నారు .సింగారంలో ఘనంగా స్వపరిపాలన దినోత్సవం నారాయణపేట మండల పరిధిలోని సింగారం ప్రాథమికోన్నత పాఠశాలలో బుధవారం స్వపరిపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. విద్యార్థులే ఉపాధ్యాయులుగా వ్యవహరించి తోటి విద్యార్థులకు పాఠాలు బోధించి ఆకట్టుకున్నారు. మొత్తం 30 మంది విద్యార్థులు ఉపాధ్యాయులుగా వ్యవహరించగా అందులో కలెక్టర్ గా సాయినాథ్, డీఈవోగా జోగిని శిరీష, యంఈఓగా శిరీష, హెచ్ఎంగా శృతి, పిఈటిలుగా మనీషా, ప్రశాంత్, స్వీపర్స్ గా నరేష్, శ్రీకాంత్ వ్యవహరించారు. ఈ సందర్భంగా వివిధ హోదాలో, ఉపాధ్యాయులుగా వ్యవహరించిన విద్యార్థులను సర్పంచ్ నాగిరెడ్డి, ఉపాధ్యాయ బృందం ప్రత్యేకంగా అభినందించారు. ప్రతిభ కనపరచిన విద్యార్థులకు బహుమతులను ప్రదానం చేశారు. ప్రథమ బహుమతి వైష్ణవి, ద్వితీయ బహుమతి సోని, తృతీయ బహుమతి అర్చన కు అందించగా మిగిలిన వారికి ప్రోత్సాహక బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ నాగిరెడ్డి, పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు జయప్రకాష్, ఉపాధ్యాయులు, మణిక్ ప్రభు, భాస్కర్, దత్తాత్రేయ, స్వామి, భీమప్ప, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటి చైర్మన్ సుజాత, పాల్గొన్నారు.

# పార్టీ కోసం పనిచేసే వారికె పదవులు

## వనపర్తి నియోజకవర్గానికి అదనంగా రెండు వ్యవసాయ మార్కెట్ యార్డులు ఐదు సింగిల్ విండోలు మంజూరు చేసింది కాంగ్రెస్ ప్రభుత్వం



వనపర్తి, విజన్ ఆంధ్ర ప్రతినిధి :పార్టీ పదవులు, నామినేటెడ్ పదవులు, స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజా ప్రతినిధులుగా ప్రతి ఒక్కరు కాంగ్రెస్ పార్టీ పదవి బాధ్యతలో ఉంటారని ఎవరు ఎలాంటి నిరుత్సాహానికి గురి కాకూడదని వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి, జిల్లా అధ్యక్షులు శివసేనరెడ్డి, ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు చిన్నారెడ్డి పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ మండల కమిటీల ఏర్పాటుతో భాగంగా బుధవారం రేవల్లి, ఏదుల గోపాల్పేట్ మండలాలలో నిర్వహించిన కమిటీ ఎన్నిక కార్యక్రమానికి వారు ముఖ్య అతిథులుగా హాజరై మాట్లాడారు.కాంగ్రెస్ పార్టీ అధికారుల్లోకి వచ్చాక పునపర్తి నియోజకవర్గానికి రెండు నూతన వ్యవసాయ మార్కెట్ యార్డులను మంజూరు చేసిందని, అదేవిధంగా 7 సింగిల్ విండో సంఘాలను సైతం మంజూరు చేసిందని వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి పేర్కొన్నారు.రానున్న రోజుల్లో గ్రామస్థాయి నుంచి కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేసేందుకు కాంగ్రెస్ పార్టీ అధినేత రాహుల్ గాంధీ గారితో పాటు అధిష్టానం ప్రత్యేక దృష్టి సారించిందని ఈ సందర్భంగా నూతన మండల కమిటీలను ఏర్పాటు చేస్తున్నట్లు వారు తెలిపారు.కాంగ్రెస్ పార్టీ పదవుల్లో గ్రామ అధ్యక్షుడి పదవికి అధిక ప్రాముఖ్యత ఉంటుందని గ్రామస్థాయి నుంచి కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేసేందుకు బూత్ అధ్యక్షులను ఫలితం నూతనంగా నియమిస్తున్నట్లు వారు తెలిపారు.కాంగ్రెస్ పార్టీ అండా నా ఉంటూ జెండా మోసిన ప్రతి ఒక్కరికి కాంగ్రెస్ పార్టీ పదవులు తప్పకుండా దక్కుతాయని, కొందరికి పార్టీ పదవులు దక్కితే మరికొందరికి నామినేటెడ్ పదవులు మరికొందరికి సర్పంచ్ ఎంపీటీసీ జడ్పిటిసి ఉపసర్పంచ్ సింగిల్ విండో లాంటి వాటిలలో తప్పకుండా సముచిత స్థానం కల్పించనున్నట్లు వారు చెప్పారు.కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక ఇందిరమ్మ ఇండ్లు ఉచిత కరెంటు రేషన్ బియ్యం రేషన్ కార్డులు ఆర్టీసీలు ఉచిత ప్రయాణం మహిళల సంఘాల భాగస్వామ్యంతో ఆర్టిసి బస్సులు కొనుగోలు, వడ్డీ లేని రుణాలు లాంటి అనేక పథకాలు చేపట్టిందని కాంగ్రెస్ పార్టీ చేపట్టిన పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్ళేందుకు మనం వెనకబడి పోతున్నామని అందుకు తావివ్వకుండా ప్రతిపక్షాల విమర్శలను ఎప్పటికప్పుడు తిప్పి కొట్టాలని వారు సూచించారు. ఏదుల గ్రామంలో రిజర్వాయర్ నిర్మించారు తప్ప రిజర్వాయర్ నుంచి వనపర్తి నియోజకవర్గంలోని సాగుభూములకు చుక్క నీరు రాకపోవడం దురదృష్టకరమని వారన్నారు.ఎమ్మెల్యే ఎన్నికల్లో , ఎంపీ ఎన్నికల్లో, సర్పంచ్ ఎన్నికల్లో, కౌన్సిలర్ల , ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయకేతనం ఎగరవేసిందని రానున్న రోజుల్లో సైతం ప్రతిపక్షాలు చేసే ప్రతి పనిని తిప్పికొడుతూ కాంగ్రెస్ పార్టీని గ్రామ గ్రామాన బలోపేతం చేసేందుకు ప్రతి ఒక్కరు సైనికుల్లా పనిచేయాలని వారు సూచించారు. నూతనంగా ఏర్పాటైన ఏధుల మండలాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తామన్నారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షుడి నియామకం కోసం ఆశావాకుల నుంచి వారు పేర్లను సేకరించారు. త్వరలోనే మండల కమిటీ ని ప్రకటించనున్నట్లు వార్తలు తెలిపారు. కార్యక్రమంలో వనపర్తి వైశాల్ మార్కెట్ యార్డ్ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్, టీపీసీసీ జర్నల్ సెక్రెటరీ నందిమల్ల యాదయ్య, గాదీజ జిల్లా అధ్యక్షుడు కోట్ల రవి, ఖిల్లా ఘణపురం మండల నాయకులు సాయి చరణ్ రెడ్డి, రేవల్లి మండల అధ్యక్షుడు పర్వతాలు, జిల్లా యూత్ అధ్యక్షులు వాకిటి ఆదిత్య, చీర్ల జనార్ధన్, న్యాయవాది తిరుపతయ్య, మాజీ జెడ్పిటిసి రాజేందర్ రెడ్డి, గోపాల్పేట మండల యూత్ అధ్యక్షులు యాదగిరి. సుఖేందర్ రెడ్డి, గోపాల్పేట మండల ఎన్ ఎస్ యు ఐ నాయకులు జానకి రాములు, ఆయా గ్రామాల్లో సర్పంచులు మాజీ ఎంపీటీసీలు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఈనెల 12న ప్రజా పాలన ప్రగతి ప్రణాళికపై ప్రజాప్రతినిధులకు శిక్షణ

నారాయణపేట ప్రతినిధి మార్చి 11 (విజన్ ఆంధ్ర) ప్రజా పాలన-ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా నూతనంగా ఎన్నికైన సర్పంచులు, మున్సిపల్ కౌన్సిలర్ లకు నిర్వహిస్తున్న ఒకరోజు శిక్షణ తరగతులను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా అదనపు కలెక్టర్ ఫణీందర్ రెడ్డి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈనెల 12వ తేదీ (గురువారం) నారాయణపేట లోని గాయత్రి ఫంక్షన్ హాల్ లో నూతనంగా ఎన్నికైన నారాయణపేట జిల్లాలోని సర్పంచులు, మున్సిపల్ కౌన్సిలర్ల కు జిల్లా స్థాయిలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమం పై ఒక రోజు ఓరియంటేషన్ శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర పశుసంవర్ధక,పాడి పరిశ్రమ అభివృద్ధి, మత్స్య, క్రీడలు యువజన సర్వీసుల శాఖ మంత్రి డాక్టర్ వాకిటి శ్రీహరి హాజరవుతున్నారని ఆయన తెలిపారు.కాగా ఈ కార్యక్రమం ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 5:00 గంటల వరకు నిర్వహించబడుతుందని, ఈ శిక్షణ కార్యక్రమంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, ఇతర అభివృద్ధి పనులు, 99 రోజుల పాటు నిర్దేశిత తేదీలలో షెడ్యూల్ ప్రకారం నిర్వహించే వివిధ కార్యక్రమాలపై వారికి జిల్లా అధికారులు, నిష్ణాతులైన మాస్టర్లచే పూర్తిస్థాయిలో అవగాహన కల్పించడం జరుగుతుందని తెలిపారు. ఈ శిక్షణ కార్యక్రమానికి జిల్లాలోని అన్ని గ్రామ పంచాయతీల సర్పంచులు, నాలుగు మున్సిపాలిటీల కౌన్సిలర్లు హాజరై శిక్షణ తరగతులు సద్వినియోగం చేసుకోవాలని అదనపు కలెక్టర్ కోరారు.

# నేడు ఊట్కూర్ ఆస్పత్రిలో ఉచిత వైద్యశిబిరం

ఊట్కూర్, మార్చి 11 ( విజన్ ఆంధ్ర) ఊట్కూర్ మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో గురువారం ఉదయం 10 గంటలకు ఉచిత వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు డాక్టర్ సంతోషి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రభుత్వం చేపట్టిన ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా వైద్య శిబిరం ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఉచిత వైద్య శిబిరంలో స్త్రీ వైద్య నిపుణులు, చిన్న పిల్లలు, జనరల్ ఫిజిషియన్ కంటి వైద్య దంత వైద్య,ఎముకల వైద్య నిపుణులతో ఉచితంగా పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. వైద్య శిబిరాన్ని ఊట్కూర్ మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# ఆపద మిత్ర వాలంటీర్లకు శిక్షణ సర్టిఫికెట్ లు, ఐ.డీ కార్డులు పంపిణీ



నిజామాబాద్, మార్చి 11 : (విజన్ ఆంధ్ర)జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఆపద మిత్ర వాలంటీర్లకు బుధవారం న్యాక్ భవనంలో ఒక రోజు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఉదయం 10.00 గంటల నుంచి సాయంత్రం 5.00 గంటల వరకు కొనసాగిన ఈ శిక్షణ కార్యక్రమంలో ఆపద మిత్ర వాలంటీర్లు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఫైర్, ఇరిగేషన్, ఫిషరీస్, వైద్యారోగ్య శాఖల అధికారులు హాజరు అయి ప్రకృతి విపత్తుల సమయం లో తీసుకోవలసిన జాగ్రత్తలు గురించి వాలంటీర్లకు శిక్షణఇచ్చారు. శిక్షణలో పాల్గొన్న వాలంటీర్లకు అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్ చేతుల మీదుగా సర్టిఫికెట్స్, ఐ.డీ కార్డులు, హ్యాండ్ బుక్ లు అందజేసారు. ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ విపత్తుల విభాగం పర్యవేక్షకుడు శ్రీనివాస్ రావు, అగ్నిమాపక శాఖ అధికారి పరమేశ్వర్, ఫిషరీస్ ఏ.డీ ఆంజనేయస్వామి తదితరులు పాల్గొన్నారు.

# 2027 జనాభా లెక్కలు దేశాభివృద్ధికి కీలకం

## జిల్లా కలెక్టర్, ప్రధాన జనాభా గణన అధికారి తేజస్ నంద్ లాల్ పవార్

సూర్యాపేట మార్చి 11:(విజన్ ఆంధ్ర)2027 జనాభా లెక్కలు ప్రభుత్వ పథకాల అమలుకు కీలకం కావడంతో, అధికారులు పూర్తి అవగాహనతో, క్షేత్రస్థాయిలో బాధ్యతగా పని చేసి ఈ కార్యక్రమాన్ని దిగ్విజయం చేయాలని జిల్లా కలెక్టర్, ప్రధాన జనాభా గణన అధికారి తేజస్ నంద్ లాల్ పవార్ పేర్కొన్నారు.జిల్లాలో జనాభా గణన 2027 సమర్థంగా నిర్వహించేందుకు జిల్లా, మండల, మున్సిపల్ స్థాయి అధికారులకు మూడు రోజుల శిక్షణ కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్, ప్రధాన జనాభా గణన అధికారి బుధవారం ప్రారంభించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్, ప్రధాన జనాభా గణన అధికారి మాట్లాడుతూ జిల్లా స్థాయిలో జనాభా గణనను సమర్థమంతంగా నిర్వహించేందుకు అవసరమైన విధానాలు, మార్గదర్శకాలను తప్పనిసరిగా పాటించాలన్నారు.ఈ జనాభా గణన రెండు దశల్లో జరుగుతుందని, మొదటి దశలో హౌస్ లిస్టింగ్ (ఇళ్ల జాబితా) గృహాల గణన మే 11వ తేదీ నుంచి జూన్ 9వ తేదీ వరకు, రెండో దశలో జనాభా గణన 2027 ఫిబ్రవరిలో జరుగుతుందని వివరించారు. మార్చి 1, 2027ను రిఫరెన్స్ తేదీగా పరిగణిస్తారన్నారు.ప్రభుత్వ సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు, మౌలిక సదుపాయాల ప్రణాళికలు రూపొందించడానికి జనాభా గణన ద్వారా లభించే గణాంకాలు ఎంతో ఉపయోగపడతా యన్నారు.ఈసారి జరగనున్న జనాభా గణనను దేశంలో తొలిసారిగా డిజిటల్ విధానంలో నిర్వహించనున్నారని, మొబైల్ యాప్‌లు, వెబ్ పోర్టల్‌లను ఉపయోగించి గణన ప్రక్రియను నిర్వహించనున్నట్లు తెలిపారు.అదే విధంగా ప్రజలు తమ వివరాలను తామే స్వయంగా ఆన్‌లైన్ ద్వారా నమోదు చేసుకునేందుకు ప్రత్యేక పోర్టల్‌ను గణన ప్రారంభానికి సుమారు 15 రోజుల ముందు అందుబాటులో ఉంచనున్నట్లు స్పష్టం చేశారు.మొదటి దశలో నిర్వహించే ఇళ్ల జాబితా, గృహాల గణనలో ఇంటి నిర్మాణానికి ఉపయోగించిన పదార్థాలు, ఇంటి పరిస్థితి, కుటుంబ యజమాని వివరాలు, తాగునీటి సౌకర్యం, మురుగు నీటి పారుదల వ్యవస్థ, మరుగుదొడ్ల లభ్యత, వంట గది సౌకర్యం వంటి వివరాలతో పాటు రేడియో, టెలివిజన్, స్మార్ట్‌ఫోన్, కంప్యూటర్, సైకిల్, కారు లాంటి గృహ సౌకర్యాలకు సంబంధించిన మొత్తం 34 ప్రశ్నలకు సంబంధించిన వివరాలను ఎన్యుమరేటర్లు ప్రతి ఇంటికి వెళ్లి సేకరిస్తారని వివరించారు.అనంతరం శిక్షణ నిర్వాహకులు, సీపీఓ కిషన్ నాయక్ మాట్లాడుతూ అన్ని శాఖల సమన్వయంతో ఈ ప్రక్రియను విజయవంతం చేయాలని తెలిపారు.అనంతరం జనాభా గణాంక అధికారులు యువేందర్ బాబు, రవీంద్ర నాయక్ ప్రతి మండలంలోని రెవెన్యూ గ్రామాలను, పట్టణాల్లోని వార్డులను గణన బ్లాకులుగా ఎలా విభజించాలి, గణన ప్రక్రియను ఎలా నిర్వహించాలి అనే అంశాలపై అధికారులకు శిక్షణ ఇచ్చారు. ఈ శిక్షణ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి అశోక్, సూర్యాపేట, కోదాడ, హుజూర్నగర్ ఆర్డీవోలు వేణు మాధవరావు, సూర్యనారాయణ, శ్రీనివాసు, మాస్టర్ ట్రైనర్ రమేష్, ఎంపిడిఓలు, తహసీల్దార్లు, తదితరులు పాల్గొన్నారు.

# దానం నాగేందర్, కడియం శ్రీహరిలకు క్లీన్ చిట్ ఇవ్వడం అప్రజాస్వామ్యం

## మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్

వికారాబాద్ జిల్లా ప్రతినిధి మార్చి 11 (విజన్ ఆంధ్ర) : పార్టీ ఫిరాయింపుల కేసులో దానం నాగేందర్, కడియం శ్రీహరి లకు క్లీన్ ఛీట్ ఇవ్వడమంటే ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చెయ్యటమేనని మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ మండిపడ్డారు. కాంగ్రెస్ పార్టీ బి ఫామ్ పై ఎంపి గా పోటీ చేసిన వ్యక్తికి క్లిన్ ఛీట్ ఇవ్వడం అప్రజాస్వామ్యం అని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. పార్టీ మార్పులను నియంత్రించాల్సిన స్పీకర్ వారికి మద్దతు పలకడం ప్రజాస్వామ్య విలువలను తుంగలో తొక్కడమేనని ఆయన ధ్వజమెత్తారు. కావాలనే వాళ్ళ అనర్హత పిటిషన్ను స్పీకర్ కొట్టి వేశారా అని ఆయన ప్రశ్నించారు. నియోజకవర్గ అభివృద్ధి కోసమే పార్టీ మారినట్టు గతంలో స్వయంగా సామాజిక మాధ్యమాల్లో పోస్ట్ చేసిన ఎమ్మెల్యేలు. ఎన్నో సందర్భాల్లో, సమావేశాల్లో పార్టీ మారినట్లు స్వయంగా ఒప్పుకున్న ఎమ్మెల్యేలు. పార్టీ కండువా కప్పుకుని, కాంగ్రెస్ తరపున ప్రచారం చేసినా క్లీన్ చీట్ ఇవ్వడమేంటి అయ్యా స్పీకర్ మీకు ఇవేమీ కనబడటం లేదా? వినపడటం లేదా? సీఎం చేతిలో కీలుబొమ్మగా మారిన స్పీకర్. ఎమ్మెల్యేలు పార్టీ మారిన విషయంలో స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ రాజకీయ నైతికతను పక్కన పెట్టి, సాంకేతిక కారణాలను చూపుతూ క్లీన్ చీట్ ఇచ్చి శాసన సభాపతి పదవికి కళంకం తెచ్చారు. తెలంగాణ ప్రజలు అన్ని గమనిస్తున్నారు. సరైన సమయంలో మీకు తగిన గుణపాఠం చెబుతారు.

# హుస్నాబాద్ లో పురాతన బురుజు స్థలం కబ్జా?

**ఆనాడు దొరసాని బావి నేడు బూరుజు స్థలం, ఐదు గిరుకల భావి స్థలం కూడా హుస్నాబాద్ లో ఎక్కడ కాళీ స్థలం ఉంటే అక్కడ కబ్జా చేయడమే కబ్జాదారుల నుండి బురుజు స్థలంతో పాటు హుస్నాబాద్ లో ఉన్న ఖాళీ స్థలాలను కాపాడాలని మంత్రి పోన్నం ప్రభాకర్ కి పట్టణ ప్రజల విజ్ఞప్తి**



హుస్నాబాద్ విజన్ ఆంధ్ర మార్చ్ 11÷సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ మున్సిపాలిటీ పరిదిలోని 20వ వార్డులో పురాతన బురుజు స్థలం కబ్జాకు గురైంది. కొందరు కబ్జా దొంగలు కందకాలు తవ్వి బురుజు గుడి స్థలాన్ని కబ్జా చేశారు. ఈ సందర్భంగా హుస్నాబాద్ పట్టణంలోని బురుజును బురుజు వద్ద భక్తులందరూ హుస్నాబాద్ గడి మైసమ్మగా కొలుస్తారు. కాకతీయుల కాలం నుండి బురుజు చుట్టూ విశాలమైన స్థలం ఉండేది కానీ రాను రాను ఆ స్థలం లేకుండా పోయింది కబ్జాకు గురైంది. కాని మున్సిపాలిటీ అధికారులు ఎవరు పట్టించుకోవడం లేదని ఆరోపణలు ఉన్నాయి. బురుజు గుడి ముందు ముందు వాకిలిని త్రవ్వి దేవతగా కొలిచే బురుజు గుడి ప్రక్కన స్థలంలో పిల్లర్ కందకాలు తీశారు. భక్తులకు దారి లేకుండా కొందరు కందకాలు తవ్వారు. గతంలో ఆనాడు పట్టణంలో దొరసాని బావిని కూడా కబ్జా చేసి మాయం చేశారు. నేడు ఇప్పుడు ఎన్నో ఏళ్ల చరిత్ర హుస్నాబాద్ కే తలమాణికంగా కలిగిన బురుజును కొందరు అక్రమార్కులు కనుమరుగు చేసే పరిస్థితి చేస్తున్నారు. ఆనాడు దొరసాని బావి ఈనాడు బురుజు దీనికి కారణం కొందరు స్థానిక నాయకులు కారణం అని ఆరోపణలు ఉన్నాయి. అక్రమార్కుల వల్ల హుస్నాబాద్ భ్రష్టు పట్టిపోతుంది. స్థానిక మంత్రి బురుజులో కొలువై ఉన్న గడి మైసమ్మ మీరే కాపాడాలని స్థానికులు కోరుతున్నారు. బురుజు అన్యాక్రాంతం కావద్దని, ఆఫీస్ రోడ్ లో గల ఐదు గిరుకల బావి స్థలాన్ని కూడా గతంలో కూడ్చివేయగా ఆ స్థలాన్ని అక్రమించుకొని అనుభవిస్తున్నారు. ఆ ఐదు గిరుకల భావి స్థలంలో పురపాలక సంఘం తరఫున రెండు రూములు నిర్మించవచ్చని కిరాయికిస్తే ఆదాయం కూడా వస్తుందని, రెండు కుటుంబాలకు జీవన ఉపాధి దొరుకుతుందని స్థానిక ప్రజలు కోరుతున్నారు. హుస్నాబాద్ లో ప్రభుత్వ స్థలం ప్రైవేట్ స్థలం లేకుండా సంవత్సరాలుగా కొందరు అక్రమాదారులు అక్రమించుకుంటున్నారు. మున్సిపల్ అధికారులు అక్రమ స్థలాలపై ఇంటి నెంబర్లు ఇవ్వడం దొంగచాటుగా రిజిస్ట్రేషన్ చేయడంతో పాటు అక్రమార్కులకు సహకరిస్తున్నారు. హుస్నాబాద్ లో ప్రభుత్వ స్థలాలపై అధికారులు పూర్తి విచారణ చేసి మొత్తం స్థలాలలో మున్సిపల్ ఆధ్వర్యంలో స్వాధీనంలోకి తీసుకోవాలని పట్టణ ప్రజలు కోరుతున్నారు. హుస్నాబాద్ లో ఉన్న ఖాళీ స్థలాలను కబ్జాదారుల దొంగల నుండి స్థలాన్ని కాపాడాలని హుస్నాబాద్ వన్నె తెచ్చిన బురుజును అభివృద్ధి చేయాలని స్థానిక మంత్రిని మున్సిపాలిటీ పాలకవర్గాన్ని పట్టణ ప్రజలు కోరుతున్నారు.

## బస్తర్ అడవుల్లో తుపాకీ గర్జనల విరమణ

**108 మంది మావోయిస్టుల సామూహిక లొంగుబాటు**





చర్ల, మార్చి 11 (విజన్ ఆంధ్ర) : ఛత్తీస్‌గఢ్‌లోని బస్తర్ డివిజన్‌లో మావోయిస్టుల ఏరివేత చర్యల్లో కీలక విజయం నమోదైంది. అశాంతి మార్గాన్ని వీడి, అభివృద్ధి పథంలో నడవాలని నిర్ణయించుకున్న 44 మంది మహిళా కేడర్‌తో సహా మొత్తం 108 మంది మావోయిస్టులు భద్రతా దళాల ఎదుట లొంగిపోయారు. ఈ లొంగుబాటుతో దండకారణ్య ప్రత్యేక జోనల్ కమిటీకి కోలుకోలేని దెబ్బ తగిలింది. అక్షరాలా రూ. 3.95 కోట్ల రివార్డులొంగిపోయిన వారిలో అత్యంత కీలకమైన నాయకులు ఉన్నారు. వీరిపై ప్రభుత్వం మొత్తం రూ. 3 కోట్ల 95 లక్షల రివార్డును ప్రకటించింది. ఇందులో ఆరుగురు డివిజనల్ కమిటీ సభ్యులు, 23 మంది ఏరియా కమిటీ సభ్యులు ఉండటం ఈ లొంగుబాటు ప్రాముఖ్యతను తెలియజేస్తోంది. భారీగా ఆయుధాలు, నగదు స్వాధీనంలొంగుబాటు సమయంలో మావోయిస్టులు తాము వాడుతున్న అత్యాధునిక ఆయుధాలను పోలీసులకు అప్పగించారు. లిస్వాధీనం చేసుకున్న 101 ఆయుధాలు ఇందులో ఎకె-47లు (6), ఇన్సాస్ తుపాకులు (11), కార్బైన్లు (5), ఎల్.ఎం.జిలు (20), మరియు ఇతర రకాల రైఫిళ్లు ఉన్నాయి. నగదు మరియు బంగారం సుమారు రూ. 3.62 కోట్ల నగదుతో పాటు, దాదాపు కోటిన్నర రూపాయల విలువైన ఒక కిలో బంగారాన్ని పోలీసులు స్వాధీనం చేసుకున్నారుజిల్లాల వారీగా లొంగిపోయిన వారి వివరాలుహోంమంత్రి విజయ్ శర్మ వెల్లడించిన వివరాల ప్రకారం, వివిధ జిల్లాల నుండి లొంగిపోయిన వారి సంఖ్య ఇలా ఉంది , బీజాపూర్: 37 మందిదంతేవాడ: 30 మందిసుక్మా: 18 మంది బస్తర్: 16 మందినారాయణపూర్: 4 గురుకాంకేర్: 3 గురు ప్రభుత్వ పునరావాస విధానంరాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పునరావాస పథకాలు మరియు భద్రతా దళాల నిరంతర ఒత్తిడి కారణంగానే ఇంత పెద్ద సంఖ్యలో మావోయిస్టులు ప్రధాన స్రవంతిలోకి వచ్చారని హోంమంత్రి తెలిపారు. హింస వల్ల ఏదీ సాధించలేమని గుర్తించిన వారు స్వచ్ఛందంగా ముందుకు వస్తున్నారు. వీరికి ప్రభుత్వం అన్ని విధాలా అండగా ఉండి, సాధారణ పౌరులుగా గౌరవప్రదమైన జీవితాన్ని గడిపేందుకు అవసరమైన సహాయ సహకారాలు అందిస్తుంది అని ఆయన పేర్కొన్నారు

## కళాభారతి లో సర్పంచులు, మున్సిపల్ వార్డు సభ్యులు, చైర్మన్ లు కు శిక్షణా తరగతులు - కలెక్టర్



కామారెడ్డి జిల్లా ప్రతినిధి మార్చి 11 (విజన్ఆంధ్ర) ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా ఈ నెల 12వ తేదీన కళాభారతి లో సర్పంచులు, మున్సిపల్ వార్డు సభ్యులు, చైర్మన్లు, మేయర్లకు నిర్వహించనున్న శిక్షణా కార్యక్రమానికి సంబంధించి జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ ఆదేశాల మేరకు బుధవారం అదనపు కలెక్టర్లు విక్టర్, మధుమోహన్ ఏర్పాట్లను పరిశీలించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న అభివృద్ధి , సంక్షేమ కార్యక్రమాలు, అలాగే 99 రోజుల కార్యాచరణ ప్రణాళికపై పూర్తి స్థాయిలో అవగాహన కల్పించేందుకు గురువారం (ఈ నెల 12వ తేదీన) కొత్తగా ఎన్నికైన స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులకు శిక్షణా కార్యక్రమం నిర్వహించనున్నారని ఈ శిక్షణ కార్యక్రమం ఉదయం 10.00 గంటల నుండి సాయంత్రం 5.00 గంటల వరకు కొనసాగుతుందన్నారు. ఈ సందర్భంగా వివిధ శాఖల కార్యక్రమాలు, ప్రభుత్వ సంక్షేమ పథకాలు , 99 రోజుల కార్యాచరణ ప్రణాళికకు సంబంధించిన అంశాలపై సమగ్ర అవగాహన కల్పించనున్నట్లు అదనపు కలెక్టర్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ వీణ, డీపీఓ మురళీ సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

## రంజాన్ తోఫా అందించిన ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి



సత్తుపల్లి మార్చి 11 (విజన్ ఆంధ్ర)తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో రంజాన్ పండుగ సందర్భంగా ముస్లిం కుటుంబాలకు సత్తుపల్లి పాత సెంటర్ మసీదులో ముస్లిం కుటుంబాలకు రంజాన్ తోఫా " అందించిన సత్తుపల్లి నియోజకవర్గం శాసనసభ్యులు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్. రంజాన్ తోఫా లో చీర, పైజామ్ ఇవ్వటం జరిగింది. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముస్లిం కుటుంబాలకు తోడుగా ఉంటుందని మీ అన్నగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలియజేస్తూ ఓ మంచి చక్కని రంజాన్ తోఫా ఇవ్వటం జరిగిందని తెలియజేసిన. సత్తుపల్లి ఎమ్మెల్యే డాక్టర్ రాగమయి దయానంద్. ఈ కార్యక్రమం లో సత్తుపల్లి ఎమ్మార్వో, మున్సిపల్ చైర్మన్ రిహాన బేగం కమల్ పాషా, వైస్ చైర్మన్ బొంతు సుమలత, మున్సిపల్ కౌన్సిలర్స్ , సత్తుపల్లి పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గాదె చెన్నారావు, సీనియర్ నాయకులు చల్లగుళ్ల నరసింహ రావు, చల్లగుళ్ల కృష్ణయ్య, కమల్ పాషా,గ్రాండ్ మౌలాలి, ముస్లిం కుటుంబ సోదరులు, మహిళలు, సత్తుపల్లి పట్టణ, మండలం కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఒడిశాలో మావోయిస్టులకు భారీ షాక్

**రూ. 1.65 కోట్ల రివార్డున్న 10 మంది కీలక నేతల లొంగుబాటు**



చర్ల మార్చి 11 (విజన్ ఆంధ్ర) : ఒడిశాలో మావోయిస్టు కార్యకలాపాలకు గట్టి ఎదురుదెబ్బ తగిలింది. కంధమాల్ జిల్లాలో జరిగిన ఒక కీలక పరిణామంలో, పది మంది కీలక మావోయిస్టు నేతలు పోలీసుల ముందు లొంగిపోయారు. వీరిపై ప్రభుత్వం ప్రకటించిన మొత్తం రివార్డు విలువ రూ. 1.65 కోట్లు ఉండటం గమనార్హం. కీలక నేత లొంగుబాటు లొంగిపోయిన వారిలో మావోయిస్టు రాష్ట్ర కమిటీ సభ్యురాలు నీతు అత్యంత కీలకమైన వ్యక్తి. ఆమెపై భారీ రివార్డు ఉండటంతో పాటు, గత కొన్నేళ్లుగా ఆమె కార్యకలాపాలు పోలీసులకు సవాలుగా మారాయి. ప్రభుత్వం అమలు చేస్తున్న పునరావాస కార్యక్రమాలు, పోలీసుల ఒత్తిడి మరియు మావోయిస్టు సిద్ధాంతాల పట్ల పెరుగుతున్న అసంతృప్తి కారణంగానే వీరు లొంగిపోయినట్లు అధికారులు భావిస్తున్నారు. అభివృద్ధి వైపు అడుగులు అడవుల్లో హింసాత్మక మార్గాన్ని వీడి, జనజీవన స్రవంతిలో కలిసి మెరుగైన జీవితాన్ని గడపాలని తాము నిర్ణయించుకున్నట్లు లొంగిపోయిన మావోయిస్టులు పేర్కొన్నారు. ఈ ప్రభావం తో లొంగుబాటులు కంధమాల్‌తో పాటు చుట్టుపక్కల జిల్లాల్లో మావోయిస్టు నెట్‌వర్క్ బలహీనపడే అవకాశం ఉంది. ముఖ్యంగా రాష్ట్ర కమిటీ స్థాయి నేతలు లొంగిపోవడం దళ సభ్యులలో ఆత్మస్థైర్యాన్ని దెబ్బతీస్తుందని భద్రతా దళాలు విశ్లేషిస్తున్నాయి. పోలీసుల ప్రకటన లొంగిపోయిన మావోయిస్టులకు ప్రభుత్వ నిబంధనల ప్రకారం పూర్తిస్థాయి పునరావాసం కల్పిస్తామని, హింసను వీడి వచ్చే వారికి ఎల్లప్పుడూ స్వాగతం ఉంటుందని ఉన్నతాధికారులు వెల్లడించారు.

## వెలుగుమట్ల బాధితులందరికి న్యాయం జరగాలి



ఖమ్మం మార్చి 11 ( విజన్ ఆంధ్ర)వెలుగుమట్ల బాధితులందరికి న్యాయం జరిగే వరకు అండగా ఉంటామని బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర స్పష్టం చేశారు. ఖమ్మం నగర శివార్లలోని 60 ఎకరాల భూదాన్ భూముల్లో 700 కుటుంబాలు గుడిసెలు వేసుకుని జీవిస్తుండగా, అందులో కేవలం 311 మందికి మాత్రమే పట్టాలివ్వడం అభ్యంతరకరమన్నారు. ప్రభుత్వం అనాలోచిత చర్యతో రోడ్డునపడ్డ బాధితులను బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కే.టీ.రామారావు పరామర్శించి మనోధైర్యాన్నిచ్చి కొండంత అండగా నిలిచారని ఎంపీ రవిచంద్ర పేర్కొన్నారు. నిరాశ్రయులైన వారంతా కూడా ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ వర్గాలకు చెందిన వారేనని, ప్రభుత్వం పట్టించుకోకపోవడంతో బీఆర్ఎస్ ఆధ్వర్యాన తాగునీరు,భోజన వసతి కల్పించడం జరిగిందని ఎంపీ రవిచంద్ర వివరించారు. బాధితులకు ప్రధాన ప్రతిపక్షం బీఆర్ఎస్ అండగా నిలిచి పోరాడడంతో ప్రభుత్వం దిగివచ్చి పట్టాలిచ్చేందుకు ముందుకు వచ్చిందని ఆయన స్పష్టం చేశారు. కేవలం 311మందికి పట్టాలిచ్చి చేతులు దులుపుకుంటే సరిపోదని, నిరాశ్రయులైన 700 కుటుంబాలకు స్థలాలు ఇవ్వడమే కాక డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు కట్టించి ఇవ్వాలని ఎంపీ రవిచంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కూల్చివేతల సందర్భంగా పక్కా గృహాలు కోల్పోయిన వారికి తగువిధంగా నష్టపరిహారం చెల్లించాలని,వెలుగుమట్లలో అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించాలని ఎంపీ వద్దిరాజు కోరారు.

## టాలెంట్ టెస్ట్ విజేతలకు బహుమతుల ప్రధానోత్స వం



జన్నారం, మార్చ్ 11 (విజన్ ఆంధ్ర) : టాలెంట్ టెస్ట్ విజేతలకు బహుమతుల ప్రదానోత్సవ కార్య క్రమం నిర్వహించారు. భారత ఐక్య విద్యార్థి ఫెడ రేషన్ (యూఎస్ ఎఫ్ ఐ) ఆధ్వర్యంలో జన్నారం మండలకేంద్రంలో నిర్వహించిన టాలెంట్ టెస్ట్ లో పాల్గొని విజయం సాధించిన విజేతలకు బుధవా రం రోజున బహుమతుల ప్రధానోత్సవ కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతి థులుగా మండల విద్యాధికారి విజయ్ కుమార్, అగ్నిమాపక అధికారి శ్రీనివాసరావులు హాజరై విజ యం సాధించిన విద్యార్థులకు మెమెంటోలు అంద జేశారు. స్లేట్ హైస్కూల్ కు చెందిన అల్వియా షిఫా లీ మండల ప్రథమ స్థానం సాధించగా ద్వితీయ స్థా నంలో లిటిల్ హాన్స్ స్కూల్ కు చెందిన డెరిన్ సైజు అదేవిధంగా జయరాణి స్కూల్ కు చెందిన అక్షర తృతీయ స్థానాలు సాధించి బహుమతులు అందు కున్నారు. అదేవిధంగా కేజీబీవీ శివాని, ఆశ్రమ బా లికల పాఠశాల శైలజ, ఆశ్రమ బాలుర పాఠశాల రమేష్ , జడ్ పిహెచ్ ఎస్ జన్నారం సాయి తేజ, ప్రభుత్వ సెకండరీ పాఠశాల అక్షితలు కన్సోలేషన్ బ హుమతులు పొందారు. ఈ సందర్భంగా అధికా రులు మాట్లాడుతూ విద్యార్థుల్లో ప్రతిభను వెలికితీ యడానికి ఇటువంటి టాలెంట్ టెస్ట్‌లు ఎంతో ఉప యోగకరమని తెలిపారు. అనంతరం యుఎస్ఎ ఫ్ఐ జిల్లా కార్యదర్శి మిట్టపల్లి తిరుపతి మాట్లా డుతూ విద్యార్థుల్లో ఉన్న ప్రతిభను గుర్తించి ప్రోత్స హించేందుకు యుఎస్ఎఫ్ఐ తరఫున టాలెంట్ టెస్ట్ నిర్వహిస్తున్నామని విద్యార్థులు చదువుతో పాటు పోటీ పరీక్షలకు సిద్ధమవుతూ తమ భవి ష్యత్తును బలంగా నిర్మించుకోవాలని సూచించారు . ఈ కార్యక్రమం యుఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి అల్లం సాయి తేజ , జిల్లా ఉపాధ్యక్షుడు మణిచరణ్, జిల్లా కమిటీ రెహమాన్, విద్యార్థులను అభినందిస్తూ పోటీలో పాల్గొన్న పాఠశాలల ఉపా ధ్యాయులకు, విద్యార్థులకు యుఎస్ఎఫ్ఐ తరఫు న ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## చదువుతోటే జీవితాలకు వెలుగు

**ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రెస్ అకాడమీ మాజీ చైర్మన్ సత్య రావు**



మాన్యం జిల్లా (11)జిల్లాలోని కొమరాడ మండలం దళాయిపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు ఉపాధ్యాయులు, ఏర్పాటు చేసిన సత్కార సభ లో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రెస్ అకాడమీ మాజీ చైర్మన్ అదపాక సత్యా రావు పాల్గొని ప్రసంగిస్తూ. నేటి కాలంలో ఎవరైనా జీవితంలో ఉన్నత శిఖరాలు అధిరోహించాలంటే ముందుగా విద్య తోనే సాధ్య మవుతుందని, విద్యను నమ్ముకున్న వాడు వెనుకబడినట్టు ఈచరిత్రలో ఎక్కడ చూడలేమని అన్నారు. తాను కష్టపడి చదివి ఒక విలేకరిగా అధికారిగా జీవితంలో ఎన్నో చూశానని, జాతీయ స్థాయిలో తన పేరుని పరిచయం చేసుకున్నానని. ఇదంతా చదువుతోటే సాధ్యమైందని విద్యార్థులకు హితబోధ. పలికారు, విద్యార్థులు ఇష్టంతోనే తమ లక్ష్యాలు చేరుకుంటారని ఎవరిపై ఆధార పడకుండా తమ కాళ్ళపై తాము నిలబడాలంటే అది కేవలం చదివే నిల బెడుతుందని అన్నారు, ఈసందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ ప్రాథమికోన్నత పాఠశాల స్థాయిలోనే ముగిసి పోవలసిన దళాయిపేటలో పూర్తి హైస్కూల్ స్థాయి కి ఎదగడం లో సత్యా రావు సహాయ సహకారాలు మరువ లేనివని. ముఖ్యంగా బాలికలు పెద్ద ఎత్తున ఉన్నత చదువులకు వెళ్లి మంచి ఉద్యోగాల్లో స్థిర పడడానికి దోహద పడ్డారని పాఠశాల మాజీ అధ్యాపకులు కవి, ప్రముఖ కథా రచయిత గంటేడ కొనియాడారు, మరో రెండు రోజుల్లో ప్రారంభం కానున్న పదవ తరగతి విద్యార్థులకు హాల్ టిక్కెట్లు, పెన్నులు తదితర స్టేషనరీని సత్యా రావు రాజాం మండలం గడి ముడిదాం గ్రామం సర్పంచ్ ప్రతినిధి ఎల్ బీ పి నాయుడు తదితరుల చేతుల మీదుగా పంపిణీ చేయించారు, ఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయులు సత్యా రావును సన్మానించారు.

## ఆదర్శ పాఠశాలగా మార్చటానికి కృషి చేస్తా

**ప్రముఖ వ్యాపారి పబ్బ విజయ్ కుమార్**



కామారెడ్డి జిల్లా ప్రతినిధి మార్చి 11(విజన్ ఆంధ్ర)కామారెడ్డి జిల్లా దోమకొండ మండల కేంద్రంలో తాను చదువుకున్న పాఠశాల అయినా దోమకొండ బాలుర పాఠశాలను ఆదర్శ పాఠశాలగా తీర్చిదిద్దుతానని ప్రముఖ వ్యాపారి పబ్బ విజయ్ కుమార్ అన్నారు. తన సొంత డబ్బులు కోటి రూపాయలతో పాఠశాలను అధునాతనంగా మార్చటానికి కృషి చేస్తానన్నారు. కోటి రూపాయల విలువగల పనులకు తన తల్లిదండ్రులు పబ్బ రుక్కమ్మ - బలరామయ్య జ్ఞాపకార్థం ముందుకు రాగా, పాఠశాల విద్యాశాఖ డైరెక్టర్, రాష్ట్ర ప్రభుత్వం నుంచి అభివృద్ధి పనులు చేయటానికి ఉత్తర్వులు రావడానికి సంతోషించారు. బుధవారం స్థానిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాధాలక్ష్మి ప్రముఖ వ్యాపారి పబ్బ విజయ్ కుమార్ కు పాఠశాల విద్య శాఖ డైరెక్టర్ నుంచి వచ్చిన ఉత్తర్వుల ప్రతులను అందజేశారు. ఈ సందర్భంగా స్థానిక సర్పంచ్ ఐరేని నర్సయ్య తోపాటు పాలకవర్గ సభ్యులు, మాజీ జడ్పిటిసి తిరుమల్ గౌడ్ లు దాత విజయ్ కుమార్ ను అభినందించారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ బొమ్మెర శ్రీనివాస్, వార్డు సభ్యులు కటికే శ్రీనివాస్, అమర్నాథ్, రవి, నాయకులు పున్న లక్ష్మణ్, తీగల సుదర్శన్ గౌడ్, పబ్బ గోపాల్, అబ్రబోయిన స్వామి, సీతారాం మధు, విద్యా కమిటీ అధ్యక్షులు, సభ్యులు, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

## తొలి నెట్ జీరో జిప్సమ్ సీలింగ్ టైల్స్ ప్లాంట్ ప్రారంభం

హైదరాబాద్, మార్చి 11 (విజన్ ఆంధ్ర) : 'మేక్ ఇన్ ఇండియా'కు మద్దతుగా లైట్ అండ్ సస్టైనబుల్ కన్‌స్ట్రక్షన్ పరిష్కారాల్లో అగ్రగామి సంస్థ సెయింట్-గోబైన్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్-జిప్రోక్ బిజినెస్ సంస్థ విశాఖపట్నంలో దేశంలోనే తొలి నియర్-నెట్ జీరో జిప్సమ్ సీలింగ్ టైల్స్ తయారీ ప్లాంటును ప్రారంభించినట్లు సెయింట్-గోబైన్ జిప్రోక్ ఇండియా మేనేజింగ్ డైరెక్టర్ సుదీప్ కోల్టే బుధవారం నగరంలో విడుదల చేసిన ఒక ప్రకటనలో పేర్కొన్నారు. అయన మాట్లాడుతూ వాణిజ్య, సంస్థాగత విభాగాలలో మారుతున్న అవసరాలను తీర్చడం తమ లక్ష్యం అన్నారు. భవిష్యత్తు అవసరాలను దృష్టిలో పెట్టుకుని భారత్‌లో బలమైన, సుస్థిర తయారీ సామర్థ్యాన్ని నిర్మిస్తున్నాం అన్నారు. అంతర్జాతీయ తయారీ ప్రమాణాలను స్థిరంగా అమలు చేయడంలో ఈ యూనిట్ కీలక పాత్ర పోషిస్తుందన్నారు. ఆధునిక డస్ట్ కలెక్షన్ సిస్టమ్ లాంటి సాంకేతిక సదుపాయాలు ఈ ప్లాంటులో ఉన్నాయన్నారు. కార్యకలాపాల్లో నాణ్యత, కార్మిక భద్రత, పర్యావరణ పరిరక్షణపై సంస్థ ప్రత్యేక దృష్టి పెట్టిందన్నారు. భారత దేశంలో వేగంగా మారుతున్న నిర్మాణ రంగ అవసరాలకు అనుగుణంగా నూతన, సుస్థిర పరిష్కారాలను అందిస్తోందన్నారు.

EDITED,PRINTED, PUBLISHED AND OWNED BY J.NARENDER PRINTED AT SREE DATTA SAI GRAPHICS,# H.NO.1-1-651/8. GANDHINAGAR.HYDERABAD-500020.TELANGANA STATE,PUBLISHED AT J.N.PUBLICATIONS,H.NO.2-1-340/A/4,G.H.M.C NO 12, NEAR FEVER HOSPITAL, BESIDE SBI ATM CENTRE, O.U.ROAD, NALLAKUNTTA MAIN ROAD, HYDERABAD-500044, TELANGANA STATE. **RNI.NO.70731/1999** EDITOR : J.NARENDER, CELL:9440897445, Mail visionandhra1999@gmail.com.